# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,142 | పేజీలు -12 | శనివారం - 21 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


### అమెరికాకు షాక్?.. ఇరాన్ దాడిలో
## దెబ్బతిన్న ఎఫ్-35 జెట్.. తీవ్ర ఉద్రిక్తత




పశ్చిమాసియా యుద్ధ క్షేత్రంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా తీవ్రస్థాయికి

ఇరాన్ దళాలు జరిపిన కాల్పుల్లోనే విమానం దెబ్బతిన్నట్లు అనుమానాలు

యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 10 రీపర్ డ్రోన్లతో సహా 16 అమెరికా విమానాలు

### చట్టాన్ని పక్కనపెట్టారా?..
## అమెరికా బంగారు నాణెంపై ట్రంప్ చిత్రం!




- దేశ 250వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విడుదల చేయనున్న 24 క్యారెట్ల బంగారు నాణెంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రం

## రూ. 3,24,234 కోట్లతో తెలంగాణ 2026-27 వార్షిక బడ్జెట్...

రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు



మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు

ద్రవ్యలోటు - రూ.58,458 కోట్లు

తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లు

రైతు సంక్షేమం - రూ.23,179 కోట్లు

ఎస్సీ సంక్షేమం - రూ.11,784 కోట్లు

హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మిగతా..2లో




## ఏపీకి వర్ష సూచన.. దక్షిణ కోస్తాలో వడగళ్ల వాన హెచ్చరిక!

- పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది
- వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి
- దక్షిణ కోస్తాలో అక్కడక్కడా వడగళ్ల వాన పడే సూచనలు ఉన్నాయి
- ఉత్తర కోస్తాంధ్ర, యానాంలోనూ చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయి

# ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు..

## తెలంగాణ బడ్జెట్ పార్ట్ - 3


- ఆరు గ్యారెంటీలకు రూ. 50,713 కోట్లు
- సంక్షేమం, అభివృద్ధికి రూ. 1,45,592 కోట్లు
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కవరేజ్
- జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు
- 2026-27 ఏడాది పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు
- చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు



హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ ను తెలంగాణ డిప్యూటీ స్పీకర్, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం మిగతా..2లో

## కువైట్‌లోని కీలక రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి

గల్ఫ్ దేశాల్లోని కీలక చమురు సదుపాయాలపై ఇరాన్ దాడులు ఉద్ధృతం




ఖతార్‌లోని రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం, సౌదీ అరేబియాలోని అరామ్‌కో చమురుక్షేత్రంపై ఇరాన్ దాడులు

ఈ రిఫైనరీ నిత్యం 7,30,000 బ్యారెళ్ల చమురును శుద్ధి

### ఇది నిరుద్యోగులను వంచించడమే..
## చంద్రబాబుది పచ్చి మోసం




- ఏపీ జాబ్ క్యాలెండర్‌పై షర్మిల ఫైర్
- “కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు“ కూటమి ప్రభుత్వ తీరు ఉంది
- ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య “ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు“ అన్నట్లుగా ఉంది
- రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం

అమరావతి: ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మిగతా..2లో

### శంషాబాద్ విమానాశ్రయానికి
## అంతర్జాతీయ పురస్కారం

విమానాశ్రయానికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం ఇది ఐదోసారి కావడం విశేషం

లండన్‌లో జరిగిన ప్యాసింజర్ టెర్మినల్ ఎక్స్‌పో 2026 కార్యక్రమంలో ఈ అవార్డును అధికారికంగా ప్రకటన

భారత్, దక్షిణాసియాలో ‘రెండో ఉత్తమ ప్రాంతీయ విమానాశ్రయం‘గా, ‘మూడో ఉత్తమ విమానాశ్రయం‘గా నిలిచింది.




హైదరాబాద్: హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) మరోసారి అంతర్జాతీయ స్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంది. ప్రఖ్యాత స్కైట్రాక్స్ సంస్థ నుంచి ‘బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా & సౌత్ ఏషియా 2026‘ (భారత్, దక్షిణాసియాలో ఉత్తమ విమానాశ్రయ సిబ్బంది) మిగతా..2లో

### కూటమి ప్రభుత్వం
## రాష్ట్ర యువతకు తీపి కబురు

నిర్దేశిత సమయంలోనే ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం

ఉగాది నాడు మా కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది: పవన్ కల్యాణ్

రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల

ఈ ఏడాది విడుదల చేసే నోటిఫికేషన్ల ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ వంటి పలు విభాగాల్లో పోస్టులను భర్తీ



అమరావతి: ఉగాది పర్వదినాన తమ కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు చెప్పిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినట్లు ఆయన మిగతా..2లో

# 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తాం

## మన సంస్కృతికి విదేశాల్లో తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు

- ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల
- మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తాం
- 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దాం
- 38 మందికి కళారత్న, 112 మందికి ఉగాది పురస్కారాల ప్రదానం



అమరావతి: ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన మిగతా..2లో




### శాంతిభద్రతలకు భారీగా
## బడ్జెట్ కేటాయింపు..

- అంబేద్కర్ అడుగుజాడల్లోనే తమ ప్రభుత్వం పాలన సాగిస్తోంది
- వెనుకబడిన, పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారికి అన్ని విధాలా అండగా ఉంటాం
- శాంతి భద్రతలకు - రూ.11,907 కోట్లు
- రోడ్లు భవనాల శాఖకు - రూ.6,416 కోట్లు
- రీజనల్ రింగ్ రోడ్డుకు - రూ1,525 కోట్లు
- హ్యామ్ రోడ్లకు - రూ.3,053 కోట్లు
- గోదావరి పుష్కరాలకు - రూ.500 కోట్లు


# గ్యాస్ ధరలపై భారీ ఎఫెక్ట్..

ఘర్షణలు ఇలాగే కొనసాగితే చమురు 180 డాలర్లకు: సౌదీ

ఫిబ్రవరి 28న ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధం

యుద్ధానికి ముందు బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంది

ఇరాన్ ఇక యురేనియం శుద్ధి చేయలేదు: నెతన్యాహు




ఢిల్లీ: పశ్చిమాసియా ఘర్షణల్లో ఇంధన క్షేత్రాలు టార్గెట్ అవుతున్నాయి. హార్మూజ్ జలసంధి లో అంతరాయాలతో ఇప్పటికే నెలకొన్న చమురు భయాలకు ఈ దాడులు ఆజ్యం పోస్తున్నాయి. జలసంధిలో నౌకల రాకపోకలను మిగతా..2లో

# కువైట్‌లోని కీలక రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి

ఢిల్లీ: గల్ఫ్ దేశాల్లోని కీలక చమురు సదుపాయాలపై ఇరాన్ దాడులు ఉధృతం చేసింది. కువైట్‌లో కీలకమైన మినా అల్ అహ్మదీ చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడికి పాల్పడింది. ఇటీవల ఖతార్‌లోని రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం, సౌదీ అరేబియాలోని అరామ్‌కో చమురుక్షేత్రంపై ఇరాన్ దాడులు చేసింది. రంజాన్ పండుగ తరుణంలో ఈ దాడి జరిగింది. పశ్చిమాసియాలోని అతిపెద్ద ఆయిల్ రిఫైనరీలలో ఈ మినా అల్ అహ్మదీ కూడా ఒకటి. డ్రోన్ దాడి నేపథ్యంలో రిఫైనరీలో భారీగా మంటలు చెలరేగాయి. అధికారులు వాటిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ దాడి నేపథ్యంలో ఎవరైనా గాయపడ్డారా, ఆస్తి నష్టం ఎంత అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ రిఫైనరీ నిత్యం 7,30,000 బ్యారెళ్ల చమురును శుద్ధి చేస్తుంది. మరోవైపు, దుబాయ్ నగరం పైకి ఇరాన్ భారీ స్థాయిలో డ్రోన్లు ప్రయోగించింది. దుబాయ్ వైమానిక రక్షణ వ్యవస్థలు వాటిని అడ్డుకున్నాయి. ఈ క్రమంలో భారీ పేలుళ్లు వినిపించాయి. తమపై దూసుకొచ్చిన ఒక క్షిపణిని అడ్డుకున్నట్లు బహ్రెయిన్ తెలిపింది. క్షిపణి శకలాలు పడటంతో ఓ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి.

## అమెరికాకు షాక్?.. ఇరాన్ దాడిలో
# దెబ్బతిన్న ఎఫ్-35 జెట్.. తీవ్ర ఉద్రిక్తత

ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధ క్షేత్రంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా తీవ్రస్థాయికి చేరాయి. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానంగా పేరుగాంచిన అమెరికా 'ఎఫ్-35 లైట్నింగ్ II' ఒకటి ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకుంది. ఇరాన్‌పై సైనిక ఆపరేషన్ ముగించుకుని తిరిగొస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఇరాన్ దళాలు జరిపిన కాల్పుల్లోనే విమానం దెబ్బతిన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పైలట్ ఆ విమానాన్ని పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఒకవేళ ఇది ఇరాన్ పనే అని తేలితే, ఫిబ్రవరిలో యుద్ధం మొదలైన తర్వాత అమెరికా యుద్ధ విమానాన్ని ఇరాన్ నేరుగా లక్ష్యం చేసుకోవడం ఇదే మొదటిసారి అవుతుంది. దాదాపు 100 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 800 కోట్లకు పైగా) విలువైన ఈ విమానం సురక్షితంగా ల్యాండ్ అయిందని, పైలట్ క్షేమంగా ఉన్నారని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ సీఎన్ఎన్‌కు తెలిపారు. ఘటనపై విచారణ ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. ఈ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 10 రీపర్ డ్రోన్లతో సహా 16 అమెరికా విమానాలు ధ్వంసమయ్యాయి. మరోవైపు, అమెరికా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించింది. పెంటగాన్‌లో మాట్లాడిన అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్.. "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" విజయవంతంగా సాగుతోందని, యుద్ధంలో గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఇరాన్ మునుపెన్నడూ చూడని రీతిలో అతిపెద్ద వైమానిక దాడిని ఎదుర్కోబోతోందని ఆయన హెచ్చరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ తన ఎస్-400, 'బావర్-373' గగనతల రక్షణ వ్యవస్థలను యుద్ధ ప్రాతిపదికన మోహరించింది. అమెరికా విమానాన్ని తామే దెబ్బతీశామంటూ ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటోంది.

## చట్టాన్ని పక్కనపెట్టారా?..
# అమెరికా బంగారు నాణెంపై ట్రంప్ చిత్రం!

ఢిల్లీ: అమెరికా చరిత్రలో ఒక అపూర్వ నిర్ణయానికి రంగం సిద్ధమైంది. దేశ 250వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విడుదల చేయనున్న 24 క్యారెట్ల బంగారు నాణెంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రాన్ని ముద్రించనున్నారు. ఈ నాణెం తుది నమూనాకు ఫెడరల్ ఆర్ట్స్ కమిషన్ ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేసింది. ఈ కమిషన్‌లో ట్రంప్ ఎంపిక చేసిన మాగా (మాగా) మద్దతుదారులే ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా యూఎస్ ట్రెజరర్ బ్రాండన్ బీచ్ మాట్లాడుతూ.. "దేశ 250వ వార్షికోత్సవం సమీపిస్తున్న వేళ, మన ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ నాణేలను రూపొందిస్తున్నాం. దీనిపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రం కంటే సరైనది మరొకటి ఉండదు" అని పేర్కొన్నారు. త్వరలోనే ఈ "ట్రంప్ నాణేల" ఉత్పత్తిని యూఎస్ మింట్ ప్రారంభించనుంది. అయితే, ఈ చర్య నిబంధనలను, సంప్రదాయాలను పక్కనపెట్టడానికి ట్రంప్ వర్గం చేసిన మరో ప్రయత్నమని అసోసియేటెడ్ ప్రెస్ తన కథనంలో పేర్కొంది. అమెరికా ఫెడరల్ చట్టం ప్రకారం, అధికారంలో ఉన్న లేదా జీవించి ఉన్న ఏ అధ్యక్షుడి చిత్రాన్ని కరెన్సీపై ముద్రించకూడదు. అయినప్పటికీ, ట్రెజరీ సెక్రటరీకి ప్రత్యేక బంగారు నాణేలను జారీ చేసే అధికారం ఉందని యూఎస్ మింట్ తెలిపింది. ఈ డిజైన్‌ను పలు నమూనాల నుంచి స్వయంగా ట్రంప్ ఎంపిక చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ నాణెం ముందు భాగంలో సూట్, టై ధరించి కఠినమైన ముఖ కవళికలతో ఉన్న ట్రంప్ చిత్రం ఉంటుంది. నాణెంపై "లిబర్టీ", "ఇన్ గాడ్ వి ట్రస్ట్" అనే అక్షరాలతో పాటు 1776-2026 సంవత్సరాలను ముద్రించారు. వెనుకవైపున అమెరికా జాతీయ పక్షి బాల్డ్ ఈగిల్ ఉంటుంది. నాణెం పరిమాణం ఇంకా ఖరారు కానప్పటికీ, ట్రంప్ పెద్ద వస్తువులను ఇష్టపడతారన్న ఉద్దేశంతో, సాధ్యమైనంత పెద్ద పరిమాణంలో దీనిని రూపొందించాలని కొందరు కమిషనర్లు సూచించారు. ఈ నాణేలను చాలా పరిమిత సంఖ్యలో ఉత్పత్తి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఏపీకి వర్ష సూచన..
# దక్షిణ కోస్తాలో వడగళ్ల వాన హెచ్చరిక!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఏపీ తీరం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపింది. ముఖ్యంగా (మార్చి 20) దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోని పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ కోస్తాలో అక్కడక్కడా వడగళ్ల వాన పడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, కొన్ని సమయాల్లో గాలి వేగం గంటకు 60 కిలోమీటర్లకు చేరవచ్చని అప్రమత్తం చేసింది. ఇక ఉత్తర కోస్తాంధ్ర, యానాంలోనూ చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తెలిపింది. ఈ ప్రాంతంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వివరించింది. ఉపరితల ఆవర్తనంతో పాటు గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి తమిళనాడు మీదుగా కర్ణాటక వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో మరో ద్రోణి విస్తరించి ఉండటం కూడా ఈ వర్షాలకు కారణంగా అధికారులు పేర్కొన్నారు. రాబోయే రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉష్ణోగ్రతల్లో మొదటి మూడు రోజులు పెద్దగా మార్పులు ఉండవని, ఆ తర్వాత స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

# శాంతిభద్రతలకు భారీగా బడ్జెట్ కేటాయింపు..

హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3,24,234 కోట్లతో రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. అటు శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మల్లు భట్టి మాట్లాడుతూ... అంబేద్కర్ అడుగుజాడల్లోనే తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. వెనుకబడిన, పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. పారిశ్రామిక శిక్షణ పొందుతున్న యువతను ప్రోత్సహించేందుకు... ఐటీఐ, ఏటీసీల్లో చదివే ప్రతి విద్యార్థికి నెలకు రూ. 2 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందిస్తామని తెలిపారు. ఇకపై ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తున్నట్టు వెల్లడించారు.

బడ్జెట్ వివరాలు:

శాంతి భద్రతలకు - రూ.11,907 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు - రూ.6,416 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డుకు - రూ1,525 కోట్లు, హ్యామ్ రోడ్లకు - రూ.3,053 కోట్లు, గోదావరి పుష్కరాలకు - రూ.500 కోట్లు, పంచాయతీరాజ్ రోడ్లకు - రూ.2,062 కోట్లు, మూసి రివర్ ఫ్రంట్‌కు - రూ.1,500 కోట్లు, గృహ జ్యోతి (200 యూనిట్లు ఉచిత విద్యుత్)కి - రూ.2,080 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు - రూ.5,500 కోట్లు, మహాలక్ష్మికి - రూ.4,305 కోట్లు, పర్యాటక శాఖకు - రూ.1,224 కోట్లు, రైతు భరోసాకు - రూ.18,000 కోట్లు, చేయూతకు - రూ.14,861 కోట్లు, పవర్ సబ్సిడీకి - రూ.14,000 కోట్లు, బియ్యం సబ్సిడీకి - రూ.3,000 కోట్లు, సన్న వడ్ల బోనస్‌కు - రూ.3,500 కోట్లు, పంటల బీమా పథకానికి - రూ.1,886 కోట్లు, కల్యాణలక్ష్మి / షాది ముబారక్ కు - రూ.3,683 కోట్లు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు - రూ.2,170 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి - రూ.5,800 కోట్లు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి - రూ.5,000 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి - రూ.4,000 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీకి - రూ.1,143 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి - రూ.5,800 కోట్లు, మహాలక్ష్మి పథకం కింద ౹ూ+ గ్యాస్ సబ్సిడీకి - రూ.723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు - రూ.600 కోట్లు, స్కాలర్‌షిప్‌లకు - రూ.4,343 కోట్లు, తప్పనిసరి కార్యాలయ ఖర్చులకు - రూ.2,323 కోట్లు, ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు - రూ.1,500 కోట్లు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి - రూ.5,000 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు పథకానికి - రూ.4,000 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీకి - రూ.1000 కోట్లు.

## శంషాబాద్ విమానాశ్రయానికి
# అంతర్జాతీయ పురస్కారం

మొదటి పేజి తరువాయి

2026' (భారత్, దక్షిణాసియాలో ఉత్తమ విమానాశ్రయ సిబ్బంది) అవార్డును గెలుచుకుంది. ఈ విమానాశ్రయానికి ఈ ప్రతిష్మాత్మక పురస్కారం లభించడం ఇది ఐదోసారి కావడం విశేషం. లండన్‌లో జరిగిన ప్యాసింజర్ టెర్మినల్ ఎక్స్‌పో 2026 కార్యక్రమంలో ఈ అవార్డును అధికారికంగా ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రయాణికుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా విమానాశ్రయ సిబ్బంది స్నేహపూర్వక వైఖరి, సేవల నాణ్యతను అంచనా వేసి స్కైట్రాక్స్ ఈ పురస్కారాలను అందిస్తుంది. చెక్-ఇన్, సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్, బోర్డింగ్ వంటి అన్ని విభాగాల్లో సిబ్బంది పనితీరును దీనికోసం పరిగణనలోకి తీసుకుంటారు. ఈ అవార్డుతో పాటు శంషాబాద్ విమానాశ్రయం మరికొన్ని ఘనతలను కూడా సాధించింది. భారత్, దక్షిణాసియాలో 'రెండో ఉత్తమ ప్రాంతీయ విమానాశ్రయం'గా, 'మూడో ఉత్తమ విమానాశ్రయం'గా నిలిచింది.

# ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు..

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మల్లు భట్టి తెలిపారు.

బడ్జెట్ వివరాలు:

ఆరు గ్యారెంటీలకు రూ. 50,713 కోట్లు, సంక్షేమం, అభివృద్ధికి రూ. 1,45,592 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కవరేజ్, జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు, 2026-27 ఏడాది పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు, చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు , దివ్యాంగ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ, వెల్ఫేర్ స్కూల్స్‌లో వసతుల కల్పనకు రూ. 100 కోట్లు, 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడేషన్, విద్యాశాఖ పరిధిలోకి స్కిల్ యూనివర్సిటీ, విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాల కోసం కొత్తగా సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ కార్యక్రమం, భూ భారతి చట్టం - 2025 అమలు, ఏఐ ఆధారిత 'భూ మిత్ర' చాట్‌బాట్ ప్రవేశపెట్టడం, డ్వాక్రా మహిళలకు రూ. 2,500 కోట్ల వడ్డీ లేని రుణాలు , ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టే వారి రుణ వడ్డీ కోసం రూ.350 కోట్లు, ఆలయాల అభివృద్ధికి రూ. 440 కోట్లు, హెచ్ఎండీఏ అభివృద్ధికి రూ. 500 కోట్లు, మిషన్ భగీరథ అర్బన్ కు రూ. 500 కోట్లు, క్యూర్ ఏరియా అభివృద్ధికి రూ. 2,654 కోట్లు, పెట్రోల్, డీజిల్ ఆటోలు ప్రభుత్వ ఖర్చుతో ఈవీలుగా మార్పు, కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం, షెడ్యూల్ తెగలకు 100 శాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు.

# 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తాం

మొదటి పేజి తరువాయి

20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామని అన్నారు. ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని, షడ్రుచుల తరహాలో జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

మన సంస్కృతికి విదేశాల్లో తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు

'మన పండగలు, ఆచారాల్లోనే సైన్స్ ఉంది. వాస్తు, సూర్య నమస్కారాలు ఇలాంటివే. యోగా, నేచురోపతి కూడా ప్రకృతి నుంచి వచ్చినవే. విలువలతో జీవనం గడిపేవారికి ఉన్న ఆనందం మరెవరికీ ఉండదు. మనకంటే విదేశాల్లోని ప్రవాసాంధ్రులు మన సంస్కృతీ సంప్రదాయాలు పాటించి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్యభద్రత అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దివ్యాంగ శక్తి, స్త్రీశక్తి పథకాలతో దివ్యాంగులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. సంపన్నులైన 10% మంది సమాజంలో అట్టడుగున ఉన్న 20% మందిని ఆదుకునేలా పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితమిస్తాం. దీనివల్ల కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళతాయి. తాగు, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్య చర్యలు చేపడుతున్నాం. వేసవికి ముందే రాష్ట్రంలోని జలాశయాల్లో 65% మేర నీటి నిల్వలు ఉన్నాయి. 2024కు ముందు ఐదేళ్లూ ఎవరూ సంతోషంగా పండగలు చేసుకునే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయి. ఇప్పటికీ కుట్రలు చేస్తున్న అలాంటి దుష్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

వినియోగదారులకు న్యాయం అందించడంలో అగ్రస్థానం

వినియోగదారులకు న్యాయం అందించడంలో జాతీయస్థాయిలో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందని ఒక నివేదిక వెల్లడించింది. యువతకు ఉద్యోగ కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటివరకు 30,607 మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చాం. ప్రైవేటురంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం' అని సీఎం వివరించారు.

జాబ్ ఫస్ట్ కూటమి ప్రభుత్వ విధానం

జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను జత చేశారు. "శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల్లో 10,060 ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు వీటి నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను" అని అందులో పేర్కొన్నారు.

## రూ. 3,24,234 కోట్లతో
# తెలంగాణ 2026-27 వార్షిక బడ్జెట్...

హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. రూ. 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము పాలకులం కాదని, ప్రజా సేవకులమని చెప్పారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని తాము సరిదిద్దుతున్నామని చెప్పారు. దేశంలో తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి తెలిపారు. జాతీయ వృద్ధి రేటు కంటే తెలంగాణ వృద్ధి రేటు 2.7 శాతం ఎక్కువని వెల్లడించారు. రాష్ట్ర తలసరి ఆదాయం 1.9 రెట్లు పెరిగిందని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

బడ్జెట్ వివరాలు:

మొత్తం బడ్జెట్ - రూ.3,24,234 కోట్లు, రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు, ద్రవ్యలోటు - రూ.58,458 కోట్లు, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లు, రైతు సంక్షేమం - రూ.23,179 కోట్లు, ఎస్సీ సంక్షేమం - రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,937కోట్లు, బీసీ సంక్షేమం - రూ.12,511 కోట్లు, మైనారిటీ సంక్షేమం - రూ.3,769 కోట్లు, విద్యుత్ - రూ.21,285 కోట్లు, విద్యా శాఖ - రూ.26,674 కోట్లు, సివిల్ సప్లయ్ - రూ.7,366 కోట్లు, పరిశ్రమలు - రూ.3,490 కోట్లు, చేనేత - రూ.258 కోట్లు, పశుసంవర్ధక శాఖ - రూ.1,529 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులు - రూ.22,615 కోట్లు, రవాణా శాఖ - రూ.12,759 కోట్లు, పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ - రూ.17,907కోట్లు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి - రూ.33,688 కోట్లు, వైద్యం - రూ.13,679 కోట్లు, కార్మికుల సంక్షేమం - రూ.999 కోట్లు, మహిళా శిశు సంక్షేమం - రూ.3,143 కోట్లు, రాజీవ్ యువ వికాసం - రూ.6వేల కోట్లు, గృహ నిర్మాణం - రూ.7,430 కోట్లు, ఐటీ రంగం - రూ.875 కోట్లు, న్యాయ శాఖ - రూ.2,367 కోట్లు.

## గ్యాస్ ధరలపై
# భారీ ఎఫెక్ట్..

మొదటి పేజి తరువాయి




జలసంధిలో నౌకల రాకపోకలను ఏప్రిల్ తర్వాత కూడా ఇలానే అడ్డుకుంటే.. చమురు ధర ఒక బ్యారెల్ 180 డాలర్ల వరకు పెరగొచ్చని సౌదీ అరేబియా అంచనా వేస్తోంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 28న ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. యుద్ధానికి ముందు బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంది. తాజాగా ఒక దశలో అది 119 డాలర్లకు చేరుకుంది . ఈ పరిణామాలపై సౌదీ విదేశీ వ్యవహారాల నిపుణుడు ఉమర్ కరీం మాట్లాడుతూ.."ఎర్ర సముద్రంలోని టెర్మినళ్లపై దాడి జరిగితే.. రవాణాకు అడ్డంకి ఏర్పడితే.. ముడిచమురు ధర 150 డాలర్లకు పెరగడం అసాధ్యమేమీ కాకపోవచ్చు" అని పేర్కొన్నారు.

ఇరాన్ ఇక యురేనియం శుద్ధి చేయలేదు: నెతన్యాహు

హర్మూజ్ ఎఫెక్ట్‌తో గల్ఫ్ దేశాలు కొత్త మార్గాలపై దృష్టిపెడుతోన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో సౌదీ అరేబియా ఎర్ర సముద్రం మీదుగా చమురు ఎగుమతులను పెంచింది. అక్కడి యాన్బు పోర్టు సమీపంలోని అరామ్‌కో రిఫైనరీపై డ్రోన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హర్మూజ్ అంతరాయాలు కొనసాగుతుండగా.. ఎర్రసముద్రం టెర్మినళ్ల పైనా దాడులు కొనసాగితే సంక్షోభం మరింత ముదరొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

గ్యాస్ ధరలపై భారీ ఎఫెక్ట్..

ఖతార్‌లో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రం రస్ లఫాన్‌పై ఇరాన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. దీని మరమ్మతులకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉందని పారిస్‌లోని గ్లోబల్ ఎనర్జీ పాలసీ కేంద్ర పరిశోధకురాలు అన్నె సోఫీ అంచనా వేశారు. "నష్ట ప్రభావం ఏ స్థాయిలో ఉందో ఇంకా మనకు తెలియదు. కానీ ఇతర ఎల్ఎన్‌జీ కేంద్రాల్లో గతంలో జరిగిన ఘటనలను బట్టి చూస్తే.. దానిని సాధారణస్థితికి తీసుకురావడానికి నెలల సమయం పట్టొచ్చు. దీంతో గ్యాస్ ధరలపై ప్రభావం భారీగా ఉండొచ్చు" అని పేర్కొన్నారు

## కూటమి ప్రభుత్వం
# రాష్ట్ర యువతకు తీపి కబురు

మొదటి పేజి తరువాయి

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. నిర్దేశిత సమయంలోనే ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం యువత ఆకాంక్షలను మనసుతో అర్థం చేసుకుంటోందని తెలిపారు. ఈ ఏడాది విడుదల చేసే నోటిఫికేషన్ల ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ వంటి పలు విభాగాల్లో పోస్టులను భర్తీ చేయనున్నట్లు వివరించారు. గత 20 నెలల కాలంలో తమ ప్రభుత్వం 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని పవన్ గుర్తుచేశారు. ఇటీవల ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించినప్పుడు యువత కళ్లలో ఆనందం చూశామని తెలిపారు. తాజా ప్రకటన నేపథ్యంలో ఉద్యోగార్థులు ఏమాత్రం సమయం వృథా చేయకుండా ప్రిపరేషన్‌లో నిమగ్నం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇది నిరుద్యోగులను వంచించడమే..
# చంద్రబాబుది పచ్చి మోసం

అమరావతి: ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం 10,060 పోస్టులతో క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగ యువతను నమ్మించి నయవంచన చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీలుంటే, ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య "ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఉగాది రోజున సీఎం చంద్రబాబు 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. మే 15 నుంచి అక్టోబరు వరకు ఈ నియామకాలు పూర్తి చేస్తామని, ఇకపై ప్రతి ఏటా ఉగాదికి క్యాలెండర్ ఇస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వ ప్రకటనపై షర్మిల ఘాటుగా స్పందించారు. "కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు" కూటమి ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో చంద్రబాబు చేసింది పచ్చి మోసమని, ముష్టి 10 వేల పోస్టులకు షెడ్యూల్ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లోని ఖాళీలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. "విద్యాశాఖలో 30 వేలు, పోలీస్ శాఖలో 19,999, ఇంజనీరింగ్ విభాగంలో 20 వేలు, పంచాయతీ రాజ్‌లో 26 వేలు, మున్సిపల్ శాఖలో 27 వేలు, రెవెన్యూలో 13 వేలు, వైద్యశాఖలో 26 వేల ఖాళీలను వెంటనే నింపుతామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?" అని షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలోని 153 విభాగాల్లో కలిపి 1.80 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, రెండేళ్లకు కలిపి కనీసం 50 వేల ఉద్యోగాలనైనా భర్తీ చేయాల్సి ఉందని ఆమె అన్నారు. 50 లక్షల మంది నిరుద్యోగులున్న రాష్ట్రంలో ఇలాంటి క్యాలెండర్లు కాకుండా భారీ స్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అలాగే, ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల దరఖాస్తుకు వయోపరిమితిని 42 నుంచి 46 ఏళ్లకు పెంచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కోచింగ్ సెంటర్లలో లక్షలు ఖర్చు చేసి ఎదురుచూస్తున్న యువతకు న్యాయం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

# జిల్లేడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రం పల్లి

### ఇంటి దంపతులకు కొత్త బట్టలతో ఘన సత్కారం



జిల్లేడ్ చౌదర్‌గూడ మండలం(లోకల్ గైడ్): జిల్లేడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రం పల్లి , జిల్లేడు సర్పంచ్ బెక్కం మౌనిక శశిధర్ కలిసి ఇంటి దంపతులు బ్యాగారి జంగమ్మ, చెంద్రయ్య గార్లకు కొత్త బట్టలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఎంపీవో హన్మంత్ రెడ్డి , మసుల సత్తయ్య కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకట నర్సింహా రెడ్డి , కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు ఇల్లిటం ఎల్లేశ్వర్ , ఎల్కగూడ సర్పంచ్ చాకలి బండయ్య కావలి వెంకటేష్ , ఇల్లిటం రాజన్న , వడ్డే ఆంజనేయులు , మాల శేఖర్ , ఎంగన్న యాదయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు ఇళ్ల నిర్మాణం జరగడం సంతోషకరమని పేర్కొన్నారు.

# గుర్రంపల్లిలో ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పూజ

### ప్రజా పాలనలో లబ్ధిదారుడికి గృహనిర్మాణం



(లోకల్ గైడ్): గుర్రంపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ ఇల్లు లబ్ధిదారుడైన నర్సింలు (లింగని లక్ష్మమ్మ భర్త) గృహ నిర్మాణంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సలేంద్రంపల్లి రాజు, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే గుర్రంపల్లి సర్పంచ్ జంగయ్య , ఎలుకగూడ సర్పంచ్ సి. బంధ్యయ్య , జిల్లేడు సర్పంచ్ బెక్కం శశిధర్ , గుర్రంపల్లి డిప్యూటీ సర్పంచ్, రావిరాల డిప్యూటీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏదిరా రవి మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు ఇళ్లు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

## కొడంగల్‌లో గ్రామీణ మహిళా సాధికారతపై
# క్లస్టర్ స్థాయి వర్క్‌షాప్

### ముఖ్య అతిథిగా శ్రీమతి దమయంతి ,




లోకల్ గైడ్ కోడంగల్: డిజిటల్ లావాదేవీలు, పొదుపుపై గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించేందుకు Know Your Money – Pragati Sakhi' కార్యక్రమంలో భాగంగా కొడంగల్‌లో క్లస్టర్ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి దమయంతి , ఙ+వీ, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, మహబూబ్‌నగర్ హాజరై ప్రసంగించారు. గ్రామీణ ప్రజలు ఆర్థికంగా బలపడాలంటే బ్యాంకింగ్ సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆమె పలు ముఖ్య అంశాలపై వివరించారు. సేవింగ్స్ ఖాతాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, చిన్న మొత్తాల పొదుపు పథకాల ద్వారా భవిష్యత్ భద్రత సాధ్యమని చెప్పారు. ఫిక్స్ డిపాజిట్ల ప్రయోజనాలను వివరించి, స్థిరమైన ఆదాయం కోసం అవి ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే సామాజిక భద్రతా పథకాల ద్వారా ప్రజలకు లభించే ప్రయోజనాలను వివరించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాలను దృష్టిలో ఉంచుకుని, సురక్షిత డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని, వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళలు ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకుని, స్వయం సమృద్ధి సాధించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు.

## మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతకు ఆదర్శం ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి19. (లోకల్ గైడ్) : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ. తెలిపారు. ఆమె నాల్గవ వర్ధంతి సందర్భంగా నల్లగొండలో మండలం జీకే అన్నారం గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండ అనురాధ మాట్లాడుతూ, "దున్నేవాడికే భూమి కావాలి", "వెట్టి చాకిరి నిర్మూలించాలి" అనే లక్ష్యాలతో సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధురాలు మల్లు స్వరాజ్యం అని కొనియాడారు. అతి చిన్న వయస్సులోనే (సుమారు 13 ఏళ్ల వయసులో) ఉద్యమాల్లోకి ప్రవేశించి, మహిళల రక్షణ కోసం గెరిల్లా దళాలలో చేరి తుపాకి పట్టిన ధైర్యసాహసాల ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో నాటి సామంత వ్యవస్థ, జాగిర్దారీ విధానాలు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసి పోరాటాలు నడిపారని తెలిపారు. ఈ ఉద్యమ ఫలితంగా సుమారు 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచబడగా, వేలాది గ్రామాలు జాగిర్దారుల, దేశముఖుల ఆధీనంలోనుంచి విముక్తి పొందాయని వివరించారు. ఈ పోరాటంలో వేలాది మంది అమరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని గుర్తుచేశారు. ఈ పోరాటాల ఫలితంగానే తెలంగాణలో భూ పంపిణీ జరిగి, పేదలు మరియు మహిళలకు కొంతమేర విముక్తి లభించిందని, ఆ స్ఫూర్తిని నేటి తరాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని కొండా అనురాధ. పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలంలో కూడా మహిళలు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పురుషులతో సమాన కూలి అందకపోవడం, కొన్ని ప్రాంతాల్లో ఇంకా వెట్టి చాకిరి కొనసాగడం, పని ప్రదేశాల్లో వేధింపులు, గృహహింస, అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో మహిళలు సంఘటితమై హక్కుల సాధన కోసం పెద్దఎత్తున ఉద్యమాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. యువత ముఖ్యంగా యువతులు, యువకులు సామాజిక న్యాయం కోసం ముందుకు రావాలని, దోపిడీదారుల వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని సూచించారు. మల్లు స్వరాజ్యం వంటి మహనీయుల త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి సమాజ నిర్మాణానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న. జాన్ రెడ్డి . లింగారెడ్డి .రవి. సైదులు. వెంకన్న. శీను. శ్రీనివాస్ రెడ్డి. సైదమ్మ. భాగ్యమ్మ సుగుణమ్మ. సుమలత. నర్సిరెడ్డి. అమూల్య.అక్షిత్. తనుశ్రీ. నారాయణమ్మ. లచ్చువమ్మ. సైదమ్మ .సతీష్.లితదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు పటిష్ట బందోబస్తు

**భైంసా లోని ఈద్గా వద్ద బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,**



నిర్మల్ : లోకల్ గైడ్: జిల్లాలో శనివారం జరగబోయే రంజాన్ పండుగ సందర్భంగా, భైంసా పట్టణంలోని గడ్డెన్నవాగు సమీపముగా ఉన్న ఈద్గా లో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. రంజాన్ పండగ సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లిం సహోదరులు ప్రార్థనలు చేసుకోవడానికి ఈద్గాను సందర్శిస్తారు,కావున దీన్ని దృష్టిలో ఉంచుకొని, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, ప్రజల రాకపోకల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, తో పాటు, ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన త్రివేణిడైరెక్టర్ డాక్టర్ వీరేంద్ర చౌదరి




ఖమ్మం:( లోకల్ గైడ్)స్థానిక త్రివేణి పాఠశాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదర సోదరీమణులకు అత్యంత పవిత్ర మాసమని,ఆకలిని త్యాగాన్ని అర్థం చేసుకుంటూ దైవానికి దగ్గరయ్యేలా చేస్తుంది అని, అలాగే సమాజంలో శాంతి సోదర భావాన్ని, పరమత సహనాన్ని పెంపొందిస్తుందని, ఈ మాసంలో చేసే




రోజా, దానధర్మాల వల్ల ఆధ్యాత్మిక ప్రయోజనం చేకూరుతుందని తెలియజేస్తూ ముస్లిం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా ఖురాన్ ఆవిర్భవించిందని, నెలరోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఆచరించి, దైవ ప్రార్థనలు దానధర్మాలు చేస్తూ ఆత్మీయతను, క్రమశిక్షణ పెంపొందించుకుంటారని, చివరి రోజు నెలవంకను చూసి ఈద్ ఉల్ ఫితర్(రంజాన్) జరుపుకుంటారని, పండగ రోజు రుచికరమైన సేమియా (షేర్ కుర్మా) అందరికీ పంచుతూ ఒకరికొకరు ఆలింగనాలు చేసుకుంటూ, ఆత్మీయత చాటుతూ, శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్రావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో తగినంత గ్యాస్ అందుబాటులో ఉంది సిలిండర్ ల సరఫరాపై ప్రజలు ఆందోళన చెందకుడదు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్ లు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. ప్రజలెవరూ గ్యాస్ సిలిండర్ ల సరఫరాపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలు తమ అవసరాలకు సిలిండర్ లు బుక్ చేసుకున్న నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ చేయబడతాయని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లవలసిన పనిలేదని అన్నారు. ఎక్కడ కూడా గ్యాస్ కొరత లేదని, గ్యాస్ కొరత అంటూ వస్తున్న అసత్య వార్తలను ప్రజలు ఎట్టి పరిస్థితులలో నమ్మరాదని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా కోరారు.

## ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా అవగాహన గోడపత్రిక ఆవిష్కరణ

**-నీటి సంరక్షణపై ప్రజలకు చైతన్యం కల్పించాలి.. జలమండలి అధికారులు**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్‌పేటలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ జలదినోత్సవాన్ని పురస్కరించు కుని అవగాహన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ నాయకత్వం వహించారు. హైదరాబాదు మహానగర జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, 15వ డివిజన్ జనరల్ మేనేజర్ రమావత్ కృష్ణ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహిస్తూ నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరపు నినాదం "నీరుప్రహించే చోట – సమానత్వం వికసిస్తుంది" అని పేర్కొన్నారు. పెరుగుతున్న భూతాపం, గ్రీన్ హౌస్ వాయువులు, అడవుల నరికివేత, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ




జలాలు కలుషితం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలో 97శాతం ఉప్పునీరు ఉండగా, కేవలం 3శాతం మాత్రమే త్రాగునీటి అవసరాలకు అందుబాటులో ఉందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు త్రాగునీటి సమస్యతో బాధపడుతున్నాయని, పరిశుభ్రమైన నీరు లేకపోవడం వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నార ని చెప్పారు. నీటి కొరత భవిష్యత్తులో ఘర్షణలకు దారి తీసే అవకాశముందని హెచ్చరించారు. భవిష్యత్తులో నీటి అవసరాలను తీర్చాలంటే నీటిని పొదుపుగా వినియోగించడం, వాడిన నీటిని పునర్వినియోగించడం, యింకుడుగుంతలు ఏర్పాటు చేయడం, చెట్లను పెంచడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరికీ నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మారబోయిన సదానంద్ యాదవ్, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, జి.వి.రావు, శివరామరెడ్డి, జనార్ధన్, ఉమా చంద్రశేఖర్, పాలం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**-ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండిన నూతన సంవత్సరానికి స్వాగతం**

**-పలికిన..బి.నారాయణ, కె.చెన్నారెడ్డి**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ); ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బి.నారాయణ, చెన్నారెడ్డి మాట్లాడుతూ.. ఉగాది తెలుగు ప్రజల సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. షడ్రుచుల సమ్మేళనంతో జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించే సందేశాన్ని అందించే ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందాలను నింపాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులతో కలిసి ఉగాది వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని, ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు."కొత్త ఆశలు, కొత్త ఆశయాలతో ఈ నూతన సంవత్సరం మీకు అద్భుతంగా ఉండాలి. హ్యాపీ ఉగాది!" అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## అమీన్‌పూర్‌లో వైభవంగా ఉగాది వేడుకలు

**-పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్ పూర్ లో తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్‌లో ఉత్సాహ భరితంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గ్రామంలోని హనుమాన్ దేవాలయం శ్రీ దుర్గ భవాని మాత సహిత శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు నూతన సంవత్సరానికి సంబంధించిన పంచాంగ శ్రవణాన్ని నిర్వహించి, గ్రహస్థితులు, ఆదాయ- వ్యయాలు, వర్షపాతం, వ్యవసాయ పరిస్థితులు వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి, గ్రామ పెద్దలు ఆసక్తిగా పంచాంగ ఫలితాలను విన్నారు. అర్చకులు అమీన్‌పూర్ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని



ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ..ప్రకృతిలో మార్పులకు ప్రతీక అయిన ఉగాది పండుగను గ్రామ పెద్దలతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉంది. పంచాంగం ప్రకారం ఈ నూతన సంవత్సరం అందరికీ శుభఫలితాలు ఇవ్వాలని, అమీన్‌పూర్ ప్రజల జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరి చంద్రకళ గోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, తలారి యాదగిరి, తుమ్మల విష్ణువర్ధన్ రెడ్డి, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల ప్రతాపరెడ్డి, నల్ల మాధవ్ రెడ్డి, నల్ల గోవర్ధన్ రెడ్డి, ధాకనోల రాజేశ్వర్ రెడ్డి, తమ్మల్లి శ్రీనివాస్, సుంకరి జ్ఞానేశ్వర్, తుమ్మల దేవేందర్ రెడ్డి, పల్లె వెంకటేష్, గ్రామ పెద్దలు, భక్తులు, స్థానిక నాయకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలకు ఊపిరి పోద్దాం మార్చి 23 న భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సభలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, మార్చి 20 : దేశ విముక్తి కోసం ఉరికంబాన్ని చిరునవ్వుతో ముద్దాడిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల ఆశయాలకు ఊపిరి పోద్దామని పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వీ రాకేష్ అన్నారు. గురువారం సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో జరిగిన సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ అమరుల 95వ వర్ధంతిని పురస్కరించుకుని పివైఎల్ పీడీఎస్ యు ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల మార్చి 23 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా వర్ధంతి సభలు నిర్వహిస్తున్నట్లు ఎన్వీ రాకేష్ తెలిపారు. ప్రస్తుత సమాజంలో రాజ్యమేలుతున్న సామ్రాజ్యవాద ధోరణులపై మరియు యువత ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేయడమే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధోన్మాదాన్ని రగిలిస్తూ దేశాల సార్వభౌమాధికారాన్ని కాలరాస్తున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా యువత గళమెత్తాలన్నారు. విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా ఉన్న నూతన జాతీయ విద్యా విధానం-2020 ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను కాపాడుకోవడమే మనందరి లక్ష్యం కావాలన్నారు. దేశంలో చదువుకున్న 25 కోట్ల మంది యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని చేతకాని పాలన సాగుతోందని, నిరుద్యోగ యువతకు వెంటనే ఉపాధి కల్పించి వారి శ్రమకు తగిన గౌరవం ఇవ్వాలన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, నేటి దోపిడీ పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వారం రోజుల పాటు జరిగే ఈ పోరాట సభలు విజయవంతం చేయాలనికోరారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్న విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ , పీ వై ఎల్ డివిజన్ నాయకులు కనకరాజు , ప్రకాష్ , రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ లో ప్రాధాన్యత దక్కించుకున్న సింగరేణి

ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, మార్చి 20 :ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీలో సింగరేణి మండలానికి ప్రాధాన్యత దక్కింది.గురువారం తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి మహేష్ గౌడ్ ఖమ్మం జిల్లా కమిటీని ప్రకటించారు.దానిలో సింగరేణి మండలం చెందిన ఐదుగురు పదవులు దక్కించుకున్నారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గా పగడాల మంజుల, కాప సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గా బానోత్ రామ్మూర్తి నాయక్ , జిల్లా కార్యదర్శి గా సట్టు వీరభద్రం, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా పాటి నరసయ్య లు నియమితులైనారు. కాంగ్రెస్ జిల్లా కమిటీకి నియమితులైన నాయకులను సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ,మీడియా కోఆర్డినేటర్ వాంకుడోత్ గాంధీ, నాయకులు ధారావత్ బద్రు నాయక్ లు అభినందించారు.పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకంక్షించారు.

## సామాన్యుడిపై 'టారిఫ్' భారం.. ఎంపీ రాఘవ చద్దా పోరాటం స్ఫూర్తిదాయకం

-రాంబాబు నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 20 : "సంవత్సరానికి ఉండేది 12 నెలలే.. కానీ టెలికాం సంస్థలు సామాన్యుడితో 13 సార్లు రీఛార్జ్ చేయిస్తున్నాయి. ఇది పక్కా ప్రణాళికతో జరుగుతున్న దోపిడీ కాదా?"కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హాట్కార్ రాంబాబు నాయక్ ప్రశ్నించారు. టెలికాం కంపెనీలు అనుసరిస్తున్న అసంబద్ధ విధానాలపై ఆయన బుధవారం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 28 రోజుల మాయాజాలం.. సామాన్యుడిపై భారాల జాలంఈ సందర్భంగా రాంబాబు నాయక్ మాట్లాడుతూ, టెలికాం రంగంలో జరుగుతున్న అన్యాయాలను వివరించారు. అదనపు రీఛార్జ్ భారం:- నెలవారీ ప్లాన్ అంటే 30 రోజులు ఉండాలి. కానీ, కంపెనీలు తెలివిగా దానిని 28 రోజులకు కుదించడం వల్ల వినియోగదారులు ఏడాదిలో ఒక నెల అదనంగా (13వ నెల) రీఛార్జ్ చేయాల్సి వస్తోందని మండిపడ్డారు. ఒకవైపు రీఛార్జ్ ధరలు ఆకాశాన్ని తాకుతుంటే, మరోవైపు నెట్‌వర్క్ సిగ్నల్స్, డేటా వేగం వంటి సేవల నాణ్యత పాతాళానికి పడిపోతోందని విమర్శించారు. ఎంపీ రాఘవ చద్దా పోరాటం ప్రశంసనీయంపార్లమెంట్‌లో టెలికాం కంపెనీల అక్రమ వసూళ్లపై గళమెత్తిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ చద్దా తీరును రాంబాబు నాయక్ అభినందించారు. దేశవ్యాప్తంగా కోట్ల మంది మొబైల్ వినియోగదారులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను పార్లమెంట్ వేదికగా ప్రస్తావించడం శుభపరిణామన్నారు. "కంపెనీల లాభాల కోసం సామాన్య, పేద ప్రజల జేబులు కత్తిరించడం అన్యాయం. కేంద్ర ప్రభుత్వం, ట్రాయ్ (టి ఆర్ ఏ ఐ) తక్షణమే జోక్యం చేసుకుని 30 రోజుల వాలిడిటీ ప్లాన్లను తప్పనిసరి చేయాలి. టెలికాం సంస్థల నియంత్రణకు కఠినమైన చట్టాలు తీసుకురావాలని, ప్రజల పక్షాన నిలబడే నాయకులు ఈ అంశంపై మరింత బలంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సామాన్యుడిపై పడుతున్న ఈ అదనపు ఆర్థిక భారాన్ని తగ్గించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు తప్పవని పేర్కొన్నారు.

## కారేపల్లి లో మల్లు స్వరాజ్యం వర్ధంతి వేడుకలు

**ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లెముల వెంకట నారాయణ గౌడ్ పుట్టినరోజు వేడుకలు.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 20. (లోకల్ గైడ్) : నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్ పుట్టినరోజు వేడుకలను ఈరోజు ఘనంగా నిర్వహించారు. నల్గొండలోని ఆయన నివాసంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,కార్పొరేటర్ ఏదుల్ల శ్రీధర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎంపీపీ సత్యం, మధుసూదన్ రెడ్డి,రేగట్ట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలకై - త్వరగతిగా పనులను పూర్తి

-పేరేపల్లి సర్పంచ్ పద్మావతి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 20 : కారేపల్లి మండలం పేరేపల్లి గ్రామ పంచాయతీ పనుల్లో ముందుకు దూసుకుపోతున్న సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం. గ్రామంలో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు అనీ గ్రహించి, వేసవి ఏద్దడిని ముందస్తుగా గ్రహించి తనను నమ్మిన ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు లోనవ్వకుండా ముందస్తుగా గ్రామ పంచాయతీ లోని 6, 7 వ వార్డ్ లోని నాగారపు సర్వయ్య ఇంటి నుండి కోరం వీరభద్రం ఇంటి వరకు , దారేపల్లి రమేష్ - వరవెంకన్న ఇంటివరకు ఉన్న పాత పైపు లైన్లు స్ట్రాక్ అయ్యి గ్రామ ప్రజలు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారు అనీ తెలిసిన సర్పంచ్ పద్మావతి వీరభద్రం ఆయా వార్డులో ఉన్న పాత పైపు లైన్లు పూర్తిగా తొలగించి జేసిబీ సహాయం తో కొత్త పైపు లైన్ కు నాంది పలికి, మరమ్మతులను పూర్తి చేసినారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మల్లెల పావని, 5 వ వార్డ్ మెంబర్ బానోత్ వీరభద్రం, 7 వ వార్డ్ మెంబర్ ధరవత్ లక్ష్మణ్, 9 వ వార్డ్ మెంబర్ ఎం డీ. మౌలాలి , కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చలకూరి ఉపేందర్,బండారి నగేష్,మధ్యనపు సుధాకర్,చిలుముల రఘు,గ్రామ పెద్దలు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి,బుడిగ సత్యనారాయణ,అంచెం శ్రీను,కోరం గురవయ్య,బొల్లా గట్టు స్వామి,మెడ వెంకన్న తదితరులు పాల్గొని సర్పంచ్ పద్మావతి నీ అభినంధించినారు.

## క్రికెట్ క్రీడాకారులకు టీ - షర్ట్ లను పంపిణి

-భాగ్యనగర్ తండా సర్పంచ్ హిరలాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 20 : కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామం లోని క్రికెట్ జట్టు వివిధ టోర్నమెంట్ లకు హాజరువుతు ఉంటుంది, జట్టుకు ఒక డ్రెస్ కోడ్ ఉండాలని భావించిన సర్పంచ్ బానోత్ హీరాలాల్ నాయక్ , తన సౌజన్యం తో జట్టు కు టీ షర్ట్ లను ఉగాది పండుగ సందర్భంగా అందజేశారు. క్రీడాకారులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ భిక్కులాల్ నాయక్ , వార్డ్ సభ్యులు గాంధీ , పద్మ , సుమ అప్పారావు , మాజీ ఎంపీటీసీ సభ్యులు బానోత్ రాంచందర్ నాయక్ , జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్ , క్రీడాకారులు రాంబాబు గౌస్ , బాలాజీ , రవీందర్ , నగేష్ తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం నగరంలో 7.వ డివిజన్ టేకులపల్లి



టేకులపల్లి ఖమ్మం: (లోకల్ గైడ్) నందు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దలు తుమ్మల నాగేశ్వరరావు గారి ఆశీస్సులతో ఇవ్వాళ గ్రామంలో ముస్లిం సోదరులకు . 300.వందల మందికి కిట్లు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర అధ్యక్షులు నాగల దీపక్ చౌదరి గారు డివిజన్ నాయకులు



చింతల ఉపేందర్ యాదవ్ బ్రదర్స్పెద్దలు పాపారావు గారుపొదిలి బిక్షం యాదవ్ గారు మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు డివిజన్ ప్రజలు మహిళలు ముస్లిం సోదరులు పాల్గొని యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతం చేయడం జరిగింది సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఇట్లు మీ చింతల ఉపేంద్ర యాదవ్ 7.వ. డివిజన్ ఖమ్మం'

## ప్రజా సమస్యలకై - త్వరగతిగా పనులను పూర్తి

-పేరేపల్లి సర్పంచ్ పద్మావతి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 20 : కారేపల్లి మండలం పేరేపల్లి గ్రామ పంచాయతీ పనుల్లో ముందుకు దూసుకుపోతున్న సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం. గ్రామంలో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు అనీ గ్రహించి, వేసవి ఏద్దడిని ముందస్తుగా గ్రహించి తనను నమ్మిన ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు లోనవ్వకుండా ముందస్తుగా గ్రామ పంచాయతీ లోని 6, 7 వ వార్డ్ లోని నాగారపు సర్వయ్య ఇంటి నుండి కోరం వీరభద్రం ఇంటి వరకు , దారేపల్లి రమేష్ - వరవెంకన్న ఇంటివరకు ఉన్న పాత పైపు లైన్లు స్టాక్ అయ్యి గ్రామ ప్రజలు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారు అనీ తెలిసిన సర్పంచ్ పద్మావతి వీరభద్రం ఆయా వార్డులో ఉన్న పాత పైపు లైన్లు పూర్తిగా తొలగించి జేసీబీ సహాయం తో కొత్త పైపు లైన్ కు నాంది పలికి, మరమ్మతులను పూర్తి చేసినారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మల్లెల పావని, 5 వ వార్డ్ మెంబర్ బానోత్ వీరభద్రం, 7 వ వార్డ్ మెంబర్ ధరవత్ లక్ష్మణ్, 9 వ వార్డ్ మెంబర్ ఎం డీ. మౌలాలి , కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చలకూరి ఉపేందర్,బండారి నగేష్,మధ్యనపు సుధాకర్,చిలుముల రఘు,గ్రామ పెద్దలు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి,బుడిగ సత్యనారాయణ,అంచెం శ్రీను,కోరం గురవయ్య,బొల్లా గట్టు స్వామి,మెద వెంకన్న తదితరులు పాల్గొని సర్పంచ్ పద్మావతి నీ అభినంధించినారు.

## క్రికెట్ క్రీడాకారులకు టీ - షర్ట్ లను పంపిణి -భాగ్యనగర్ తండా సర్పంచ్ హిరలాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 20 : కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామం లోని క్రికెట్ జట్టు వివిధ టోర్నమెంట్ లకు హాజరువుతు ఉంటుంది, జట్టుకు ఒక డ్రెస్ కోడ్ ఉండాలని భావించిన సర్పంచ్ బానోత్ హీరాలాల్ నాయక్ , తన సౌజన్యం తో జట్టు కు టీ షర్ట్ లను ఉగాది పండుగ సందర్భంగా అందజేశారు. క్రీడాకారులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ భిక్కులాల్ నాయక్ , వార్డ్ సభ్యులు గాంధీ , పద్మ , సుమ అప్పారావు , మాజీ ఎంపీటీసీ సభ్యులు బానోత్ రాంచందర్ నాయక్ , జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్ , క్రీడాకారులు రాంబాబు గౌస్ , బాలాజీ , రవీందర్ , నగేష్ తదితరులు పాల్గొన్నారు

## 8వ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి.

మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి.

ద్వారకా నగర్ కాలనీలో రేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ దేవాలయాలకు శంకుస్థాపన.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ( లోకల్ గైడ్)నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్ ద్వారకా నగర్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ముత్యాలమ్మ తల్లి గుడి లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి



శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు హాజరై అమ్మల దయవల్ల పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. 8వ డివిజన్లో ఇందిరమ్మ ఇండ్లు, అండర్ గ్రౌండ్ డ్రానేజ్ పనులు, వృధాప్య పింఛన్లు,సిసి రోడ్లు,వీధిలైట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మున్సిపాలిటీ నిధులతో చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. పట్టణంలో ఉన్న అన్ని వార్డుల కంటే ఎనిమిదో వార్డు చాలా వెనుకబడి ఉన్నదని ఇక్కడ అభివృద్ధి చేయవలసిన పనులు చాలా ఉన్నాయని కోరడం జరిగింది. అనంతరం తన్నీరు స్వాతి భూషణం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశనికి హాజరైనారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ సంతోషిని రమేష్ యాదవ్,నల్గొండ లిఫ్ట్ సంగం అధ్యక్షులు వేముల లక్ష్మయ్య, 7వ డివిజన్ అధ్యక్షులు స్వామి గౌడ్,10వ డివిజన్ అధ్యక్షులు చిన్నాల జానయ్య, మాజీ ఉపసర్పంచ్ జడల లింగయ్య, ఎండి జావిద్, పిల్లి రమేష్,వేముల నాగరాజు స్వామి, కన్నెబోయిన వెంకన్న, మీనయ్య, తమ్మిశెట్టి జానయ్య కాలనీవాసులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరైనారు.

## మరణించిన కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ -సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నేత శివ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 20 : మండల పరిధిలోని మేకల తండాలో ఇటీవల మరణించిన పలువురు కార్యకర్తల కుటుంబ సభ్యులను సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి భూక్యా శివ నాయక్ శుక్రవారం పరామర్శించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ.. బానోత్ వెంకట్రావు మరియు ఆంగోత్ రమేష్ మరణం పార్టీకి వారి కుటుంబాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి గురించి పలు కీలక విషయాలను గుర్తు చేసుకున్నారు. ఐఎఫ్టీయూ (ఐ ఎఫ్ టీ యు ) సంఘ సభ్యుడిగా వెంకట్రావు ఎంతో నిజాయితీతో పనిచేశారని కొనియాడారు. సంఘం పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో ముందు వరుసలో ఉండి పోరాటాల విజయానికి అంకితభావంతో కృషి చేసేవారని గుర్తు చేశారు. ఆంగోత్ రమేష్ తన ఇంటర్మీడియట్ క్లాస్మేట్ అని విద్యార్థి దశ నుండే పిడిఎస్యూ (పీ డీ ఎస్ యు )లో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. నాటి తెలంగాణ ఉద్యమ పోరాటాల్లో రమేష్ చురుగ్గా పాల్గొని సంఘం పిలుపునిస్తే వెనకాడకుండా ముందు నిలిచేవారని కొనియాడారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు ఆత్మీయ మిత్రులు కార్యకర్తలు వేర్వేరు కారణాలతో మరణించడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు సిపిఐ (ఎంఎల్)4 న్యూ డెమోక్రసీ పార్టీ పక్షాన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ పార్టీ ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసిన జై పాల్ సింగ్ ముండాకు ఘన నివాళి



చర్ల : లోకల్ గైడ్ : ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసిన ప్రముఖ ఆదివాసీ నాయకుడు జై పాల్ సింగ్ ముండాకి 56వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం తుడుందెబ్బ కార్యాలయంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ బృందం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు, జై పాల్ సింగ్ ముండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ సభలో సభ్యునిగా పనిచేసి, ఆదివాసీ తెగల అభివృద్ధి కోసం రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూల్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన ఆదివాసీ మేధావి అని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆదివాసీ సమాజం జై పాల్ సింగ్ ముండాను స్ఫూర్తిగా తీసుకొని 5వ, 6వ షెడ్యూల్ పరిధిలోని హక్కులను కాపాడేందుకు యువత ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఏజెన్సీ చట్టాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఆదివాసీ పౌరుడిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పూనెం వరప్రసాద్, కలం శ్రీను, మడప అనిల్ కుమార్, యలగల త్రిమూర్తులు, యలకం ఆదినారాయణ, ఇర్ప పండు, కలం వేణు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతకు ఆదర్శం ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్)తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ. తెలిపారు. ఆమె నాల్గవ వర్ధంతి సందర్భంగా నల్లగొండలో మండలం జీకే అన్నారం గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండ అనురాధ మాట్లాడుతూ, “దున్నేవాడికే భూమి కావాలి”, “వెట్టి చాకిరి నిర్మూలించాలి” అనే లక్ష్యాలతో సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధురాలు మల్లు స్వరాజ్యం అని కొనియాడారు. అతి చిన్న వయస్సులోనే (సుమారు 13 ఏళ్ల వయసులో) ఉద్యమాల్లోకి ప్రవేశించి, మహిళల రక్షణ కోసం గెరిల్లా దళాలలో చేరి తుపాకి పట్టిన ధైర్యసాహసాల ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో నాటి సామంత వ్యవస్థ, జాగిర్దారీ విధానాలు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసి పోరాటాలు నడిపారని తెలిపారు. ఈ ఉద్యమ ఫలితంగా సుమారు 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచబడగా, వేలాది గ్రామాలు జాగిర్దారుల, దేశముఖుల ఆధీనంలోనుంచి విముక్తి పొందాయని వివరించారు. ఈ పోరాటంలో వేలాది మంది అమరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని గుర్తుచేశారు. ఈ పోరాటాల ఫలితంగానే తెలంగాణలో భూ పంపిణీ జరిగి, పేదలు , మహిళలకు కొంతమేర విముక్తి లభించిందని, ఆ స్ఫూర్తిని నేటి తరాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని కొండా అనురాధ.పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలంలో కూడా మహిళలు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పురుషులతో సమాన కూలి అందకపోవడం, కొన్ని ప్రాంతాల్లో ఇంకా వెట్టి చాకిరి కొనసాగడం, పని ప్రదేశాల్లో వేధింపులు, గృహహింస, అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో మహిళలు సంఘటితమై హక్కుల సాధన కోసం పెద్దఎత్తున ఉద్యమాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. యువత ముఖ్యంగా యువతులు, యువకులు సామాజిక న్యాయం కోసం ముందుకు రావాలని, దోపిడీదారుల వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని సూచించారు. మల్లు స్వరాజ్యం వంటి మహనీయుల త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి సమాజ నిర్మాణానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న. జాన్ రెడ్డి . లింగారెడ్డి .రవి. సైదులు. వెంకన్న. శీను. శ్రీనివాస్ రెడ్డి. సైదమ్మ. భాగ్యమ్మ సుగుణమ్మ. సుమలత. నర్సిరెడ్డి. అమూల్య.అక్షిత్. తనుశ్రీ. నారాయణమ్మ. లచ్చువమ్మ. సైదమ్మ .సతీష్.తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లెముల వెంకట నారాయణ గౌడ్ పుట్టినరోజు వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 20. (లోకల్ గైడ్)నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్ పుట్టినరోజు వేడుకలను ఈరోజు ఘనంగా నిర్వహించారు. నల్గొండలోని ఆయన నివాసంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,కార్పొరేటర్ ఏదుల్ల శ్రీధర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎంపీపీ సత్యం, మధుసూదన్ రెడ్డి,రేగట్ట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## వేసవిలో ఆరోగ్యానికి వరం, పుచ్చకాయలో అపారమైన పోషకాలు..డాక్టర్ శ్రీధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడే పండ్లలో పుచ్చకాయకు ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో సుమారు 91-92 శాతం నీరు ఉండటం వల్ల తీవ్ర ఎండలో దాహాన్ని తీర్చడమే కాకుండా శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేస్తుంది. పుచ్చకాయలో ఉండే లైకోపీన్, సిట్రులిన్ వంటి ముఖ్యమైన పోషకాలు రక్తపోటును నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. తక్కువ క్యాలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఉత్తమమైన ఆహారంగా భావిస్తున్నారు. అలాగే విటమిన్ ఏ విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వల్ల కంటి చూపు మెరుగుపడటంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. వ్యాయామం చేసిన తర్వాత వచ్చే కండరాల నొప్పులను తగ్గించడంలో పుచ్చకాయ రసం ఉపయోగపడుతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మొత్తంగా చూస్తే వేసవిలో పుచ్చకాయను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శరీరానికి తగినంత నీరు, పోషకాలు అందించవచ్చని వారు చెబుతున్నారు.

## ఏప్రిల్ 3న పేటలో హిందూ సమ్మేళనం హిందువులంతా తరలిరావాలని పిలుపు



నారాయణపేట మార్చి 20: నారాయణపేట జిల్లా కేంద్రం లోని సింగర్ బేస్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశా లలో ఏప్రిల్ 3 న సాయంత్రం 6 గంటలకు హిందూ సమ్మే ళన కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుందని గురు వారం హిందూ సమ్మేళన కార్యక్రమ కమిటీ అధ్యక్షులు గుంపు బాలరాజ్ ప్రకటనలో తెలి పారు. హిందూ సమ్మేళ న కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పది ఉప బస్తీల నుంచి ఆధ్యాత్మిక భజన సంకీర్తనలతో ఆధ్యా త్మికత ఉట్టిపడేలా కార్యక్ర మానికి కాలినడకన హాజరు కావాల్సి ఉంటుందని తెలి పారు. కార్యక్రమ విజయ వంతం పై కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశమయ్యారు. హిందూ సమ్మేళన కార్యక్ర మంలో భాగంగా ముందుగా యజ్ఞ కార్యక్రమం, సాంస్కృ తిక కార్యక్రమాలు, ప్రముఖ ముఖ్య వక్త సందేశం ఉంటుం దని తెలిపారు. భారతదేశా నికి ఆత్మ ప్రాణం హిందూ ధర్మం అని అటువంటి హిం దూ సమాజాన్ని చైతన్య వంతం చేసి సమైక్యపరచి మన దేశాన్ని విశ్వ గురు వుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్ర మంలో పెద్ద సంఖ్యలో పాల్గొ ని హిందూ ఐక్యతను సమర సతను చాటాలని కోరారు. అనంతరం ఆత్మీయ హిందూ సమ్మేళన కమిటీని పాలమూ రు జిల్లా సహకార్య వాహ మ్యాడమ్ ప్రభాకర్ ఆధ్వ ర్యంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా గుంపు బాలరాజ్, ఉపా ధ్యక్షులుగా దత్తు చిల్లాల్, రాజ్ కుమార్ దోత్రే, వినోద్, విజయలక్ష్మి, కొండోళ్ల రాము లు, కార్యదర్శిగా యశ్వంత్, సహకార దర్శులుగా ఉదయ్ కుమార్, చిన్నరఘు, కిరణ్ మరి కొంతమంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

## ఇబ్రహీంబాద్‌లో పాండురంగా చారి, నారాయణ చారి ఆధ్వర్యంలో

-శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి 16వ ఆరాధనోత్సవాలు ప్రారంభం



హన్వాడ, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ గ్రామం (చెరువుగట్టు)లో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 16వ వార్షిక ఆరాధనోత్సవాలు, ఏకనామ సంకీర్తన మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పాండురంగా చారి తెలిపారు. వైశాఖ శుద్ధ షష్ఠి (2026 ఏప్రిల్ 22) నుండి దశమి (2026 ఏప్రిల్ 26) వరకు ఐదు రోజులపాటు ఈ జాతర కొనసాగనుంది. ఈ సందర్భంగా ప్రతిరోజు ఉదయం సుప్రభాతం, పంచామృత అభిషేకాలు, గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞాలు, లక్షదీపార్చనలు నిర్వహించబడతాయి. ఏప్రిల్ 24న కలశస్థాపన, ధ్వజారోహణ, వివిధ దేవతా పూజలు నిర్వహించబడగా, ఏప్రిల్ 25న కుంకుమార్చన, గాయత్రీమాత యజ్ఞం, రథయాత్ర, అఖండ భజన కార్యక్రమాలు జరుగుతాయి. చివరి రోజు ఏప్రిల్ 26న స్వామివారి సమాధి నిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు, యజ్ఞాలు, మహామంగళహారతి నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలలో పలు గ్రామాల భజన మండళ్లు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ప్రముఖ స్వామిజీలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. దేవస్థానం అభివృద్ధి కోసం దాతలు సహకరించాలని నిర్వాహకులు కోరారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదం స్వీకరించి స్వామివారి అనుగ్రహం పొందాలని విజ్ఞప్తి చేశారు.

## ఉగాది పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన..మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్

మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకగా ఉగాది

-కొత్త ఆశలతో శ్రీ పరాభవ నామ సంవత్సరానికి స్వాగతము



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్ పరిధిలో ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రముఖ సామాజిక నాయకుడు, మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉగాది పండుగ మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. చైత్ర మాసం ఆరంభంతో వచ్చే ఉగాది కొత్త ఆశలు, కొత్త ఆలోచనలకు నాంది పలుకుతుందని అన్నారు. ప్రకృతి పచ్చదనం, మామిడి ఆకుల తోరణాలు, వసంత గాలి..ఇవన్నీ కలిసివచ్చి ఉగాది పండుగ ప్రత్యేకతను తెలియజేస్తాయని వివరించారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు జీవితం యొక్క వివిధ అనుభవాలను సూచిస్తాయని, తీపి-చేదు-వగరు-కారం వంటి రుచులు మన జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఈ పండుగ మనకు సహనం, ధైర్యం, సమతుల్యతను నేర్పుతుందని చెప్పారు. రాబోయే శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి కుటుంబం ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యంతో నిండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెరగాలని ఆకాంక్షించారు. ప్రజలు ఐక్యంగా ఉండి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షిస్తూ ఉగాది పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

## ఐఎన్‌టిఎస్ఓ పరీక్షల్లో నల్లగండ్ల శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్లలో ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థ విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో మరో విశిష్ట విజయాన్ని నమోదు చేసుకున్నారు. ఐఎన్‌టిఎస్ఓ పరీక్షలలో ఈ విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచినట్లు స్కూల్ యాజమాన్యం వెల్లడించింది. నల్లగండ్ల బ్రాంచ్‌కు చెందిన విద్యార్థులకు విజయం సాధించిన సందర్భంగా బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాండ్ ప్రైజ్‌గా ఐదవ తరగతి విద్యార్థిని తన్వి ల్యాప్‌టాప్‌ను అందుకుంది. అలాగే 9వ తరగతి విద్యార్థిని ఫిరోజా ప్రథమ స్థానంలో నిలిచి ట్యాబ్‌ను బహుమతిగా పొందింది. మొత్తం 129 మంది విద్యార్థులు ఈ ఐఎన్‌టిఎస్ఓ పరీక్షలలో స్వర్ణ పతకాలు ఇతర బహుమతులు సాధించడం విశేషం. ఈ కార్యక్రమంలో నల్లగండ్ల ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, హైస్కూల్ జోనల్ కోఆర్డినేటర్ జయ్‌కుమార్, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ అన్నపూర్ణ, ప్రైమరీ విద్యుత్ సేవలలో విప్లవాత్మక మార్పు ఆన్‌లైన్ లైన్ క్లియర్ యాప్: ఎస్ఈ స్పష్టీకరణ

## చిత్త శుద్ధి ఉంటేఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత చేయాలి:బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్



నారాయణపేట మార్చి 20:ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వా నికి చిత్త శుద్ధి ఉంటే చట్ట బద్ధత తీసుకురావాలనీ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వీరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాల ని డిమాండ్ చేస్తూ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొండా సత్య యాదవ్ ఆధ్వ ర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. అంతకు ముందు మున్సిపల్ వివేకానంద పార్క్ నుంచి ప్రదర్శనగా కలెక్టరేట్ కు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింద న్నారు. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి తొలం బంగారం, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదన్నారు. ప్రభు త్వం మీద నమ్మకం పెట్టు కొని ఓటు వేసిన ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడం తో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారప డాల్సిన పరిస్థితి ఏర్పడుతోం దన్నారు. అలాగే వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదా రులకుఅందడంలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తు లు చేసుకున్న అనేక మంది వృద్ధులు,వికలాంగులు,ఒంటరి మహిళలకు ఇప్పటికీ ఒక్క పెన్షన్ మంజూరు కాలేదనీ విమర్శించారు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తు లను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని డిమాండ్ చేశారు. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులై న లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రి యను వేగవంతంచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిం చిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖా స్తులు సమర్పించి నప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. ఆ దరఖాస్తుల ను తక్షణమే పరి ష్కరించి ప్రజలకు న్యాయం చేయాల ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ తిరుపతి రెడ్డి,లక్ష్మి శ్యామ్ సుందర్,బలరాంరెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి, కౌన్సిలర్లు సత్య రఘుపాల్ రెడ్డి,ప్రభాకర్ ,రాఘవేంద్ర,సర్పంచ్ లు కే.నాగిరెడ్డి, చంద్ర శేఖర్ గౌడ్ ,పార్టీ సీనియర్ నాయకులు కర్నీ స్వామి, మిర్చి వెంకటయ్య, టౌన్ బిల్డర్ వెంకటరాములు, శ్యాంసుందర్ గౌడ్ ,ఆశప్ప, రఘురామయ్య గౌడ్,గోపాల్ యాదవ్,డీలర్ అశోక్,సైదప్ప నక్క సత్యనారాయణ,దత్తు జాజాపూర్ మణి శంకర్ ,మండల బిజెపి అధ్యక్షులు జ్యోతి సాయి బన్న,పట్టణ కమిటీ,మండల వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు అత్యాధునిక పటిష్టపరిచేందుకు విద్యుత్ విభాగం ఒక మైలురాయి

చర్య ఎల్సీ (లైన్ క్లియర్) యాప్ అని విద్యుత్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు



ఖమ్మం :లోకల్ గైడ్ : తప్పుడు ఫీడర్ ఎంపిక, పంపిణీ వ్యవస్థపై అస్పష్టత, సమాచార లోపం, మాన్యువల్ ప్రక్రియలో జాప్యం తదితర కారణాల వల్ల పలు సందర్భాలలో విద్యుత్ ఉద్యోగులు తీవ్రమైన ప్రమాదాలకు గురవుతున్నారని, వీటన్నింటికీ పరిష్కార మార్గం ఎల్సీ యాప్ అని వివరించారు . ఈ యాప్ ద్వారా లైన్ క్లియర్ అనుమతులు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జారీ అవుతాయి. సిబ్బంది పని చేయవలసిన ఫీడర్ , పంపిణీ లైన్ వివరాలు యాప్‌లో స్పష్టంగా ప్రదర్శితమవుతాయి. తప్పుడు ఫీడర్ ఎంపికకు అవకాశం లేకుండా వ్యవస్థ అప్రమత్తం చేస్తుంది. అధికారులు , సిబ్బంది మధ్య రియల్‌టైమ్ సమాచార మార్పిడి సాధ్యమవుతుంది. ప్రతి ఎల్సీ జారీ, వినియోగం, రద్దు వివరాలు డిజిటల్‌గా నమోదు అవుతాయని పారదర్శకత పెరుగుతుందన్నారు . విద్యుత్ భద్రతకు పెద్దపీట వేశామని , ఉద్యోగుల భద్రతకు త్యంత పాధాన్యత ఇస్తున్నామని ప్రతి ఒక్కరు ఎల్సీ (లైన్ క్లియర్) యాప్ వాడాలని కోరుతున్నామని చెప్పారు . ల్సీ (లైన్ క్లియర్) యాప్ ఉపయోగించడం వలన సంస్థ తరుపున నుండి సిబ్బందికి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా కాపాడకుంటున్నామని కేవలం ఎల్సీ (లైన్ క్లియర్) యాప్ ద్వారానే సాధ్యమైందని అన్నారు . ఇదంతా గౌరవ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి తీసుకున్న చర్యల వలన జవాబుదారీతనం పెరిగిందని , అంతరాయాలు తగ్గినాయని , సమర్థవంతమైన పర్యవేక్షణ కనపడుతుందని, సిబ్బంది పని ప్రదేశాలలో సులభంగా , సౌకర్యవంతంగా పని చేసుకుంటున్నారని పేర్కొన్నారు .

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన ---మేయర్



ఖమ్మం:లోకల్ గైడ్ :నగర కార్పొరేషన్ పరిధిలోని 50 వ డివిజన్‌లో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి సుమారు రూ.47 లక్షల వ్యయంతో ఈ సీసీ డ్రైన్ నిర్మాణం చేపడుతున్నట్లు డి ఈ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థాని

## బీఆర్ఎస్ కార్యాలయంలో ఉగాది సంబరాలు..నాయకుల ఐక్యతకు నిదర్శనం

-మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి లో ఘనంగా ఉగాది పండుగ వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మజీద్ బండలో శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి విచ్చేసి రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ కి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు పరస్పరం శుభాకాంక్షలు పంచుకుంటూ ఐక్యతను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ..ఉగాది తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ అని పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యం, ఆనందం కలగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలు పార్టీ కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపగా, రాబోయే రోజులలో ప్రజాసేవలో మరింత చురుకుగా పనిచేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, శ్రీ కాంత్ యాదవ్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నర్మేట అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ తెచ్చిన ఘనత బి ఆర్ యస్ దే

మాజీ మంత్రి హరీష్ రావు కృషి వలనే అయిల్ ఫ్యాక్టరీ...

రైతులు ఆర్థికంగా ఎదగాలానే లక్ష్యంతో హరీష్ రావు పని చేస్తున్నారు...

బిఆర్ఎస్ నేతలు సుద్దాలచంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి



హుస్నాబాద్, మార్చి 20 లోకల్ గైడ్: సిద్దిపేట జిల్లాలోని నర్మేట లో అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ తీసుకు వచ్చిన ఘనత ఆనాటి బి ఆర్ యస్ ప్రభుత్వానిదే అని ఆ పార్టీ నాయకులు అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2021 సంవత్సరం మార్చి లో 300 వందల కోట్ల రూపాయలతో అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనుల కోసం శంకుస్థాపన చేసారని, ఆనాటి నుండి మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు ఫ్యాక్టరీ నిర్మాణం పనులను వేగవంతం చేయాలనే తపన తో పని చేసారని చెప్పారు. అయిల్ ఫామ్ తో రైతులు ఆర్థికంగా ఎదుగాలనే లక్ష్యం తో అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ని తీసుకొచ్చి దాదాపు రెండు సంవత్సరాలలో సిద్దిపేట ప్రాంతం రైతులను ఒప్పించి 12 వేలఎకరాల లో ఆయిల్ ఫామ్ పంటను వేయించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత రెండు వేల ఎకరాలు మాత్రమే అయిల్ ఫామ్ పంటను వేయించినట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట లో ఎకరానికి దాదాపు ఒక లక్ష రూపాయల ఆదాయం వస్తుందని తెలిపి, వందలాది మందికి ఉపాధి కలుగుతుంది అని తెలిపి సిద్దిపేట ప్రాంతం లో ఆయిల్ ఫామ్ తీసుకోచ్చి రైతులు ఆర్థికంగా ఎదుగుదలకు కృషి చేసిన మాజీమంత్రి హరీష్ రావుకు హుస్నాబాద్ ప్రాంత ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, అయిలేని గాల్ రెడ్డి, మంద జానకి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మయ్య సాగర్ ప్రధమ వర్ధంతి సందర్భంగా నిత్యావసరాల పంపిణీ





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శ్రీరామ్ నగర్ సి-బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దిండి లక్ష్మయ్య సాగర్ ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన కుటుంబ సభ్యులు, లక్ష్మయ్య సాగర్ సమాజ సేవకు అంకితభావంతో పనిచేసిన వ్యక్తి అని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు

## ఉగాది సందర్భంగా బి.కే ఎన్క్లేవ్‌లో చలివేంద్రం ప్రారంభం

-పాదచారుల దాహార్తి తీర్చేందుకు సేవా కార్యక్రమాలు చేపట్టాలి..రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని, అలాగే సీనియర్ నాయకుడు గణేష్ ముదిరాజ్ జన్మదినోత్సవం సందర్భంగా మక్తా మహబూబ్‌పేట్ డివిజన్‌లోని బి.కే ఎన్క్లేవ్ కాలనీలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రత వల్ల పాదచారులు, ట్రాఫిక్‌లో చిక్కుకునే వాహనదారులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సరైన సమయంలో నీరు తాగకపోతే డీహైడ్రేషన్‌తో పాటు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చలివేంద్రం ఏర్పాటు చిన్న సేవా కార్యక్రమమే అయినప్పటికీ, దీని ద్వారా సమాజంపై మంచి ప్రభావం చూపించవచ్చని పేర్కొన్నారు. ప్రతి కాలనీ, బస్తీలలో ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే మరింత మంది ప్రజలకు ఉపయోగ పడుతుందని చెప్పారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజల దాహార్తిని తీర్చే సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకుల లక్ష్మణ్, శివారెడ్డి, శ్రీనివాస్, రాజేష్ గౌడ్, మాణిక్ రావు, బాబు, రాము, శ్రీధర్, మల్లేష్, మన్యం, గణేష్ చారి, సీతారామరాజు, వీరు యాదవ్, కృష్ణ, పద్మ, రెడ్డమ్మ, విజయేందర్, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన -ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని వారి నివాసంలో కలిసి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ..ఎంపీ ఈటెల రాజేందర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఎటువంటి కల్మషం లేని వ్యక్తిగా, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. ప్రజా సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని, భగవంతుడు ఆయన్ని ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు బాబు రెడ్డి, పవన్, నవీన్, దేవేందర్ దాస్, లక్ష్మణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నాయకుడు కామ్రేడ్ తిరందాస్ గోపి ఆశయ సాధన కోసం కృషి చేయాలి.

ఘనంగా 9వ వర్ధంతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 20. (లోకల్ గైడ్) : సిఐటియు నల్గొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కార్మిక నాయకుడు కామ్రేడ్ తిరందాస్ గోపి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం అన్నారు.శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో తిరందాస్ గోపి 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో సిఐటియు జిల్లా అధ్యక్షుడిగా నిరంతరం కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహించే వారిని గుర్తు చేశారు అట్టడుగు కార్మికులు గ్రామ సేవకులు గ్రామపంచాయతీ రంగాలలో వారి కృషి ఎనలేనిదని కొనియాడారు వారు కోరుకున్న దోపిడీ రహిత సమాజ నిర్మాణానికి కార్మిక హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై నికరంగా పోరాడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు గోపి స్ఫూర్తితో కార్మిక వర్గం అంతా సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య లకపాక రాజు సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు జిల్లా నాయకులు బాణాల పరిపూర్ణాచారి, అద్దంకి నరసింహ ఆదిమల్ల సుధీర్ జంజరాల శ్రీనివాస్ ఏదుల సునీత సిహెచ్ అనురాధ శివ తదితరులు పాల్గొన్నారు

## ఆశాలకు 18000 ఫిక్స్ వేతనం ఇవ్వాలి. పట్టణంలో భారీ ర్యాలీ మంత్రి కార్యాలయం ముట్టడి.

ఆర్డీవో కు వినతి





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 20. (లోకల్ గైడ్) : రాష్ట్రంలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా వర్కర్లకు ఫిక్స్ 18వేల వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంత్రుల కార్యాలయం ముట్టడిలో భాగంగా దొడ్డి కొమరయ్య భవన్ నుండి పెదగడియారం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందిరా భవన్ ముట్టడి చేయగా పోలీసులు జోక్యం చేసుకొని ఆర్డిఓ అశోక్ రెడ్డిని పిలువగా వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18 ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని అందుకు అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు మూడు నెలల నుండి పారితోషకాలు రావడం లేదని వెంటనే చెల్లించాలని కోరారు ఆశా వర్కర్లపై టార్గెట్లు పెట్టి మానసిక వేదనకు గురి చేస్తున్నారని అనేకమంది ఆశా వర్కర్లు ఒత్తిడికి గురై మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఫిక్స్ వేదన నిర్ణయించాలని పారితోషకాల విధానం రద్దు చేయాలని ఆరోగ్య శాఖ సంబంధంలేని ఇతర పనులు చేయించవద్దని అన్నారు బడ్జెట్ సమావేశాల్లో ఆశాల సమస్యలు పరిష్కరించే విధంగా ఎన్ హెచ్ ఎం స్కీంకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేశ్వరి కార్యదర్శి తవిటి వెంకటమ్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య లేకపాక రాజు సహాయ కార్యదర్శులు పెంజర్ల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఏదుళ్ళ సునీత ఆదిమల్ల సుధీర్ సిహెచ్ అనురాధ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సైదమ్మ రేణుక నవనీత కవిత శైలు తదితరులు పాల్గొన్నారు. అక్రమ అరెస్టులను ఖండించండి-సీఐటీయూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రుల కార్యాలయాల ముట్టడి భగ్నం చేయడానికి పోలీసులు ఉదయం తెల్లవారుజామున మహిళలని చూడకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య అన్నారు జిల్లాలో సుమారు 22 పోలీస్ స్టేషన్లో 400 మంది వరకు ముందస్తు అరెస్టులు చేశారని ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రజా పాలన అని చెబుతున్న ఇది రాక్షస పాలనగా మారిందని అన్నారు.

## ప్రజా పాలనలో ప్రగతి బడ్జెట్ పట్టణ కాంగ్రెస్ అధ్య క్షులు ఎండి.సలీం.



నారాయణపేట మార్చి 20: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్, సామాన్యుడి కలలను సాకారం చేసే "ప్రజా బడ్జెట్" అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి సలీం శుక్రవారం ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు.గత పాలకుల ఆడంబరాలకు భిన్నంగా, క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలను తీర్చే విధంగా ఈ నిధుల కేటాయింపులు ఉన్నాయని అయన పేర్కొన్నారు. బడ్జెట్‌లో 6 గ్యారంటీల అమలు కోసం రూ. 50,713 కోట్లు కేటాయించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుంద న్నారు.ముఖ్యంగా రైతు సంక్షేమానికి పాటుపడుతూ రైతు భరోసాకు రూ.18,000 కోట్లు,పంట బీమాకు రూ. 1,886 కోట్లు మరియు సన్న వడ్ల బోనస్ కోసం రూ. 3,5 00 కోట్లు కేటాయించి ప్రభు త్వం రైతు పక్షపాతి అని నిరూపించుకుందన్నారు. మహిళా సాధికారత సాధన యే లక్ష్యంగా మహాలక్ష్మి పథకం కింద రూ. 4,305 కోట్లు మరియు గ్యాస్ సబ్సి డీ కోసం రూ. 23 కోట్లు కేటాయించడం శుభపరిణా మని పేదల సొంతింటి కలను నేరవేర్చుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. 5,500 కోట్లు కేటాయించడం ద్వారా నిరుపేదలకు గూడు కల్పించే హామీని నెరవేరు స్తోందన్నారు. విద్య, యువత స్వయం సంవృద్ధి కోసం యంగ్ ఇండియా ఇంటర్నే షనల్ స్కూల్స్‌కు రూ.5,000 కోట్లు,రాజీవ్ యువ వికాసా నికి రూ. 5,800 కోట్లు,విద్యా ర్థుల స్కాలర్‌షిప్‌ల కోసం రూ. 4,343 కోట్లు కేటాయిం చి యువత భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి.. ప్రజా సంక్షేమం డ్యాసలేని ప్రభుత్వం

పట్టణ బిజెపి అధ్యక్షులు పోశల్ వినోద్



నారాయణపేట మార్చి 20: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి అని సామాన్యుడి సంక్షేమం పై డ్యాసలేని ప్రభుత్వమని నారాయణపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు..గత పాల కుల ఆడంబరాలకు భిన్నంగా, క్షేత్రస్థాయిలో బడ్జెట్‌లో 6 గ్యారంటీల సరిపడ నిధులు కేటాయిం చక మసిబూసి మారేడు కాయ చేసిందని విమర్శిం చారు.ముఖ్యంగా రైతు సంక్షేమానికి పాటుపడుతూ రైతు భరోసాకు రూ.18,000 కోట్లు,పంట బీమాకు రూ. 1,886 కోట్లు, సన్న వడ్ల బోనస్ కోసం రూ. 3,5 00 కోట్లు కేటాయించిన ప్రభు త్వం అంతా గారడి చేసిందని ఇంతవరకు రైతు రుణమాఫి చేయలేదని రైతుబంధు ఎగవేసిందని ఆరోపించారు. మహిళా సాధికారత సాధన యే లక్ష్యంగా మహాలక్ష్మి పథకం తప్పా ప్రతి గృహానికి నెలకు 2వేల 5 వందల సహాయం ఊసు లేదన్నా రు.విద్య, యువత స్వయం సంవృద్ధి పై అసలే డ్యాసలేదన్నారు.నిరుద్యోగ భృతి కి ఎలాంటి నిధులు కేటాయించకుండా నిరుద్యోగులను మళ్ళీ వంచించిందని అన్నారు.బడ్జెట్ లో కేటాయించిన నిధులు ఫీజు రియాంబర్స్ మెంట్ కోసం ఎములకు సరిపోవని అన్నారు.మొత్తానికి ఆర్థిక మంత్రి భట్టి ప్రవేశ పెట్టిన బడ్జెట్ అట్టర్ ఫ్లాప్ అని పేర్కొన్నారు.

## బాలల సదనంలో సంరక్షణ, ఆరోగ్య సేవలు సమగ్రంగా నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం: లోకల్ గైడ్ :పిల్లలకు మౌళిక సదుపాయాలతో పాటు నాణ్యమైన పోషకాహారం అందించాలి స్థానిక బాల సదనంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం, ప్రభుత్వ సంరక్షణలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగడం ప్రభుత్వ లక్ష్యమని, మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే పిల్లలు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శుక్రవారం నగరంలోని ఎన్.ఎస్.పి. రోడ్‌లోని బాలల సదనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలలో తిరుగుతూ పరిశుభ్రత, మౌళిక వసతులు, పడక గదులు, బాత్‌రూములు, త్రాగునీటి సదుపాయం, వంటగది నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. వంటగదిలో తయారవుతున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా చూసి, పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, భోజనం కామన్ మెనూ ప్రకారం సరైన ప్రమాణాలతో అందుతున్నాయా అని తెలుసుకున్నారు. అన్నం, కూరలు, పప్పు, సాంబారు, గుడ్లు, చికెన్ వంటి పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. పిల్లలతో నేరుగా ముచ్చటించిన కలెక్టర్, భోజనం రుచిగా ఉందా, సమయానికి అందిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల అభిప్రాయాలను వినడం ద్వారా సేవల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న చంటి పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్, చంటి పిల్లలపై నిరంతర వైద్య పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి చిన్నారి ఆరోగ్యం, పోషణ, భద్రతపై సిబ్బంది పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. దత్తత ప్రక్రియలో పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారి వివరాలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, చట్ట పరమైన విధానాలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ బాలల సదనాల్లో ఉన్న పిల్లలు మన కుటుంబ సభ్యుల్లాంటి వారని, వారికి అందించే ఆహారం పోషక విలువలతో కూడినదిగా, రుచికరంగా ఉండాలని అన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య సేవలు, భద్రత అంశాల్లో ఎల్లప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాలల సదనాల్లో ఉన్న ప్రతి చిన్నారి భవిష్యత్తు అమూల్యమైన సంపద అని వారి ఆరోగ్యం, పోషణ, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం సిబ్బంది ముఖ్య బాధ్యతగా వ్యవరించాలని తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పోషక విలువలు సమృద్ధిగా ఉండేలా ప్రణాళికా బద్ధంగా ఉండాలని, సమయానికి వైద్య పరీక్షలు అందేలాగా చర్యలు చేపట్డాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుపాయాలు, పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన సేవలు తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, అర్హత కలిగిన కుటుంబాలకు మాత్రమే చట్టపరమైన విధానాల ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వాలని, ప్రతి దశలో బాలల హితం ప్రాధాన్యంగా ఉండే విధంగ బాలల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, జిల్లా శిశు సంరక్షణ అధికారిణి విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



నారాయణపేట మార్చి 20: రంజాన్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లాలోని ము స్లింలకు శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద పోలీసు బందోబ స్తు ఏర్పాట్లను శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లా పరిధిలోని అన్ని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్‌లు అమలు చేస్తు న్నామని, ప్రధాన రహదా రులు, చౌరస్తాల్లో ప్రత్యేక పోలీసు పికెట్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా నిరంతర పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నా మని తెలిపారు. ప్రజలంద రూ సోదరభావంతో, పరస్పర గౌరవంతో తమ పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుత వాతావర ణంలో జరుపుకోవాలని కోరారు.సామాజిక మాధ్య మాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలలో ఇతరుల మనోభా వాలను దెబ్బతీయగల, కించపరిచే పోస్టులు చేయ కుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడి యాపై పోలీసు శాఖ నిరంత రం నిఘా ఉంచుతుందని, ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.సమాజంలో శాంతి భద్రతలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహ కారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీ తో పాటు డీఎస్పీ నల్లపు లింగ య్య, ఎస్సై వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ఎంఐఎం కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు తది తరులు పాల్గొన్నారు.

# 25వ డివిజన్ లో ఇందిరమ్మ ఇల్లులను ప్రారంభించిన కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు



ఖమ్మం :లోకల్ గైడ్ : ఖమ్మం : సొంత ఇల్లు కట్టుకొని దానిలో కుటుంబ సభ్యుల అందరితో కలిసి ఉండాలని తన చిరకాల కోరిక నెరవేర్చినందుకు మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి , స్థానిక కార్పొరేటర్ కి ప్రత్యేక కృతజ్ఞతలను ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారి ఎస్ కే యాకూబ్ బీ ( వయసు 70 సం ) తెలిపారు . వారు లబ్ధిదారులుగా రావడం ఆ తర్వాత బిల్లులు వెంట వెంటనే పడటం ఎటువంటి ఇబ్బందులు పడకుండా శరవేగంగా ఇల్లు పూర్తి చేసుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు . గత కొన్ని సంవత్సరాలుగా అద్దంకి వారి వీధిలో సొంత జాగా ఉన్న ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో అద్దెకు ఉంటూ ఉన్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని తీసుకొచ్చి పేదింటి సొంతింటి కలను నెరవేర్చడం దానిని మేము రంజాన్ మాసం ఉపవాసాల సమయంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని మరో లబ్ధిదారుడు ఎస్ కే షకీల్ , రజియా అన్నారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో శరవేగంగా రోడ్ల విస్తీర్ణ , ఇందిరమ్మ ఇల్లు , డ్రైనేజీ మొదలగు పనులు జరుగుతున్నాయని మన ప్రియతమ మంత్రి తుమ్మల అంటే అభివృద్ధిని అన్నారు .

# భద్రాచల శ్రీ సీతారాముల కళ్యాణంపై సంప్రదాయాల పరిరక్షణకు డిమాండ్



కుత్బుల్లాపూర్ మార్చి 20 (లోకల్ గైడ్ ప్రతినిధి) : భద్రాచలంలో నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం సంప్రదాయ పద్ధతిలో జరగడంలేదని సనాత సింధు సత్సంగ్ ట్రస్టు భాగ్యనగరలి చైర్మన్ స్వామి స్థిత ప్రజ్ఞానంద సరస్వతి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తుల మనోభావాలకు విరుద్ధంగా కొన్ని మార్పులు జరుగుతున్నాయని ఆరోపించారు.కళ్యాణ మహోత్సవంలో శ్రీరాముడిని "రామనారాయణుడు", సీతాదేవిని "సీత మహాలక్ష్మి"గా సంబోధించడం సంప్రదాయానికి విరుద్ధమని పేర్కొన్నారు. అదేవిధంగా, శతాబ్దాలుగా కొనసాగుతున్న గోత్ర, ప్రవరాల పఠనంలో కూడా మార్పులు చేస్తున్నారని, ఇది భక్తులలో ఆందోళన



కలిగిస్తున్నదని అన్నారు.సంప్రదాయ ప్రకారం శ్రీరాముడికి వశిష్ఠ గోత్రం, ఆయన ప్రవరలో భాగుడి, అజుడు, దశరథుడు పేర్లు ఉండాలని, కానీ వాటి స్థానంలో నారాయణ గోత్రం, నారాయణ ప్రవరాలను చదువుతున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే సీతాదేవికి గౌతమి గోత్రం, జనక మహారాజు వంశ పరంపర ప్రవరాలు చెప్పాల్సి ఉండగా, వాటి స్థానంలో లక్ష్మీదేవి సంబంధిత ప్రవరాలు చదువుతున్నారని భక్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ మార్పులు ఆలయ ఆచార వ్యవహారాలకు విరుద్ధమని, వెంటనే సంప్రదాయ పద్ధతులను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే శ్రీరామనవమి సందర్భంగా జరిగే కళ్యాణ మహోత్సవం సంపూర్ణంగా ఆగమ శాస్త్ర, సంప్రదాయ విధానాల ప్రకారమే నిర్వహించాలని ప్రభుత్వం, దేవాదాయ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. దేవాలయ పరిరక్షణ సమితి కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ, భద్రాచలంలో సీతారాముల కళ్యాణం సంప్రదాయబద్ధంగా జరగాలని ప్రభుత్వం ముందుగానే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. "లక్ష్మీనారాయణ రూపంలో కాకుండా సీతారాముల కళ్యాణమే జరగాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సుధాకర్, లతా, సంకేతనమ్మ, విష్ణుమూర్తి తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# అసెంబ్లీ బడ్జెట్లో బీసీలకు మరోసారి మొండి చేయి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం

**ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.**



మిర్యాలగూడ మార్చి 20 (లోకల్ గైడ్ తెలంగాణ) : బడ్జెట్‌లో అంకెలు బాగున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు అందడం లేదని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ విమర్శించారు ఆధిపత్య కులాల పార్టీల్లో బీసీ నాయకులు ఈ అంకెల వెనుక ఉన్న అసమానతలను ప్రశ్నించలేకపోవడం దారుణం అన్నారు. వెనుకబడిన తరగతులకు కేటాయింపులు 12,511 కోట్లు అయినా 3.85% మాత్రమే అని దీజ లు గమనించాలన్నారు బడ్జెట్ కేటాయింపుల పెరుగుదలకు గొంతెత్తవలసిన అవసరం ఉంది. గత బడ్జెట్‌లతో పోలిస్తే ఈసారి బీసీ సంక్షేమానికి నిధులు పెంచినట్లు ప్రభుత్వం పేర్కొంది. అయినప్పటి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావలసిన వాటా దక్కలేదన్నారు బడ్జెట్లో బీసీలకు మరోసారి మొండి చేయి చూపించారు బీసీ సబ్ ప్లాన్ ఊసే లేదు బీసీలకు యాడాదికి 20వేల కోట్లు లేనే లేవు ఇది ముమ్మాటికి బీసీ వ్యతిరేక బడ్జెట్ అని సైదులు గౌడ్ అన్నారు కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఎమ్మెల్సీలు అడగాలి కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్టుగా బీసీ సబ్ ప్లాన్,సంవత్సరానికి 20 వేల కోట్లు ఎక్కడ పెట్టారో రేవంత్ రెడ్డి చెప్పాలనీ డిమాండ్ చేశారు.

# నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసిన ఎస్పీ వినీత్



నారాయణపేట మార్చి 20: నారాయణపేట జిల్లాకు ఇటీవల నూతనంగా నియమితులైన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శుక్రవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు జిల్లా పరిపాలన, శాంతి భద్ర తల పరిరక్షణ, ప్రజా సమస్య ల పరిష్కారం వంటి అంశాల పై పరస్పరం చర్చించుకు న్నారు. జిల్లాలో చట్టవ్యవ స్థను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పని చేసి జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా పరిపాల న,పోలీస్ శాఖలు సమిష్టిగా కృషి చేస్తామని నూతన కలెక్టర్ నాయకత్వంలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుం దని ఆకాంక్షించారు.

# బాలల సదనంలో సంరక్షణ, ఆరోగ్య సేవలు సమగ్రంగా నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పిల్లలకు మౌళిక సదుపాయాలతో పాటు నాణ్యమైన పోషకాహారం అందించాలి

స్థానిక బాల సదనంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి -2౦:లోకల్ గైడ్ :ప్రభుత్వ సంరక్షణలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగడం ప్రభుత్వ లక్ష్యమని, మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే పిల్లలు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం నగరంలోని ఎన్.ఎస్.పి. రోడ్‌లోని బాలల సదనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలలో తిరుగుతూ పరిశుభ్రత, మౌళిక వసతులు, పడక గదులు, బాత్‌రూములు, త్రాగునీటి సదుపాయం, వంటగది నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. వంటగదిలో తయారవుతున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా చూసి, పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, భోజనం కామన్ మెనూ ప్రకారం సరైన ప్రమాణాలతో అందుతున్నాయా అని తెలుసుకున్నారు. అన్నం, కూరలు, పప్పు, సాంబారు, గుడ్లు, చికెన్ వంటి పదార్థాల నాణ్యతపై



ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. పిల్లలతో నేరుగా ముచ్చటించిన కలెక్టర్, భోజనం రుచిగా ఉందా, సమయానికి అందిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల అభిప్రాయాలను వినడం ద్వారా సేవల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న చంటి పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్, చంటి పిల్లలపై నిరంతర వైద్య పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి చిన్నారి ఆరోగ్యం, పోషణ, భద్రతపై సిబ్బంది పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. దత్తత ప్రక్రియలో పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారి వివరాలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, చట్ట పరమైన విధానాలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ బాలల సదనాల్లో ఉన్న పిల్లలు మన కుటుంబ సభ్యుల్లాంటి వారని, వారికి అందించే ఆహారం పోషక విలువలతో కూడినదిగా, రుచికరంగా ఉండాలని అన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య సేవలు, భద్రత అంశాల్లో ఎల్లప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాలల సదనాల్లో ఉన్న ప్రతి చిన్నారి భవిష్యత్తు అమూల్యమైన సంపద అని వారి ఆరోగ్యం, పోషణ, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం సిబ్బంది ముఖ్య బాధ్యతగా వ్యవరించాలని తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పోషక విలువలు సమృద్ధిగా ఉండేలా ప్రణాళికా బద్ధంగా ఉండాలని, సమయానికి వైద్య పరీక్షలు అందేలాగా చర్యలు చేపట్టాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుపాయాలు, పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన సేవలు తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, అర్హత కలిగిన కుటుంబాలకు మాత్రమే చట్టపరమైన విధానాల ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వాలని, ప్రతి దశలో బాలల హితం ప్రాధాన్యంగా ఉండే విధంగ బాలల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, జిల్లా శిశు సంరక్షణ అధికారిణి విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖాన్ దొడ్డి లోఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం




నారాయణపేట మార్చి 20:కృష్ణ మండల ఖాన్ దొడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గోకులప్పోల ఆంజనేయులుశాంతమ్మ,మనపోళ్ళతాయప్పలీలావతి,వై శ్రీనివాస్‌అశమ్తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకొని శుక్రవారం గృహ ప్రవేశం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ హాజరై లబ్ధిదారులకు వస్త్రాలు అందజేసి ప్రారంబించా రు.ఈ కార్యక్రమంలో మండ ల పార్టీ అధ్యక్షులు రాజప్ప గౌడ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , గ్రామ సర్పంచ్ ఎస్ వెంకటే ష్ , కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్ , సుదర్శన్ , మల్లి కార్జున్ , వెంకటేష్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ తారే ష్ , అధికారులు ఎంపీ డీఓ , సెక్రటరీ , హౌసింగ్ డి ఈ, ఎ ఈ, గ్రామస్తులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం పదో తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ : లోకల్ గైడ్ : నిర్మల్ గ్రామీణ మండలం రత్నాపూర్ (కాండ్లి) గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆమె, ప్రతిరోజు పారిశు ధ్యాన్ని మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా పచ్చదనం పెంపొందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, ఇప్పటివరకు రాసిన పరీక్షలపై వివరాలు తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలను ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా రాయాలని సూచించారు. సబ్జెక్టులపై ఉన్న సందేహాలను వెంటనే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని చెప్పారు. పరీక్షల కాలం ముగిసేంతవరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ తనిఖీలో డీఈవో భోజన్న, తహసీల్దార్ ప్రభాకర్, ఎంఈవో వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీరని అన్యాయం.. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్.

రాష్ట్ర జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 3.4 శాతం నిధులా ఇదెక్కడి న్యాయం..?

అప్పులేమో బీసీలకు..! సంపదేమో అగ్రవర్ణాలకా..?

బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 20. (లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.శు క్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మొత్తం 3,24,234 లక్షల కోట్ల బడ్జెట్లో 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 12,511 కోట్లు, 3.8 శాతం నిధులు కేటాయించి బీసీల గొంతుకోసి తీరని అన్యాయం చేశారన్నారు. గత సంవత్సరం రాష్ట్ర బడ్జెట్లో బీసీల లెక్కలు లేవనే సాకుతో కేవలం 11,000 కోట్లు కేటాయించిందని కానీ ప్రస్తుతం స్పష్టమైన లెక్క ప్రభుత్వం తేల్చిన తర్వాత కూడా కొత్త సీసాలో పాత చింతకాయ పచ్చడి అన్న చందంగా ప్రస్తుత బడ్జెట్ ఉందని ఎద్దేవాచేశారు. ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు పెంచి బ్రతుకులు మారుస్తామని ప్రగల్భాలు పలికి రిజర్వేషన్లు పెంచకపోగా తగ్గించి స్థానిక ఎన్నికలు నిర్వహించి బీసీల గొంతుకోశారన్నారు. కనీసం బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం శూన్యంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్లో బీసీలకు ఒరిగిందేమీ లేదని 56 శాతం ఉన్న బీసీలకు కేవలం 3.4 శాతం నిధులు బడ్జెట్లో కేటాయిస్తే ఏవిధంగా బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర సంపద సృష్టించేది, ఉత్పత్తి చేసేది బీసీలని, సగానికిపైగా పన్నులు కట్టేది బీసీలన్నారు. అప్పులేమో బీసీలకు సంపదేమో అగ్రవర్ణాలకా అని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ నిధులు రెండున్నర కోట్ల బీసీ జనాభాకు పంచితే చాక్లెట్లు బిస్కెట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఇప్పటికే గ్లోబలైజేషన్ లిబరైజేషన్ మార్పుల తర్వాత పెద్ద ఎత్తున యాంత్రీకరణ జరగడంతో పెద్ద పరిశ్రమలు కంపెనీలు రావడంతో చేతివృత్తులు కులవృత్తులు దెబ్బతిన్న కారణంగా బీసీల బ్రతుకులు రోడ్ల పాలవుతున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని 40 వేల కోట్లు కేటాయించి బీసీలపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. అంతేకాకుండా 30 వేల కోట్ల రూపాయలతో బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టి అమలుచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, బీసీ యువజన సంఘం నాయకులు శేరి రవీందర్, జక్కలి సాయి కంబాలపల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వర్టెక్స్ 33 వెస్ట్‌లో అద్భుతమైన అవకాశం ఈ ఆఫర్ ఏప్రిల్ 15, 2026 వరకు మాత్రమే



కుత్బుల్లాపూర్ మార్చి 20 ( లోకల్ గైడ్ ప్రతినిధి) : పశ్చిమ కారిడార్‌లో గృహ కొనుగోలుదారులకు ప్రస్తుతం అరుదైన అవకాశంగా మారింది వర్టెక్స్ 33 వెస్ట్ ప్రాజెక్ట్. వేగంగా అభివృద్ధి చెందుతున్న నల్లగండ్లగచ్చిబౌలి ప్రాంతంలో ఉన్న ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పురోగతి మరియు ఆర్థిక సౌలభ్యం రెండింటినీ సమన్వయం చేస్తూ కొనుగోలుదారుల దృష్టిని ఆకర్షిస్తోంది.ప్రస్తుత కాలంలో గృహ కొనుగోలు నిర్ణయం తీసుకునే ముందు ఆర్థిక ప్రణాళికతో పాటు ప్రాజెక్ట్ నమ్మకాన్ని కూడా పరిశీలించే పరిస్థితుల్లో, ఈ ప్రాజెక్ట్ ఒక ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. జనవరి 2027 వరకు ఈఎంఐ హాలిడే అందించడంద్వారాకొనుగోలుదారులు ఇప్పుడే ఇంటిని బుక్ చేసుకుని, నిర్మాణ దశలో ఈఎంఐ భారం లేకుండా ముందుకు సాగేందుకు అవకాశం కల్పిస్తోంది.ఈ ఆఫర్ ఏప్రిల్ 15, 2026 వరకు మాత్రమే చెల్లుబాటు కావడంతో, కొనుగోలుదారులు తమ ఆర్థిక ప్రణాళికను సౌకర్యంగా నిర్వహించుకునే సమయం పొందుతారు.నిర్మాణ పురోగతి ముందంజలోప్రాజెక్ట్ విశ్వసనీయతను పెంచుతున్న ముఖ్య అంశం నిర్మాణ వేగం. 2023 ఆగస్టులో అన్ని అనుమతులు పొందిన ఈ ప్రాజెక్ట్, 2024 జనవరిలో ఫౌండేషన్ పనులు ప్రారంభించింది. తక్కువ సమయంలోనే రెండు టవర్స్ 33 అంతస్తుల నిర్మాణాన్ని పూర్తి చేయడం ప్రణాళిక మరియు అమలు సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది.ప్రస్తుతం ఇంటీరియర్ పనులు, ఫసాడ్ ట్రీట్మెంట్, బిల్డింగ్ సర్వీసెస్ పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయి. పోడియం నిర్మాణం ఇప్పటికే కనిపించడం ప్రాజెక్ట్ వేగాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.పోడియం లైఫ్‌స్టైల్ కాన్సెప్ట్ ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకతలలో ఒకటి పూర్తి స్థాయి పోడియం కాన్సెప్ట్. నల్లగండ్లగచ్చిబౌలి ప్రాంతంలో ఇది అరుదుగా కనిపించే సదుపాయం. ఎలివేటెడ్ పోడియం ద్వారా ట్రాఫిక్ రహిత వాతావరణం ఏర్పడి, నివాసితులకు భద్రతతో పాటు మెరుగైన జీవన ప్రమాణాలు అందిస్తుంది.విశాలత మరియు ప్రైవసీకి ప్రాధాన్యంకేవలం రెండు టవర్స్‌తో లో డెన్సిటీ ప్లానింగ్ చేయడం ద్వారా విశాలమైన జీవన స్థలాన్ని అందిస్తోంది. ప్రతి అపార్ట్‌మెంట్‌లో మూడు బాల్కనీలు ఉండేలా డిజైన్ చేయడం వల్ల గాలి, వెలుతురు సమృద్ధిగా అందుతుంది. గ్లాస్ రైలింగ్స్‌తో ఆధునిక లుక్‌ను కూడా కల్పించారు.భద్రత కోసం బయోమెట్రిక్ లాక్స్, ఇంటీరియర్స్‌లో పెద్ద టైల్స్ వంటి ఫీచర్లు వినియోగదారుల సౌకర్యాన్నిపెంచుతాయి.నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ అపార్ట్‌మెంట్స్‌లో ఆల్ ఇంటర్నేషనల్ బ్రాండ్స్‌కు చెందిన ఫిట్టింగ్స్ వినియోగించడం ద్వారా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. అందమైన డిజైన్‌తో పాటు దీర్ఘకాలిక ఉపయోగం, తక్కువ నిర్వహణ అవసరం ఉండేలా స్పెసిఫికేషన్స్ రూపొందించారు.అభివృద్ధి దిశగా ముందుకునల్లగండ్లగచ్చిబౌలి ప్రాంతంలో సుమారు 43 ఎకరాల్లో అభివృద్ధి జరుగుతున్న ప్రాజెక్ట్‌లు ఉండటం డెవలపర్ యొక్క దీర్ఘకాల దృష్టిని తెలియజేస్తోంది. ఐటి హబ్‌లకు సమీపంలో ఉండటం వల్ల ఈ ప్రాంతానికి భవిష్యత్‌లో మరింత డిమాండ్ పెరగనుంది. అద్భుతమైన అవకాశంనిర్మాణం వేగంగా కొనసాగుతుండటం, జనవరి 2027 వరకు ఈ ఎం ఐ హాలిడే వంటి సౌకర్యం కలగడం వల్ల ప్రస్తుత సమయం కొనుగోలుదారులకు అనుకూలంగా మారింది. అయితే ఈ ఆఫర్ ఏప్రిల్ 15 వరకు మాత్రమేఅందుబాటులో ఉండటంతో, ఇది ఒక పరిమిత కాల వ్యూహాత్మక అవకాశం అని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో నమ్మకం, పారదర్శకత, సమయానికి నిర్మాణం ముఖ్యమైన అంశాలుగా మారిన నేపథ్యంలో, వర్టెక్స్ 33 వెస్ట్ ప్రాజెక్ట్ ఈమూడుఅంశాలనుసమన్వయంచేస్తూగృహకొనుగోలుదారులకు ఆకర్షణీయ ఎంపికగా నిలుస్తోంది.

# మియాపూర్‌లో వైన్ మార్ట్ దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

-ఇద్దరు నిందితులు అరెస్ట్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పోలీస్‌లు పరిధిలోని రెడ్డి కాలనీ జేఎస్ వైన్ మార్ట్‌లో జరిగిన హౌస్ బ్రేకింగ్ (హెచ్ బి) నైట్ దొంగతనం కేసును విజయవంతంగా ఛేదించారు. ఈ ఘటనలో సంబంధం ఉన్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి నగదు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి, ఏ-1 మద్దాల శ్రీనివాస రావు (34), రాపిడ్ డ్రైవర్, సూరారం, జీడిమెట్ల ప్రాంతం. ఇతనిపై ఇప్పటికే పలు కేసులు నమోదై ఉన్నాయి. నిందితులు, ఏ-2 ఆకాశ్ కుమార్ (22), మేస్త్రీ, బీహార్ రాష్ట్రానికి చెందినవాడు, ప్రస్తుతం జీడిమెట్లలో నివాసం.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

నగదు రూ. 9,500, వన్‌ప్లస్ మొబైల్ ఫోన్, పల్సర్ బైక్‌ఘటన వివరాలు ఇలా ఉన్నాయి, జేఎస్ వైన్ మార్ట్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న వ్యక్తి మార్చి 14 రాత్రి దుకాణం మూసివేసి వెళ్లగా, మార్చి 15 ఉదయం షాప్ తెరిచినప్పుడు స్టోర్‌రూమ్ పైకప్పు షీట్లు పగులగొట్టి లోపలికి చొరబడి, కౌంటర్లు ధ్వంసం చేసి సుమారు రూ.85,000 నగదు అపహరించి నట్లు గుర్తించారు. ఈ మేరకు మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు ముందుగానే దుకాణాన్ని రికీ చేసి, రాత్రి సమయంలో పైకప్పు ద్వారా లోపలికి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. పథకం ప్రకారం సంయుక్తంగా ఈ నేరాన్ని అమలు చేశారు. దుకాణాలకు బలమైన తలుపులు, పైకప్పులు ఏర్పాటు చేయాలి, సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా అమర్చాలి, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి, రాత్రి సమయంలో పెద్ద మొత్తంలో నగదు దుకాణంలో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, సెక్యూరిటీ గార్డులను నియమించడం మంచిది, ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన మియాపూర్ పోలీస్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

## ముద్ర లోన్ ఉచ్చులో పడి డబ్బు కోల్పోయిన బాధితుడు.

- రూ.5 లక్షల లోను ఇప్పిస్తామంటూ చెప్పి మోసం.
- ఓటీపీ చెప్పి రూ.45 వేల 65 పోగొట్టుకున్న వ్యక్తి.
- పెద్దేముల్ మండలంలో సైబర్ మోసం ఘటన.



లోకల్ గైడ్/ తాండూర్: ముద్ర లోను ఉచ్చులో పడి డబ్బు కోల్పోయిన ఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని బండమీదిపల్లి గ్రామానికి చెందిన దుబ్బానీ శేఖర్ కు గత నెల 27న '9046854554' అనే నంబర్ నుండి ఫోన్ వచ్చింది.సదరు వ్యక్తి తనకు రూ. 5 లక్షల ముద్రా లోన్ మంజూరైందని చెప్పగా... బాధితుడు వెంటనే స్పందించక,అవసరం లేదని నిరాకరించారు.అయితే, మార్చి 2వ తేదీన మరోసారి అదే నంబర్ నుండి ఫోన్ చేసిన మోసగాడు"ఈ రోజే లోను పొందడానికి ఆఖరి రోజు,వెంటనే స్పందించకపోతే లోన్ రద్దు అవుతుంది" అని నమ్మించాడు.దీంతో బాధితుడు లోను నిజమే అయి ఉండవచ్చని నమ్మి లోన్ కావాలని కోరాడు. ఈ నేపథ్యంలో ఒక ఓటిపి (వన్ టైమ్ పాస్వర్డ్) వస్తుంది ఆది నీకు పంపిస్తానని, అది చెబితే ప్రక్రియ పూర్తవుతుందని తెలిపాడు.ఈ క్రమంలో బాధితుడు తన ఫోన్‌కు వచ్చిన ఓటిపిని చెప్పాడు. ఈ మేరకు బాధితుడు ఖాతా నుండి నాలుగు విడతలుగా (రూ. 4500, రూ. 9433, రూ. 9433, రూ. 21699) మొత్తం రూ.45,065 లను కొల్లగొట్టాడు.కాగా సైబర్ నేరగాని ఉచ్చులో పడి పూర్తిగా మోసపోయాను అని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐటీ చట్టం (అమెండ్మెంట్-2008 ప్రకారం) కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ వర్ధన్ మండల ప్రజలకు పలు సూచనలు చేస్తూ...అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ నమ్మి ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటిపి, బ్యాంక్ వివరాలు చెప్పకూడదు.అదేవిధంగా అపరిచిత లింకులను క్లిక్ చేయరాదు. మరియు వాట్సాప్ ద్వారా వచ్చే అనుమానాస్పద అప్లికేషన్లను డౌన్లోడ్ చేయకూడదనీ తెలిపారు.ఒకవేళ సైబర్ మోసానికి గురైతే, వెంటనే 'గోల్డెన్ అవర్' (తొలి 60 నిమిషాలు) లోపు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫోన్ చేయాలి. లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సిపిఆర్) లో ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. ఈ విధంగా సకాలంలో ఫిర్యాదు చేయడం ద్వారా పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

## శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి.

- రాగద్వేషాలకతీతంగా వేడుకలు చేసుకోవాలి.
- పోలీసుల నిబంధనలు తప్పక పాటించాలి.
- పెద్దేముల్ మండల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు.
- పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్.



లోకల్ గైడ్/తాండూర్: మతసామరస్యం, సోదర భావంతో రంజాన్ పండగను జరుపుకోవాలని పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ ఓ ప్రకటన ద్వారా మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పండగ నిర్వహణలో ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పోలీసుల నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు కథనాలను నమ్మొద్దని, అనుమానాస్పద సంఘటనలు తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఈ మేరకు మండల పరిధిలో ఉన్న ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

15 రోజులలో సంగీత పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి

రామగిరి మండలం , మంథని పట్టణం పరిధిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



రామగిరి, మంథని,మార్చి-20:(లోకల్ గైడ్ )నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం , మంథని పట్టణ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. రామగిరి మండలంలోని కేజీబీవీ విద్యాలయం, నూతనంగా నిర్మించడానికి సిద్ధంగా ఉన్న తహసిల్దార్ భవన స్థలం కలెక్టర్ పరిశీలించారు. మంథని పట్టణంలోని సంగీత పాఠశాల, మున్సిపల్ కార్యాలయ, జూనియర్ బాయ్స్ స్కూల్, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. మంథని పట్టణం లోని షెడ్యూలు కులాల బాలికల వసతి గృహం, ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి కేజీబీవీ లో నూతనంగా ఏర్పాటు చేసిన మాడ్యులర్ కిచెన్ ను ప్రారంభించారు. స్టీమ్ రైస్ బాయిలర్, ఆటోమేటిక్ రోటి మేకర్, ఇడ్లీ బాయిలర్, ఎల్.పీ.జి గ్యాస్ లైన్, 18 డైనింగ్ టేబుల్స్ లను సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. రామగిరి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. మంథని సంగీత స్కూల్ ప్రిన్సిపాల్ సూచనల మేరకు అభివృద్ధి పనులను 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో నూతనంగా చేపడుతున్న పురపాలక కార్యాలయ నిర్మాణ పనులు నిర్దిష్ట గడువు లోగా పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని లోని జూనియర్ బాయ్స్ స్కూల్ లో పెండింగ్ ఉన్న చిన్న చిన్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గురుకుల పాఠశాలలో స్టేజి, డార్మటరీ, డైనింగ్ హాల్ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేసామని, పాత స్కూలు భవనం, హాస్టల్ కు అవసరమైన మరమ్మతులు చేయించి పెయింటింగ్ వేయాలని కలెక్టర్ సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రిన్నోవేషన్ భాగంగా పెయింటింగ్, అంతర్గత సిసి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ఆసుపత్రి పనులు స్లాబ్ దశలో ఉన్నాయని వీటిని గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంటరామగిరి తహసిల్దార్ సుమన్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్,టిజిఎంఎస్ఐడిసి ఈఈ విక్రమ్, ఈఈ పంచాయతీ రాజ్ శంకరయ్య, ఏఈ లు అనుదీప్,వరలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణానికి డిజైన్లు సిద్ధం చేయాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

తెలంగాణ పబ్లిక్ స్కూల్ లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి -20:లోకల్ గైడ్ :జిల్లా పరిధిలో ఎంపిక చేసిన 9 ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేసేందుకు డిజైన్స్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి తెలంగాణ పబ్లిక్ స్కూల్ పై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్య ఆధారంగా 1000, 800 మంది విద్యార్థులకు అవసరమైన తరగతి గదులను, మౌలిక వసతులు కల్పించేలా ప్రణాళిక చేయాలన్నారు. 9 పాఠశాలల లే ఔట్ లను పరిశీలించి జి+1 పద్ధతిలో అదనపు తరగతి గదులు, ల్యాబ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సంప్, కిచెన్, వాష్ రూమ్, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్లాన్ ను సిద్ధం చేయాలన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధి కోసం నిధులు నాబార్డ్ నుంచి వస్తాయని, నాబార్డ్ గైడ్ లైన్స్ కు అనుగుణంగా పాఠశాలలను అభివృద్ధి చేయాలని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ డిజైన్, ఉపయోగించే సామాగ్రి మంచి క్వాలిటీతో ఉండాలని, డిప్యూటీ సీఎం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని, ఈ అంశాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు. పబ్లిక్ స్కూల్స్ లో ఎంట్రీ గేట్, పార్కింగ్ ఏరియా, వివిధ భవనాలకు వెళ్లేందుకు మార్గాలు, ల్యాండ్ స్కేపింగ్, ప్రీ స్కూల్ బ్లాక్, గ్రౌండ్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ అభివృద్ధి పనులతో కూడిన డిజైన్లు ప్రతి పాఠశాలకు రెండు నుంచి 3 వరకు అందించాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ డిజైన్ మాదిరిగా పబ్లిక్ స్కూల్స్ కు కామన్ డిజైన్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలకు క్షేత్రస్థాయిలో అవసరమైన మేర చిన్న, చిన్న మార్పులు చేసుకునే ఆస్కారం ఉంటుందని, ప్రతి తరగతి గదిలో మంచి వెలుతురు, గాలి వచ్చే విధంగా డిజైన్ చేయాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత మండలంకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 9 పబ్లిక్ స్కూల్స్ ను తహసిల్దార్ పరిశీలించి అవసరమైన ల్యాండ్ సర్వే చేయించి, అందుబాటులో ఉన్న పాఠశాల భూమి సరిహద్దులు ఫిక్స్ చేయాలని కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గుర్తించిన 9 పాఠశాలకు స్పోర్ట్స్ గ్రౌండ్, టాయిలెట్స్, అదనపు తరగతి గదులు, ప్రీ ప్రైమరీ సెక్షన్ వంటి వసతులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ సంబంధించి అభివృద్ధి పనుల కోసం స్కెచ్ లేఔట్ ప్లాన్స్ ఫైనల్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.అనంతరం ఆర్కిటెక్చర్ రూపొందించిన పలు ప్రణాళికలను కలెక్టర్ పరిశీలించి తుది డిజైన్ తయారి కోసం పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్లు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, ఈఈ మహేష్ బాబు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలలో మొబైల్ ఫోన్ అనుమతి లేదు



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి (20) పదవ తరగతి పరీక్ష కేంద్రాలకు ఎవరికి మొబైల్ ఫోన్లు అనుమతి లేదు. విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది మొబైల్ ఫోన్లు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఇన్విజిలేటర్లు (డిఇలు)తో జూమ్ లింక్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూమ్ మీటింగ్ ద్వారా దిశా నిర్దేశం చేస్తూ పరీక్షా కేంద్రాలకు ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని, ఎవరికి అనుమతి లేదని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లు పరీక్షా కేంద్రాలకు తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా జరిగేలా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని, ఎటువంటి అక్రమాలకు అవకాశం లేకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిఇలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉగాది పచ్చడి పంపిణీ.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రామాటాకీస్ చౌరస్తా,రాజీవ్ కాంప్లెక్స్ వద్ద పట్టణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఉగాది పర్వదిన ఉత్సవాలలో భాగంగా మున్సిపల్ చైర్మన్ దావా స్వాతి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజలకు మొదటి పండుగ ఉగాది పండుగ అని అలాంటి పండుగనాడు పట్టణ ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖ,సంతోషాలు కలిగి,అభివృద్ధి సాధించాలని,పట్టణం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పండుగలు మరింత శోభాయమాణంగా ఆనందం ద్విగుణీకృతం అవుతాయని కార్యక్రమం నిర్వాహకులకు అభినందనలు తెలియచేసారు.పర్వదినం సందర్భంగా వారి అమూల్యమైన సమయం కేటాయించి కార్యక్రమం విజయవంతం చేసి,సేవలో పాలుపంచుకున్న అందరికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు మేడి పున్నం చంద్రు,బేతి శ్రావణ్,నిచ్చకోళ వంశీ,రాంమూర్తి,నాయకులు నీలికృష్ణ,పోలు శ్రీనివాస్,జలెందర్ సింగ్,రేగుంట రాజలింగు,పట్టణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు అకెనపల్లి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి జన్నం సత్యనారాయణ,కోశాధికారి శ్రీరామోజు లక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుకు వినతి పత్రం అందజేసిన ఆశా కార్యాకర్తలు



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి (20)కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో ఆయనను కలిసిఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆశా వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూఆశా వర్కర్లు ఆరోగ్య రంగానికి వెన్నెముకలాంటివారని, మీ సమస్యలకు మూల కారణం గత ప్రభుత్వం అప్పులు చేసి మా నెత్తి పైన పెట్టాయి అవి సవరించుకుంటూ ముందున్న సమస్యలు తీర్చుకుంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నామన్నారు.గ్రామీణ స్థాయిలో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో మీ పాత్ర ఎంతో కీలకమని, గర్భిణీ స్త్రీల సంరక్షణ నుంచి చిన్నారుల టీకాల వరకు, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేలా మీరు నిరంతరం కృషి చేస్తున్నారని, ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి సమయంలో మీరు ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించారన్నారు.మీ సేవలను ప్రభుత్వం ఎంతో గౌరవంగా గుర్తిస్తుందన్నారు.మీ సమస్యలపై నాకు పూర్తిగా అవగాహన ఉంది. మీరు చేసే పనికి తగిన ప్రతిఫలం అందేలా, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.మీ డిమాండ్లలో ముఖ్యంగా కనీస వేతనం పెంపు, స్థిరమైన వేతన వ్యవస్థ, పింఛన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలను వెంటనే విడుదల చేయడం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటాము. ఈ విషయాలను ఆరోగ్య శాఖ మంత్రితో త్వరలోనే చర్చించి, స్పష్టమైన నిర్ణయాలు తీసుకునేలా కృషి చేస్తానన్నారు.అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి, రాష్ట్ర స్థాయిలో పరిష్కారం దిశగా చర్యలు చేపడతామన్నారు.అవసరమైతే అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించి, చర్చించి మీకు న్యాయం జరిగేలా చేస్తామని, మీ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, మీ డిమాండ్లలో న్యాయమైన మరియు ఆమోదయోగ్యమైన అభిమానులను నెరవేర్చలా చూస్తానన్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐరేని సందీప్ కుమార్, కాంగ్రెస్ కౌన్సిలర్లు నాయకులు సిఐటియు గౌరవ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం అరుణ్, దశరథ్ సిఐటియు నాయకులు మరియు భారీ సంఖ్యలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా అధికార ప్రతినిధిగా మహమ్మద్ ఘాజీ



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి (20)కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం పొందిన మహమ్మద్ ఘాజి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ను శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ను ప్రత్యేకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అలాగే తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు. ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ మరియు రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీకి నిబద్ధతతో సేవ చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మార్గదర్శకత్వంలో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊపునిస్తామని, ప్రజలకు చేరువగా ఉండే విధంగా పార్టీ కార్యకలాపాలను విస్తరిస్తామని తెలిపారు. నాకు అప్పగించిన బాధ్యతను గౌరవంగా భావిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మరియు కామారెడ్డి జిల్లా పురోగతికి అహర్నిశలు కృషి చేస్తానని మొహమ్మద్ ఘాజీ తెలిపారు.

# ముస్లింలకు రంజాన్ కానుకలు పంపిణీ.. ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది...

మంత్రి గడ్డం వివేక్..






మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ముస్లింలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి స్థానిక ముస్లింలకు రంజాన్ పండుగ కానుకలు అందజేసి మసీదు ప్రాంగణంలో వాటర్ షెడ్డును ప్రారంభించారు.ముందుగా ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు ఇందారం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని,అధికారం లేకపోయినా ఇందారం గ్రామంలో 36బోర్ వెల్స్ విశాఖ చారిటబుల్ నుంచి వేయించామని అన్నారు.అదేవిదంగా చెన్నూరు నియోజకవర్గంలో ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తున్నామని,ముస్లింల కోసం చెన్నూరులో 50లక్షల నిధులతో షాదీఖానా నిర్మిస్తున్నామని,ఇందారంలో కూడా నిర్మించేందుకు కృషి చేస్తామని,బోర్వెల్ కావాలని అడిగారు బోర్ కూడా మంజూరు చేస్తామని తెలిపారు.జైపూర్ లో అతి త్వరలో 3ఐ800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ప్రారంభించబోతున్నామని,దీంతో ఈ ప్రాంత యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని,ఆర్ కె 5 లో కొత్త గని ఓపెన్ కాస్ట్ రాబోతుందని తెలిపారు.చెన్నూరులో ఎటిసి సెంటర్ ను నిర్మించుకుంటున్నామని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని,మంచి స్కిల్స్ ఉంటే ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు.అదేవిధంగా 250కోట్లతో సోమనపల్లిలో నిర్మస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభించుకున్నామని విద్యార్థులందరు ఉన్నత చదువులలో రాణించి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని ఆయన కోరారు.

**రామకృష్ణాపూర్ గణేష్ ఆలయంలో ఉగాది వేడుకలు....**

ఉగాది పర్వదినం సందర్భంగా రామకృష్ణాపూర్‌లోని గణేష్ దేవాలయంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు కలగాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు రఘునాథ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ పల్లె రాజు,20వ వార్డు కౌన్సిలర్ కూతురు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదరంగం మెలకువలు నేర్పండి

చెస్‌తో ఏకాగ్రత ఆలోచనా శక్తి పెంపు

జిల్లా ఏ ఎం ఓ విద్యాసాగర్



నారాయణపేట, మార్చి 20:లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాల గ్రౌండ్‌లో పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వ ర్యంలో జిల్లాలోని అన్ని పాఠ శాలల వ్యాయామ ఉపాధ్యా యులకు ఒకరోజు చదరంగం శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారులు ఏఎంఓ విద్యాసాగర్, సిఎంఓ రాజేందర్ కుమార్, ఎస్ఓ నాగార్జున రెడ్డి, అంతర్జా తీయ చెస్ ట్రైనర్ ప్రవీణ్ కుమార్, జిల్లా చెస్ కోఆర్డి నేటర్ వీరుమల్లేష్ పాల్గొనీ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూచెస్ అనేది మేధస్సును పదును పెట్టే సాధనం అన్నారు.చెస్ విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచ నా శక్తి, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించే మానసిక క్రీడ అని ఏ ఎమ్ ఓ విద్యాసాగర్ తెలిపారు."మొబైల్‌కు దూరం పుస్తకాలకు దగ్గరం"చెస్ ఆడడం వల్ల విద్యార్థులు మొబైల్ వినియోగానికి దూరమై, పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకుంటారని రాజేంద్ర కుమార్ పేర్కొన్నారు."గణితంలో లాజికల్ థింకింగ్‌కు చెస్ తోడ్పాటు"చెస్ ద్వారా లాజికల్ థింకింగ్ పెరిగి, గణితంలో మరియు చదువులో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని నాగార్జున రెడ్డి వివరించారు."ప్రతి పాఠశాలలో చెస్‌కు ఒకరోజు కేటాయించాలి"ప్రతి పాఠశాలలో వారానికి కనీసం ఒకరోజు చెస్ ఆటకు కేటాయించాలని సూచించారు."ప్రతి కదలికలో ఆలోచన అవసరం"అంతర్జాతీయ చెస్ శిక్షణ నిపుణులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, చెస్‌లో ప్రతి కదలిక ముందస్తు ఆలోచనతో ఉండాలని, ఇది విద్యార్థుల్లో ఓర్పు, ప్రణాళికా దృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంచుతుందని తెలిపారు. ఆయన ప్రొజెక్టర్ ద్వారా చదరంగం బోర్డు నిర్మాణం, ప్రాథమిక నియమాలు, చెస్ నోటేషన్ విధానం, పోటీలు నిర్వహణ పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమా నికి సహకరించిన పాలమూ రు ఎన్ఆర్ఐ ఫోరం సభ్యు లు బొల్లం కృష్ణ కిషోర్, అరు ణ్ కుమార్, మలేల మురళీ ధర్‌లకు కృతజ్ఞతలు తెలి పారు. చెస్ శిక్షకులు ప్రవీణ్ ను వ్యాయమ ఉపాధ్యా యులు శాలువా తో సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో ఎస్ జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా టెక్స్ట్ బుక్ ఇంచార్జీ సాయి నాథ్ మరీయూ జిల్లా కోఆర్డినేటర్ వీర మల్లేష్, వాలంటీర్ మహిపాల్‌తో పాటు జిల్లాలోని అన్ని పాఠ శాలల వ్యాయామ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## ఆపిరెడ్డిపల్లి లో ఘనంగా ఉగాది ఉత్సవాలు



నారాయణపేట మార్చి 20లోకల్ గైడ్ : నారాయణపేట మండలం అపిరెడ్డి పల్లి గ్రామంలో ఉగా ది వేడుకలు ఘనంగా నిర్వ హించారు.పండగ సంద ర్భంగా ఆలయాల్లో ప్రత్యేక్ పూజలు నిర్వహించా రు.రైతులు కాడె ద్దులకు పూజలు చేసి వ్యవసాయ పనులు భూమి దున్నే పను లను భక్తి శ్రద్ధలతో ప్రారం బించారు.ఈ సారి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని వేడుకున్నా రు.సాయంత్రం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉత్సాహంగా జెడ కొప్పు కోలాటం ఆడుతూ పాడుతూ ఉల్లాసంగాగడిపారు.అనంతరం పంచాంగం శ్రవణం చేసి ఉగాది పచ్చడి వితరణ చేశారు.

## బడ్జెట్లో బీసీలకు అన్యాయం. 3.24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో

బీసీ లకు కేవలం రూ.12,511 కోట్ల రూపాయలేనా ??

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



మిర్యాలగూడ మార్చి 20 (లోకల్ గైడ్ తెలంగాణ )బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నేడు రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పి బీసీలకు అన్యాయం చేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు.జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం ఇంత తక్కువ బడ్జెట్ ఏ మూలకు సరిపోతుందని లింగంగౌడ్ ప్రశ్నించారు.బీసీ సబ్ ప్లాన్,బీసీ కార్పొరేషన్ల ఊసే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ ను సవరించైనా బీసీలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి విజ్ఞప్తి చేశారు.

## గ్రామాభివృద్ధికి మరిన్ని చర్యలు చేపడతాం సర్పంచ్ తుర్రం రవి కుమార్



చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని దానవాయిపేట గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. గ్రామస్థులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజల ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించగా, స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామంలో రాకపోకలు మరింత సులభతరం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి వర్షాకాలంలో రహదారులు చెడిపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో ప్రజల కోరిక మేరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ కొత్తగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రవి కుమార్ ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన పాత టైర్లు, బ్యాటరీలు, ఇనుప విడి భాగాల వేలం నిర్వహణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మహర్షి 20 (లోకల్ గైడ్).జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన,ఉపయోగించకుండా కాలం చెల్లిన పోలీస్ వాహనాల పాత టైర్లు, బ్యాటరీలు, ఆయిల్ డ్రమ్స్ , ఇతర ఇనుప విడి భాగాలపై వేలం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు, శుక్రవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ వేలం కార్యక్రమం మార్చి 25 ,బుధవారం ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించబడుతుంది. వేలంలో పోలీస్ వాహనాలకు సంబంధించిన వివిధ రకాల పాత టైర్లు, ఆయిల్, పాత బ్యాటరీలు,స్పేర్ పార్ట్స్ తదితర వస్తువులు అందుబాటులో ఉంటాయి.వేలంలో పాల్గొనదలచిన వారు పేర్కొన్న తేదీన ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయానికి హాజరై వేలంలో పాల్గొనగలరు. పూర్తి వివరాల కోసం మోటార్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షరూప్ నాయుడుని ఫోన్ నెంబర్ 87 12 67 01 70 సంప్రదించవచ్చు అని తెలిపారు

## నర్మెట్టలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు అధికారుల సమీక్ష



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి20:నంగునూరు మండలం నర్మెట్టలో ఈ నెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కార్యక్రమానికి సంబంధించి ఉన్నతాధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కే. హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మి పెరుమాళ్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తదితరులు సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్ స్థలాలు, హెలిప్యాడ్ ఏర్పాటు ప్రాంతాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు.ప్రజా పాలనలో భాగంగా నిర్వహించనున్న రైతు మహోత్సవం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కూడా అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిర్వహణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పార్కింగ్, రాకపోకలు, భద్రత వంటి అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.కార్యక్రమం విజయవంతం కోసం ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ యాజమాన్యం అన్ని అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిద్ధిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, రూరల్ సీఐ శ్రీను, రాజగోపాల్‌పేట ఎస్ఐ వివేక్ పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ కే. హైమావతి జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అధికారిక పాసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ వద్దకు చేరుకొని, కాన్వాయ్ ద్వారా ఫ్యాక్టరీకి వెళ్లి ప్రారంభోత్సవం, పైలాన్ ఆవిష్కరణ, స్టాళ్ల సందర్శన, వివిధ నిర్మాణాల శిలాఫలకాల ఆవిష్కరణ అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు.పర్యటన సందర్భంగా విధులు కేటాయించిన అధికారులు మాత్రమే హాజరై తమ బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య సౌకర్యాలు, విద్యుత్, సౌండ్ సిస్టమ్, అంబులెన్స్, ఫైర్ ఇంజన్, వైద్య శిబిరం వంటి అన్ని మౌలిక వసతులను సమృద్ధిగా కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ రవీందర్, డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, ఫుడ్ సేఫ్టీ, వ్యవసాయ, ఉద్యానవన, ఐ అండ్ పిఆర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ ప్రకటనను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, సిద్ధిపేట విడుదల చేసింది.

## ప్రజా రంజక బడ్జెట్ 2026-2027. నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 20. (లోకల్ గైడ్)తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ఆర్థిక మంత్రివర్యులు భట్టి విక్రమార్క, శాసనమండలిలో ఉత్తంకుమార్ రెడ్డి లు ప్రవేశపెట్టిన 2026-2027 బడ్జెట్ ప్రజారాజకంగా ఉన్నదని నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత అన్నారు.విద్య,వైద్యం, వ్యవసారంగం, పంచాయతీరాజ్, యువతకు ఉపాధి కల్పించే రాజీవ్ యువ వికాసం కు పెద్ద ఎత్తున కేటాయింపులు జరిపినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదములు. చరిత్రలో ఎన్నడు దీజ,రాజ,గు మైనార్టీలకు ఇంత పెద్ద ఎత్తున ఎవరూ ఇలాంటి కేటాయింపులు జరుపలేదని ఇది కాంగ్రెస్ సారాధ్యంలోనీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మాత్రము ఖ్యాతి దక్కుతుందని కొనియాడారు. దళిత బహుజనుల , మైనార్టీల అభివృద్ధికి తోడ్పాటును అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాతృనునని ఆయన ప్రశంసించారు..


## తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణానికి డిజైన్లు సిద్ధం చేయాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




ఖమ్మం :లోకల్ గైడ్ :జిల్లా పరిధిలో ఎంపిక చేసిన 9 ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేసేందుకు డిజైన్స్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి తెలంగాణ పబ్లిక్ స్కూల్ పై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్య ఆధారంగా 1000, 800 మంది విద్యార్థులకు అవసరమైన తరగతి గదులను, మౌళిక వసతులు కల్పించేలా ప్రణాళిక చేయాలన్నారు.9 పాఠశాలల లే ఔట్ లను పరిశీలించి జి+1 పద్ధతిలో అదనపు తరగతి గదులు, ల్యాబ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సంప్, కిచెన్, వాష్ రూమ్, ఇతర మౌళిక వసతుల కల్పనకు ప్లాన్ ను సిద్ధం చేయాలన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధి కోసం నిధులు నాబార్డ్ నుంచి వస్తాయన్నారు. నాబార్డ్ గైడ్ లైన్స్ కు అనుగుణంగా పాఠశాలలను అభివృద్ధి చేయాలని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ డిజైన్, ఉపయోగించే సామాగ్రి మంచి క్వాలిటీతో ఉండాలని, డిప్యూటీ సీఎం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని, ఈ అంశాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు. పబ్లిక్ స్కూల్స్ లో ఎంట్రీ గేట్, పార్కింగ్ ఏరియా, వివిధ భవనాలకు వెళ్లేందుకు మార్గాలు, ల్యాండ్ స్కేపింగ్, ప్రీ స్కూల్ బ్లాక్, గ్రౌండ్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ అభివృద్ధి పనులతో కూడిన డిజైన్లు ప్రతి పాఠశాలకు రెండు నుంచి 3 వరకు అందించాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ డిజైన్ మాదిరిగా పబ్లిక్ స్కూల్స్ కు కామన్ డిజైన్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలకు క్షేత్రస్థాయిలో అవసరమైన మేర చిన్న, చిన్న మార్పులు చేసుకునే ఆస్కారం ఉంటుందని, ప్రతి తరగతి గదిలో మంచి వెలుతురు, గాలి వచ్చే విధంగా డిజైన్ చేయాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత మండలంకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 9 పబ్లిక్ స్కూల్స్ ను తహసిల్దార్ పరిశీలించి అవసరమైన ల్యాండ్ సర్వే చేయించి, అందుబాటులో ఉన్న పాఠశాల భూమి సరిహద్దులు ఫిక్స్ చేయాలని కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గుర్తించిన 9 పాఠశాలకు స్పోర్ట్స్ గ్రౌండ్, టాయిలెట్స్, అదనపు తరగతి గదులు, ప్రీ ప్రైమరీ సెక్షన్ వంటి వసతులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ సంబంధించి అభివృద్ధి పనుల కోసం స్కెచ్ లేఔట్ ప్లాన్స్ ఫైనల్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.అనంతరం ఆర్కిటెక్చర్ రూపొందించిన పలు ప్రణాళికలను కలెక్టర్ పరిశీలించి తుది డిజైన్ తయారి కోసం పలు సూచనలు చేశారు.లిఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్లు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, ఈఈ మహేష్ బాబు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో.

పంచాంగ శ్రవణం



మిర్యాలగూడ మార్చి 20 (లోకల్ గైడ్ తెలంగాణ) శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ఎన్ఎస్పి క్యాంప్ శాంతినగర్ నందు శుక్రవారం రోజున శ్రీ పరాభవ నామ సంవత్సర తెలుగు నూతన సంవత్సరాది ఉగాది



పండుగను పురస్కరించుకొని సాయంత్రం విశ్వహిందూ పరిషత్ మిర్యాలగూడ శాక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి గారిచే శ్రీ రామోత్సవం శ్రీరామ అనుగ్రహ ప్రవచనం అనంతరం ఆలయ అర్చకుల చే నూతన పంచాంగ శ్రవణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్, గార్లపాటి ఉమాకర్ రెడ్డి, సుధాకర్, గౌరు ప్రవీణ్, వెంకన్న, ఆలయ అధ్యక్షులు సాయిలు, మాధవరావు, గోవర్ధన్ జనార్ధన్, సైదాచారి, కిషోర్, గండె రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముస్లిం , సోదరీ , సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు .

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 20. (లోకల్ గైడ్)ముస్లిం సోదరీ- సోదరులకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో సంతోషంగా రంజాన్ వేడుక జరుపుకోవాలని ఆయన అన్నారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఆయన తెలిపారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్.

ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం బిజెపి నిరసన కార్యక్రమం.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని శుక్రవారం రంగారెడ్డి జిల్లా కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, కే.ఎస్. రత్నం, మాజీ ఎమ్మెల్యే ,నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ,శ్రీరాములు యాదవ్, డి, పోరెడ్డి నరసింహా రెడ్డి, అంజన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రెండు సంవత్సరాలు గడిచినా వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు, యువకులకు, రైతులకు, పేదలకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో మోసం చేసిందని ఆరోపించారు. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌లు ప్రవేశపెడుతున్నామని చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం, ఇచ్చిన హామీలకు తగిన విధంగా నిధులు కేటాయించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రతి సందర్భంలో కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ద్వారా తన బాధ్యత తప్పించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధానంగా తోడ్పడుతున్న రంగారెడ్డి జిల్లాకు తగిన న్యాయం జరగడం లేదన్నారు. రంగారెడ్డి జిల్లాలో కోట్ల విలువైన భూములకు వేలం పాట ద్వారా విక్రయిస్తూన్నారే తప్ప ఈ జిల్లా అభివృద్ధికి ఎన్ని నిధులు ఖర్చు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ముఖ్యంగా పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన నీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తన హామీలకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, కొమురయ్య, దేపల్లి అశోక్ గౌడ్, నరసింహా గౌడ్, నాగరాజు చారి, శివలింగం, మల్లేష్, శ్రీశైలం రాఘవేందర్, శ్రీశైలం గౌడ్ సాయిపెద్ద సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పరాభవనామ సంవత్సరం ఉగాది కవి పద్య సమ్మేళనం ఘనంగా

కవితా వైభవాన్ని ప్రతిష్టాత్మకంగా చాటిన సముద్రాల శ్రీదేవి



కుత్బుల్లాపూర్ మార్చి 20 ( లోకల్ గైడ్ ప్రతినిధి)భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రవీంద్రభారతిలో నిర్వహించిన "శ్రీ పరాభవనామ సంవత్సరం ఉగాది విశిష్ట కవి పద్య సమ్మేళనం" సాహిత్య ప్రియులను అలరించింది. ఈ మహాసభలో ప్రముఖ కవులు, పండితులు, అష్టావధానులు, వివిధ కళారంగాలకు చెందిన ప్రతిభావంతులు పాల్గొని కవితా రసస్రవంతిని పారించారు.కవిత్వం ద్వారా సంస్కృతి, సాహిత్య పరంపరను నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క కవి తమ అనుభవ సంపదను పంచుకుంటూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. పద్య పఠనాలతో సభ సాహిత్య సౌరభంతో నిండిపోయింది.ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త సముద్రాల శ్రీదేవితన కవితా ప్రతిభను మరోసారి చాటుకున్నారు. గజల్‌లు, శతకాలు, నవలలు తదితర సాహిత్య ప్రక్రియలపై తనకు ఉన్న అభిరుచిని పద్యరూపంలో అద్భుతంగా వ్యక్తీకరించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ఆమె రచనా వైభవాన్ని కొనియాడుతూ సభాధ్యక్షులు, ఒకే రోజులో 16 పుస్తకాలను ఆవిష్కరించడం ఆమె సాహిత్య ప్రయాణంలో విశేష మైలురాయిగా నిలిచిందని తెలిపారు.సముద్రాల శ్రీదేవి మాట్లాడుతూ, ఇలాంటి మహత్తర సాహిత్య కార్యక్రమాలను డాక్టర్ సి. నారాయణ గారి స్ఫూర్తితో ఆయన తర్వాత మళ్లీ నేనే ఒకేరోజు 16 పుస్తకాలను ఒకే రోజు ఆవిష్కరించానని కంఠపాటగా తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని కవి సమ్మేళనాలు జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, భాషా మరియు సాంస్కృతిక శాఖ మంత్రి లిజూపల్లి కృష్ణారావు, గౌరవ అతిథిగా డైరెక్టర్ లిలిఏనుగు నరసింహారావు, సభాధ్యక్షులుగా లిలిడాక్టర్ నామోజు బాలాచారిలి పాల్గొని సాహిత్య విలువలపై ప్రాసంగించారు.మొత్తానికి, ఈ కవి పద్య సమ్మేళనం ఉగాది పర్వదినానికి సాహిత్య కాంతిని జోడిస్తూ, తెలుగు సాహిత్య గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన మహోత్సవంగా నిలిచింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఫోటోలు ఆప్ లో క్యాప్చర్ యడం లో నిర్లక్ష్యం వహించిన దేవరకద్ర మున్సిపాలిటీ మేనేజర్ కు షోకాజ్ నోటీస్ జారీ

– దేవరకద్ర పట్టణం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ మార్చ్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)ఇందిరమ్మ ఇండ్లనిర్మాణ ఫోటోలు దశల వారీగా ఆప్ లో క్యాప్చర్ చేయడం లో నిర్లక్ష్యం వహించిన దేవరకద్ర మున్సిపాలిటీ మేనేజర్,ఏడవ వార్డ్ అధికారికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు..శుక్రవారం దేవర కద్ర పట్టణం లో 7 వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.7 వార్డ్ లో నిర్మాణం పూర్తి అయిన ఉన్న ఇండ్లకు నాల్గవ విడత డబ్బులు రాలేదని లబ్ధిదారులు తెలిపారు.సంబంధిత వార్డ్ ఆఫీసర్ టెక్నికల్ సమస్య ఉందని మున్సిపల్ కమిషనర్ ను తప్పు దోవ పట్టించి అప్లోడ్ చేయడం లో సుమారు నెల రోజుల నుండి జాప్యం చేయడం కలెక్టర్ గమనించారు.అదే విధంగా ఆప్ లో టెక్నికల్ సమస్య లేదని కలెక్టర్ స్వయంగా పరిశీలించి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం దశల వారీగా ఫోటో లు ఆప్ లో క్యాప్చర్ చేయడం లో జాప్యం చేయవద్దని,ఒక వేళ ఫోటో లు క్యాప్చర్ చేయడం లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు,మున్సిపల్ వార్డ్ అధికారుల పై క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. పట్టణం లో 67 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మంజూరైన ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా, మున్సిపల్ పరిధిలో వార్డ్ నెంబర్ 7 లో నిర్మాణం పూర్తయిన శిరీష, నర్సమ్మ , లక్ష్మమ్మ లబ్ధి దారుల ఇళ్లను సందర్శించి వారితో మాట్లాడారు. ఇంటి నిర్మాణం ఎప్పుడు మొదలు పెట్టారు?నిర్మాణానికి ఎంత వ్యయం చేశారు? బిల్లులు సమయానికి అందుతున్నాయా? అనే విషయాలను కలెక్టర్ ఆరా తీశారు లబ్ధిదారులు మాట్లాడుతూ ఇప్పటివరకు 3,40,000 రూ. లు వచ్చినట్లు తెలిపారు.లబ్దిదారులు ఇల్లు నిర్మాణం పూర్తి అయి గృహ ప్రవేశం చేసుకున్నారు. చివరి దశ బిల్లు ఇంకా పెండింగ్‌లో ఉందని కలెక్టర్ కు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే ఫోటో లు అప్లోడ్ చేయాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు ఎం.పి.డి.ఓ శ్రీనివాస రావు లు ఉన్నారు

## ఎస్సీ సంక్షేమానికి 70% నిధుల కోత.
## దళితుల అభివృద్ధి ఒట్టి బూటకం
### కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 20. (లోకల్ గైడ్).రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి భారీగా నిధుల కోత విధించడం దళితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. గత బడ్జెట్‌లో రూ.40,232 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ.11,784 కోట్లు మాత్రమే చూపించడం అన్యాయం. ఇది సుమారు 70 శాతం కోతగా నిలిచింది.దళితుల అభివృద్ధి పేరుతో మాటలు మాత్రమే చెప్పి, ఆచరణలో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్పష్టమవుతోంది. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 'దళిత బంధు' పేరిట రూ.10 లక్షలు ఇస్తామని చెప్పి అమలు చేయలేకపోయింది. ప్రస్తుత ప్రభుత్వం 'అంబేద్కర్ ఓవర్సీస్' పథకం ద్వారా రూ.12 లక్షలు ఇస్తామని ప్రకటించినప్పటికీ, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణం.దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వారి సంక్షేమాన్ని పూర్తిగా పక్కన పెట్టడం బాధాకరం. దళితుల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది.అందువల్ల, ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను సవరించి కనీసం రూ.50,000 కోట్లు ఎస్సీ సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దళితుల నుంచి పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నాం.

## సైబరాబాద్‌లో మహిళా, బాలల భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు
### -విమెన్, చైల్డ్ వింగ్ డిసీపి..సృజన



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ పరిధిలో మహిళలు, పిల్లల భద్రత కోసం షి టీమ్స్ ఏహెచ్ టియు విభాగాలు వారం రోజుల పాటు విస్తృతంగా చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ప్రజా ప్రదేశాలలో అసభ్య ప్రవర్తనపై కఠిన చర్యలు తీసుకున్నారు. మొత్తం 113 డికాయ్ ఆపరేషన్లు నిర్వహించి 41 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 59 కేసులలో పెటీ కేసులు నమోదు చేసి, మిగిలిన వారిని కౌన్సెలింగ్ చేశారు. మహిళల నుంచి 26 ఫిర్యాదులు అందుకుని తగిన చర్యలు చేపట్టారు. ఏహెచ్ టీయు ప్రత్యేక డ్రైవ్: రాత్రి దాడులలో ఒక ట్రాన్స్‌జెండర్‌ను అదుపులోకి తీసుకున్నారు (02) పీట కేసులలో 5 మంది బాధితులను రక్షించి 5 మందిని అరెస్ట్ చేశారు. జెజె యాక్ట్(02) కేసులలో 9 బాలురను రక్షించి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. కుటుంబ సమస్యల పరిష్కారం:ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు, సిడిఈడబ్ల్యూ కేంద్రాల ద్వారా భార్యాభర్తల మధ్య ఉన్న వివాదాలలో 20 కుటుంబాలను కలిపే ప్రయత్నాలు విజయవంతంగా నిర్వహించారు. అవగాహన కార్యక్రమాలు ఏహెచ్ టియు టీమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలలో సుమారు 2992 మంది పాల్గొన్నారు. మానవ అక్రమ రవాణా, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, సైబర్ నేరాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100, సైబర్ క్రైమ్ 1930 వంటి సేవల ప్రాముఖ్యత వివరించారు. మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం సనత్‌నగర్‌లోని ఎలికొ హెల్త్ కేర్ సర్వీస్ లో మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. 100 మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో షి టీమ్స్ విధులు, భద్రతా చర్యలు వివరించారు. బాధితులకు తక్షణ సహాయం అందించే భరోసా సెంటర్ సేవలపై అవగాహన కల్పించారు. సైబర్ భద్రత, ఆన్‌లైన్ మోసాల నివారణ, డిజిటల్ బాధ్యతపై కూడా ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. మహిళలు, పిల్లల భద్రత కోసం సైబరాబాద్ పోలీస్ తీసుకుంటున్న ఈ చర్యలు సమాజంలో భద్రతాభావాన్ని పెంచుతున్నాయి.


### ముస్లిం సోదరసోదరీమణులకు
## రంజాన్ శుభాకాంక్షలు



నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ మార్చి 20 (లోకల్ గైడ్ తెలంగాణ)రంజాన్ పండుగ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని ముస్లిం సోదరసోదరీమణులకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి, ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని, తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పండుగ ప్రతీక అని నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపాయని, అవన్నీ ప్రస్తుతం గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఇంటిల్లిపాది రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ మైనారిటీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ హయాంలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికే దిక్సూచిగా మారాయని నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు.

## ఆరు గ్యారెంటీలు, ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయండి
### రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి
### తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత



లోకల్ గైడ్ న్యూస్ :కొందుర్గు:రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, ఇతర హామీలను తక్షణమే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ కొందుర్గ్ మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో కు బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.యువ వికాసం జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటి కీలక హామీలు ఇప్పటికీ కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు.రైతు భరోసా అందక, రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెట్టుబడి కోసం మళ్ళీ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు రావాల్సిన కొత్త పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని, అలాగే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గతంలో నిర్వహించిన 'ప్రజాపాలన'లో సమర్పించిన దరఖాస్తులపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు (డ్రైనేజీ, సిసి రోడ్లు) అధ్వాన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు.విద్యార్థులకు, సామాన్యులకు అవసరమైన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు.ప్రభుత్వం స్పందించి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో బీజేపీ తరపున పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి, కందూరి మనోహర్ రెడ్డి, బోయ శంకర్, కొమరబండ శ్రీశైలం, శివారెడ్డి, సున్నాల అంజయ్య, కార్తీక్ యాదవ్, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ చారి, కాటంరాజు గౌడ్, నర్సింలు, శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి, వీరయ్య, యాదగిరి, యాదయ్య, నవీన్ , జి.బి.శేఖర్ తదితరులు

## కామారెడ్డిలో ఘనంగా ఉగాది వేడుకలు..




కామారెడ్డిలోకల్ గైడ్ న్యూస్ : పోలీస్ స్టేషన్‌లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి పత్రిక ప్రతినిధి హరీష్ పోలీస్ అధికారులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ శాఖకు, ఉగాది పండుగ కొత్త ఉత్సాహాన్ని ఇవ్వాలని ఆకాంక్షిస్తూ ప్రజా జ్యోతి తరపున హరీష్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బూర్గుల లో ఇందిరమ్మ ఇళ్లు శంకుస్థాపన
### సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన



(లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బూర్గుల గ్రామానికి చెందిన సరితా మోహన్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కమ్మరి నర్సింలు మరియు ఇందిరమ్మ కమ్యూనిటీ సభ్యులు పరశురాం పుల్లని జగన్ పుల్లని జంగయ్య మరియు వార్డ్ సభ్యులు సంతోష్ కుమార్ గౌడ్ మరియు గ్రామ పెద్దలు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి బడ్జెట్ లో మొండి చెయ్యి
### సీఎం రేవంత్ రెడ్డి వద్దనే విద్యాశాఖ ఉన్నప్పటికీ విద్యారంగానికి అన్యాయం
### విద్య రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం
### కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అరకోరా నిధులు
### ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్




( లోకల్ గైడ్ షాద్ నగర్)విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం మేనని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.22% అంటే 26,674 కోట్ల నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తు శుద్ధి ఉందని తెలిసిందన్నారు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుంది అన్నారు కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ను కూడా విద్యారంగని కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు ఈల అయితే ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట ఎక్కడ వేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు .రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఈ సంవత్సరానికి 8.22% మాత్రమే కేటాయించడం దారుణం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల పెండింగ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వ మాత్రం కేవలం పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ 4.343 కోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 1000 కోట్లుచాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి 400 కోట్లు కేటాయిస్తే రాష్ట్రంలో ఉన్న మిగతా విశ్వవిద్యాలయాల పరిస్థితి ఏంటని రాష్ట్రంలో ఉన్న ఉన్నత విశ్వవిద్యాలయాలకు తక్కువ నిధులు. కేటాయించడం తగదు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు. సుమారుగా 5000 కోట్ల రూపాయలను కేటాయిస్తే.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పరిస్థితి ఏంటి. సంక్షేమ వసతి గృహాలు. కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల ఊసే లేదుఅన్నారు డిగ్రీ కళాశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు ,విద్యా దారిద్ర్యానికి దారి తీస్తాయని అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30%అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు

## డిసిసి కార్యదర్శిగా జమ్మికుంట విజయ్...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శిగా ఎన్నికైన జమ్మికుంట విజయకుమార్ ను టిపిసిసి స్టేట్ ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ శుక్రవారం నివాసంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం బెల్లంపల్లి నుండి ఓ యువ నాయకునికి అవకాశం ఇవ్వడం అభినందనీయమని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాగనవేణి అయిలయ్య,సాయికిరణ్ యాదవ్,గోపి యాదవ్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ తప్పులు లేకుండా పూర్తి చేయాలి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 20. (లోకల్ గైడ్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలాంటి తప్పులు లేకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని తెలిపారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో ఏఈఆర్వోలు, తహసిల్దారులు, ఏ ఎల్ ఎం టి ల తో సమీక్ష నిర్వహించారు . ఓటర్ల జాబితా ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని ,అన్ని వివరాలను క్రమ పద్ధతిలో డేటా ఎంట్రీ చేసి సమయానికి పబ్లిష్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఎన్యుమరేషన్ ప్లాన్లు రూపొందించి, చనిపోయినవారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు, షిఫ్టింగ్ ఓటర్ల పేర్లను తొలగించాల్సిందిగా సూచించారు. ఈ వివరాలను పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు.అదనంగా, స్వచ్ఛమైన మరియు ఖచ్చితమైన ఎలక్ట్రోరల్ రోల్ (ఓటర్ల జాబితా) తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం కొత్త కార్యక్రమం కాదని, స్వాతంత్ర్యం తర్వాత ఇప్పటివరకు 8 సార్లు నిర్వహించబడిందని, ప్రస్తుతం తొమ్మిదో సారి జరుగుతోందని వివరించారు. గతంలో 2002లో ఈ ప్రక్రియ నిర్వహించబడిందని తెలిపారు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఓటర్ల జాబితాను సవరించి, నిర్ణీత తేదీ వరకు ఉన్న ఓటర్ల పేర్లతో కొత్త ఫోటోలతో కూడిన జాబితాను ప్రచురిస్తారని , అయితే సమగ్ర కార్యక్రమంలో 2002 ఓటర్ల జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. సర్ లోఓటరుగా నమోదు కావడానికి భారతీయ పౌరుడై ఉండాలని, 18 సంవత్సరాలు పూర్తై ఉండాలని, సంబంధిత నియోజకవర్గంలో నివాసి అయి ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకుగానుబూత్ స్థాయి అధికారులకు (దీూాం) ప్రత్యేక శిక్షణలు నిర్వహించామని, కుటుంబాల వారీగా ఫోటో మ్యాపింగ్ చేసి ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు చేయాలని తెలిపారు. మల్టీపుల్, డూప్లికేట్, చనిపోయిన మరియు షిఫ్టింగ్ ఓటర్ల పేర్లను తప్పనిసరిగా తొలగించాలని ఆదేశించారు.ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటరుగా నమోదు అయితే వెంటనే వాటిని తొలగిరుకోవాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 77 శాతం పూర్తైందని, మిగతా పనిని త్వరితగతిన పూర్తి



చేయాలని ఆదేశించారు.ఎవరైనా ఉద్యోగస్తులు ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. ఓటర్ జాబితాలో ఖచ్చితమైన మ్యాపింగ్ చేయాలని, బిఎల్ఓలు, సూపర్వైజర్లు జాగ్రత్తగా పని చేయాలని సూచించారు.ఎక్కడైనా బిఎల్ఓ పోస్టులు ఖాళీగా ఉంటే వెంటనే నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సూవేశానికి స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,ఎన్నికల డి టి విజయ్ ,ఎఈఆర్వోలు, తహసిల్దార్లు,ఏ ఎమ్ ఎల్ టి. హాజరయ్యారు .

## సంఘ బలోపేతానికి కృషిచేసే నాయకత్వానికే అవకాశం
### -అఖిలభారత యాదవమహాసభ కమిటీలు రద్దు..



పెద్దపల్లి, మర్చి20: (లోకల్ గైడ్)అఖిల భారత యాదవ మహాసభ బలోపేతానికి పాటుపడే వారికే నాయకత్వ పగ్గాలు అప్పగిస్తామని పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ అన్నారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులతో కలిసి ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మండల కమిటీలను రద్దు చేస్తూ పత్రికా ప్రకటన చేశారు. ఏప్రిల్ 10నుండి 13మండల కమిటీలను ఎంపిక చేస్తామని, వీటితో పాటుగా మహిళ, యువత, యోప విభాగాలను కూడా ఎంపిక చేస్తామన్నారు. యాదవ విద్యార్థి వసతిగృహానికి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ రూ.40లక్షలు విరాళం ప్రకటించిన సందర్భంగా యాదవ సంఘం తరఫున, జిల్లా యాదవుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉన్న యాదవ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, ఎన్నారైలు, ఉద్యోగులు, అన్ని వర్గాల యాదవ కుల బాంధవులు భవనానికి సహకరించి విరాళాలను అందించాలని కోరారు. అనంతరం యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ గత పదేళ్ళుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మార్చి 31లోగా సభ్యత్వం పొందాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నాయకులు చిలారపు పర్వతాలు యాదవ్, ట్రస్ట్ ఉపాధ్యక్షులు, పెగడ రమేష్, గొడుగు రాజ్ కుమార్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుంపుల ఓదెల, బత్తిని లక్ష్మణ, మారం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి ప్రధానకార్యదర్శిని సన్మానించిన స్వర్ణకారసభ్యులు



పెద్దపల్లి, మర్చి20: (లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన దేవరకొండ రాజును స్వర్ణకార, బంగారు వర్తకసంఘ ప్రతినిధులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, నమ్మకంతో కీలక బాధ్యతలను అప్పగించినందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయరమణారావు, డి సి సి అధ్యక్షుడు మక్కన్ సింగ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ వెండి బంగారు సంఘ అధ్యక్షులు రంగు శ్రీనివాస్, స్వర్ణకార సంఘ అధ్యక్షులు కట్ట రమేష్, గౌరవ అధ్యక్షులు కాసాల నరసింహాచారి, ఉపాధ్యక్షులు సిరికొండ వేణుగోపాల్, కోశాధికారి బాణాల లక్ష్మణ్, ఆల్ ఇండియా సెక్రెటరీ కందుకూరి పూర్ణాచారి, రాష్ట్ర కార్యదర్శి మడుపు రామనర్సయ్య, సలహాదారులు కట్ట రాజానందం, ఉపాధ్యక్షులు దేవరకొండ చంద్రమౌళి, మునిగంటి కృష్ణ, రంగు శ్రీనివాస్, స్వర్ణకార సంఘ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## అంతర్గాం తహశీల్దార్ కార్యాలయంలో ముస్లింలకు ఈద్-కా-తోఫా కిట్ల పంపిణీ చేసిన అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్




పెద్దపల్లి, మార్చి: 20;( లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా అందిస్తున్న ఈద్–కా– తోపా కిట్లను అంతర్గాం మండలం ముస్లిం సోదరులకు తోఫా కిట్లను అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ అందజేశారు.ఈ సందర్భంగా అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు నిర్వహిస్తారని అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ తెలిపారు తెలిపారు. గ్రామంలోని ముస్లిం సోదరులకు ఏ సమస్య వచ్చినా తాము ఎల్లప్పుడూ అండగా నిలబడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం జామ మజీద్ అధ్యక్షులు తాజుద్దీన్, గోలివాడ మజీద్ ఏ రెహనా అధ్యక్షులు షరీఫ్ ఉద్దీన్, పొట్యాల యాకూబ్ అల్లి మసీదు అధ్యక్షులు షేక్ గౌస్ పాషా, కుందనపల్లి మజీద్ కమిటీ సభ్యులు, ఇతర గ్రామాల ముస్లింలు సంసోద్దీన్, జలీల్, రెవెన్యూ గ్రామ జిపిఓ లు పోచయ్య, మద్రి శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాలో మళ్లీ అంతరాయం.
### – రెండు రోజుల వరకు నీటి సరఫరాలో అడ్డంకులు.
### – ఇప్పటికే ఎండల తీవ్రతతో సతమతమవుతున్న ప్రజలు.
### – మిషన్ భగీరథ నీటి కొరతతో ప్రజల్లో ఆందోళన.
### – సమస్యను పరిష్కరించాలని ప్రజల డిమాండ్.




లోకల్ గైడ్/ తాండూర్: గత వారం రోజులు మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో, నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నియోజకవర్గ ప్రజలు ఎట్టకేలకు ఒకరోజు మిషన్ భగీరథ నీరు సరఫరా చేశారు. మళ్లీ శుక్రవారం నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రాష్ట్రంలో కీలక తాగునీటి పథకం అయిన మిషన్ భగీరథ సరఫరాలో మళ్లీ, మళ్లీ అంతరాయం కలగడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది. తాండూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దేముల్ ,యాలాల్, బషీరాబాద్, తాండూర్ టౌన్ లో రెండు రోజులపాటు మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు గ్రిడ్ సబ్ డివిజన్ తాండూర్ వారు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాగా పంపుల మరమ్మత్తులు ఉండడంతో నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ఇది ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు, వృద్ధులు దూర ప్రాంతాల నుంచి నీరు తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే వేసవి తీవ్రత పెరుగుతున్నందున నీటి కొరత మరింత సమస్యగా మారే అవకాశముంది. ఈ నేపథ్యంలోస్థానిక అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటి సరఫరాలో తరచూ అంతరాయం రావడం వల్ల పనులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అయితే తాత్కాలికంగా నైనా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు

## హిందూ సమ్మేళనం ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 20. (లోకల్ గైడ్).నేటి పరిస్థితుల్లో హిందూ సంఘటన ద్వారానే అన్ని సమస్యలకూ పరిష్కారం లభిస్తుందని ఆర్ఎస్ఎస్ నల్లగొండ విభాగ్ సహసంగ చాలక్ ఇటిక్యాల కృష్ణయ్య అన్నారు నల్లగొండ పట్టణంలోని గాంధీ నగర్ బస్తీ లో హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను స్థానిక గాంధీనగర్ హనుమాన్ దేవాలయంలో కమిటీ సభ్యుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తుందని అన్నారు. హిందూ సమ్మేళనాల ద్వారా దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 10కోట్ల మందిని కలిపామని ఇలాంటి హిందూ సమ్మేళనాల ద్వారా మనమంతా ఒకే తల్లి పిల్లలం అనే భావన కలుగుతుందని అన్నారు.. ప్రస్తుత పరిస్థితుల్లో హిందువులు ఐక్యంగా ఉండవలసిన అవసరం ఉందనీ, గడపలోపలే కులం గడప దాటితే హిందువులం అనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలని అన్నారు. ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ అఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు భాగయ్య , పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శ్రీనివాసనంద స్వామి మహారాజ్ శ్రీ సిద్ధ ఆశ్రమం పీఠాధిపతి శ్రీశైలం పాల్గొంటున్నారు. గాంధీనగర్ హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షుడు బెల్లి నాగరాజు మాట్లాడుతూ... సమాజంలో హిందువులు, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి మనమంతా సంఘటితంగా ఉండాలని అన్నారు. స్థానిక శివాజీ పార్క్ లో జరిగే ఈ హిందూ సమ్మేళనంలో గాంధీనగర్ బస్తి అనగా శివాజీ నగర్, శివరాం నగర్, గాంధీనగర్, సవర్కర్ నగర్, గణేష్ నగర్ లో ప్రతి ఇంటినుంచి కుటుంబంతో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కమిటీ ప్రధాన కార్యదర్శి వాలుగొండ శ్రవణ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా హిందూ సమాజం చైతన్యవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ హిందూ సమ్మేళనం ఉపాధ్యక్షులు వారణాసి రజనీకాంత్ శర్మ, మందడి పుష్పలత, పెద్దిరెడ్డి మనోజ, జగిని శరత్ బాబు, బొడ్డు తిరుపతయ్య, మల్లెబోయిన సతీష్, సంకటివీరేష్, పిల్లి కృష్ణ, తేలు సైదులు, తోగోటి రమేష్, గుంటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాలో మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి20(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం,హనుమకొండ జిల్లాలో మహిళా శిశు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ పథకాలు, కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, వివిధ కార్యక్రమాల అమలు తీరుపై ఆ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, అక్షయ పాత్ర భోజనం, పోషణ్ అభియాన్, పౌష్టిక ఆహారం,భేటీ బచావో.. భేటీ పడావో, అభివృద్ధి పనులు, తదితర అంశాలను ఇంఛార్జి జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, ఆయా విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ లోప పోషణ ఉన్న సామ్, మామ్ చిన్నారుల పట్ల ఆరోగ్యవంతంగా, బరువు పెరిగేవిధంగా మహిళా శిశు సంక్షేమ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఎక్కడైనా బాగాలేకపోతే స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోకి మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బాలలకు సంబంధించి ఫిర్యాదుల కోసం ఉన్న చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098గురించి విస్తృత ప్రచారంకల్పించాలన్నారు. బాల్య వివాహాల నిలుపుదల/ నిర్మూలనపై ఈ నెల 26 న పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బాలల పరిరక్షణ విభాగం అధికారులు హాజరై బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా సఖీ కేంద్రం సేవలను గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.భేటీ బచావో భేటి పడావో కార్యక్రమానికి సంబంధించి కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో సీడీపీవోలు స్వరూప, ఉమా, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సింధురాణి, ఇంచార్జి డీసీపీవో ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్ వో రవికృష్ణ, సఖీ కేంద్రం అడ్మిన్ హైమావతి, శిశు గృహ మేనేజర్ మాధవి, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, డీహెచ్ డబ్ల్యూ కో ఆర్డినేటర్ కళ్యాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి (20) కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం జుక్కల్ మండలంలో పర్యటించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం కింద జుక్కల్ మండలంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల పనుల పురోగతిని సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలిసి పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, పనుల వేగం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆక్సిజన్ పార్క్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్‌లో వృక్షాల సంరక్షణ, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా పరిశీలించారు. మెనూలో క్యారెట్ కర్రీ, సాంబారు, టమాట చారు, కోడి గుడ్డు, పెరుగు, నెయ్యి అందిస్తున్నట్లు గమనించారు. ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో ముచ్చటిస్తూ వారి విద్య, వసతి, ఆహారం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఇందులో పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, డి ఈ ఓ రాజు, డి పి ఓ మురళి, తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఎకో టూరిజం ప్రాజెక్టు పనులను పరిశీలన



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి (20)నిజాంసాగర్ వద్ద అభివృద్ధి చెందుతున్న ఎకో-టూరిజం ప్రాజెక్టు పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మాణంలో ఉన్న డీలక్స్ కాటేజీలు, సూట్ కాటేజీలు, స్పా మరియు యోగా సెంటర్, మెయింటెనెన్స్ బ్లాక్ , రెస్టారెంట్ బ్లాక్ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.అదనంగా ప్రాజెక్టుకు సంబంధించిన ఎంట్రీ ఆర్చ్ కోసం తగిన స్థలాన్ని త్వరితగతిన ఖరారు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో ఏ ఈ ఈ (టూరిజం), కాంట్రాక్టర్లు, ఎమ్మార్వో, ఎం డి ఓ, నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి20(లోకల్ గైడ్ న్యూస్): శుక్రవారం రోజున బొబ్బిలి జీమూత వాహన, పర్యావరణ శాస్త్రవేత్త, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ప్రయోగ శాల, వరంగల్ జిల్లా వారు ప్రధాన కార్యాలయం, ఆదేశాల అనుసారం 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా హనుమకొండ జిల్లాలో గల పింగిలి మహిళా డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ప్లాస్టిక్ వాడకం యొక్క ప్రతికూల ప్రభావాలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం మరియు దాని ప్రత్యామ్నాయం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడంలో ప్రజల పాత్ర మరియు పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు సమర్థవంతంగా చేరువ చేయడం కోసం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని విద్యార్థుల క్రియాశీల పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఇంకా సిపిసిబి రిజిస్ట్రేషన్ నంబర్‌తో కూడిన బయోడిగ్రేడబుల్ బ్యాగులను కూడా పాల్గొనేవారికి ప్రదర్శించారు.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిర్మూలించడానికి క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ప్లాస్టిక్ కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగిందని తెలిపారు.

## భారత సైన్యంలో నియామకానికి ఆన్లైన్ ప్రక్రియ....


మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)భారత సైన్యంలో నియామకానికి ఆన్‌లైన్ నమోదు,దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది.వివిధ కేటగిరీలలో నియామకానికి సంబంధించి అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించాలని,అగ్నివీర్ కేటగిరీలలో అవివాహిత యువత కోసం నియామక నోటిఫికేషన్13ఫిబ్రవరి 2026న ఃఃఃఀయశీఱఅఅఅఅఎఖుఖుతీఎఎ.అఅఎ.అఅ వెబ్‌సైట్‌లో విడుదల చేశారు.సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలో 33జిల్లాలైన ఆదిలాబాద్,భద్రాద్రి కొత్తగూడెం,హనుమకొండ,హైదరాబాద్,జగిత్యాల,జనగాం,జయశంకర్ భూపాలపల్లి,జోగులాంబ గద్వాల్,కామారెడ్డి,కరీంనగర్,ఖమ్మం,కుమురం భీమ్ ఆసిఫాబాద్,మహబూబ్‌నగర్, మెదక్,మహబూబాబాద్,మంచిర్యాల,మేడ్చల్ మల్కాజిగిరి,ములుగు,నాగర్‌కర్నూల్,నల్గొండ,నారాయణపేట,నిర్మల్,నిజామాబాద్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి,సంగారెడ్డి,సిద్ధిపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి,వరంగల్,యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన నివాసితుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు.అగ్నివీర్ జనరల్ డ్యూటీ,అగ్నివీర్ టెక్నికల్,అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్,అగ్నివీర్ ట్రేడ్స్‌మన్(10వ తరగతి),అగ్నివీర్ ట్రేడ్స్‌మన్(8వ తరగతి) కేటగిరీలలో నియామకం జరగనున్నాయి.అభ్యర్థులు తమ అర్హతల ఆధారంగా ఎ2 కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చు.అగ్నివీర్ కేటగిరీలకు గరిష్ట వయోపరిమితి 21సంవత్సరాల నుండి 22సంవత్సరాలకు పెంచబడింది,ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష13 భాషల్లో (తెలుగు సహా) నిర్వహించబడుతుంది.ఐటిఐ,డిప్లొమా,ఎన్ సి సి అర్హతలు కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఉంటాయి.దరఖాస్తులు కేవలం ఆన్ లైన్ లో ఃఃఃఀయశీఱఅఅఅఅఎఖుఖుతీఎఎ.అఅఎ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఏప్రిల్ 1,2026 లోగా సమర్పించాలి.ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (జజుజు) తాత్కాలికంగా జూన్1,2026 నుండి జూన్15,2026 వరకు నిర్వహించబడుతుంది.అడ్మిట్ కార్డులు అదే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.అభ్యర్థులు ఇతర సమాచారం కోసం ఃఃఃఀయశీఱఅఅఅఅఎఖుఖుతీఎఎ.అఅఎ.అఅ వెబ్‌సైట్ లో సంప్రదించవచ్చు.తమ నమోదు చేసిన ఈ-మెయిల్ ఐడీలను చెక్ చేయాలి.మరిన్ని వివరాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్‌ను 040-27740059 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు.నియామక ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్,నిష్పక్షపాత, పారదర్శకంగా జరుగుతుంది. ఎవరైనా మధ్యవర్తులు,మోసగాళ్లు ఉద్యోగం కల్పిస్తామని చెప్పినా నమ్మవద్దు.కేవలం కష్టపడి సిద్ధమవడం ద్వారా మాత్రమే మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని,మధ్యవర్తులు,ఏజెంట్లకు ఇందులో ఎలాంటి పాత్ర లేదని ఆర్మీ అధికారులు పేర్కొన్నారు.

## స్వంతంటి కలనెరవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా13వ వార్డు గాంధీనగర్ ఏరియాలోని ఉడుత రజిత రాజేష్ ల ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పనులు టిపిసిసి ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దశాబ్ద కాలంగా స్వంత ఇల్లు కల నెరవేరక ఎంతోమంది పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని,అలాంటి వారి స్వంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరి స్వంత ఇంటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగనవేణి ఐలయ్య,గుండెవేని నాగయ్య,మాచర్ల కొమురయ్య,మాచర్ల గంటయ్య,నాగనవేణి నరేష్,చిలక మహేందర్,మాచర్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## మరణించి జీవిస్తున్న లింగంపల్లి వర్శిత.... నేత్రదానంతో ఇద్దరు అందుల జీవితంలో వెలుగులు...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్ కు చెందిన లింగంపల్లి వర్శిత(19) ఆత్మహత్య చేసుకుని మరణించింది.బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,నాయకులు దావ రమేష్ లు కుటుంబ సభ్యులకు నేత్రదానం గురించి వివరించగా కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలోను నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం చేయడానికి ముందుకు రావడంతో సదశయా ఫౌండేషన్ సహకారంతో ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది ప్రదీప్ ఆమె నేత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు లింగంపల్లి వర్శిత మరణించిన తర్వాత కూడా ఆమె కుటుంబ సభ్యులు నేత్ర దానం ద్వారా ఓ ఇద్దరి అందులకి చూపునివ్వాలని నేత్ర దానానికి ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు.జనహిత సేవా సమితి తరపున ఈ దానం12వ నేత్రదానం అని,ఆమె కుటుంబ సభ్యుల స్ఫూర్తితో మరణించిన తరువాత నేత్ర,అవయవ,శరీరాలు కాల్చి బూడిద అయి వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు.8గంటలలోపు మరణించిన వ్యక్తి కళ్లలోని కార్నియా పొరని మాత్రమే సేకరిస్తారని నేత్ర దానం ద్వారా ఇద్దరు అందులకి చూపు ప్రసాదించి వారి ద్వారా మరణించిన ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయినప్పుడు వారి అవయవాలు దానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో అవయవాలు అవసరం ఉన్న మరో 8మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని,అలాగే శరీర దానం ద్వారా పార్థివ దేహాన్ని వైద్య కళాశాలకు అందించి కొన్ని వేల వైద్య విద్యార్థుల బోధనకు ఉపయోగపడి ప్రజల వైద్య చికిత్సలకు ఉపయోగపడే అవకాశం ఉందని సూచించారు.అపోహాలు వీడి నేత్ర,అవయవ,శరీర దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న,కుటుంబ సభ్యులు బంధువులు,బస్తి వాసులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్)పండుగ శుభాకాంక్షలు

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య...వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి20(లోకల్ గైడ్ న్యూస్):పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఆత్మశుద్ధి, నియమ నిష్ఠలు, సహనం, దాతృత్వం వంటి మహత్తర విలువలను పెంపొందించే పవిత్ర కాలమని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.ముస్లిం సోదరులు ఈ నెల అంతా సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తూ, క్రమశిక్షణతో జీవనం సాగించడం గొప్ప సంప్రదాయమని తెలిపారు. ఈ ఉపవాసాలు వ్యక్తిగత ఆత్మవికాసానికి మాత్రమే కాకుండా సమాజంలో సమానత్వం, పరస్పర గౌరవం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని వివరించారు.ప్రేమ, దయ, సహనం, సోదరభావం వంటి మానవతా విలువలను ఆచరిస్తూ, ఇతరులకు సహాయం చేయడం రంజాన్ పండుగ అందించే ప్రధాన సందేశమని ఎంపీ పేర్కొన్నారు. తెలంగాణలో గంగా-జమునా తహజీబ్‌కు రంజాన్ పర్వదినం ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఈ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సమాజంలో ఐక్యత, సఖ్యత మరింత బలపడాలని, రంజాన్ పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సుఖసంతోషాలను నింపాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు.

## నేడు జిల్లాలో మంత్రి పర్యటన



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ శనివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించనున్నారు.ఉదయం8.30 కు మందమర్రిలోని సిఈఆర్ క్లబ్ వెనకాల ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొంటారు.ఉదయం 8.45 మందమర్రిలోని రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొంటారు.9గంటలకు క్యాతన్ పల్లి మున్సిపాలిటీలోని ఎ జోన్ వద్ద ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలో పాల్గొంటారు.10గంటలకు జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని సర్పంచ్ ఫయాజ్ నివాసానికి చేరుకొని,11గంటలకు చెన్నూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రానున్నారు.సాయంత్రం 4గంటలకు చెన్నూరులోని మైనార్టీ ఫంక్షన్ హాలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి కార్యాలయ అధికారులు తెలిపారు.

## ఈద్-అల్-ఫితర్ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని శుభాకాంక్షలు

పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి20(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు పవిత్ర రంజాన్ మాసం ముగింపును సూచించే ఈద్-అల్-ఫితర్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ మాసం అంత ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో భక్తి, నిబద్ధతతో ఉపవాస దీక్షలు ఆచరించి ఆధ్యాత్మిక విలువలను చాటుకున్నారని పేర్కొన్నారు.శాంతి, సౌహార్దత, సహనం మరియు పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఈ పవిత్ర పండుగ సమాజంలో ఐక్యతను మరింత బలపరచాలని ఆకాంక్షించారు.అల్లాహ్ కృపతో ప్రతి ఇంటిలో సుఖశాంతులు నెలకొని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 20. (లోకల్ గైడ్)రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గత 40 రోజుల పాటు ముస్లింలు కఠోర దీక్షలు, ప్రార్థనలు చేశారని పేర్కొన్నారు . క్రమశిక్షణ,దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ పర్వదినం అని తెలిపారు .ఈ సందర్భంగా అల్లా వారందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు .అల్లా ఆశీర్వాదంతో సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు.ముస్లిం సోదరులంతా రంజాన్ పండుగను కుటుంబ సభ్యులందరితో కలిసి భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలిపారు .ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, వారి సంక్షేమం కోసం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు .



# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి20(లోకల్ గైడ్ న్యూస్):పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ మాసం ఆత్మపరిశుద్ధికి, నియమ నిష్ఠలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఉపవాస దీక్షలు మనసుకు నియంత్రణను, జీవనంలో క్రమశిక్షణను అందించడంతో పాటు, సమాజంపై సేవా దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈద్-ఉల్-ఫితర్ పండుగ ఉపవాస దీక్షల అనంతరం ఆనందాన్ని పంచుకునే పవిత్ర వేడుకగా భావించబడుతుందని తెలిపారు..సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంలో రంజాన్ ప్రత్యేకమైన ప్రాధాన్యత కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో వివిధ మతాల ప్రజలు ఐక్యంగా, సామరస్యంతో జీవించడం ఈ తెలంగాణ రాష్ట్రంలోనే గొప్ప సంప్రదాయమని, ఈ సంస్కృతి మరింత బలపడాలని ఆకాంక్షించారు...అల్లా దయతో రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని ప్రార్థించారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సమాజానికి శాంతి, శ్రేయస్సు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ మరోసారి వర్ధన్నపేట నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు....

# గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలి




తుర్కపల్లి, మార్చి 20 (లోకల్ గైడ్ )గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చిన్న కిష్టయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటలు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులపై ప్రభుత్వం దాడులు నిర్వహిస్తున్నారని అట్టి దాడులను ఖండించాలని తెలంగాణ అసెంబ్లీలో ఆర్ఎంపీ సమస్యలపై వివరించాలని ప్రభుత్వ విప్ ను కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్, తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్, ఈసీ మెంబర్ రాజకుమార్ ,గుండాల మండల అధ్యక్షుడు వెంకన్న, ఆలేరు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వలిగొండ మండల అధ్యక్షుడు సుధాకర్ ,తుర్కపల్లి మండల ఉపాధ్యక్షుడు బాలయ్య,, గ్రామీణ వైద్యులు పెంటయ్య,బొడ్డు కృష్ణ, శివయ్య, కృష్ణ, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టును పరామర్శించిన ప్రభుత్వ విప్




తుర్కపల్లి, మార్చి 20 (లోకల్ గైడ్ )తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి చెందిన నవ తెలంగాణ సీనియర్ రిపోర్టర్ ఆరే నర్సింలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో ఆయనను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం తీసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ దొంకెనిక వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, వార్డు సభ్యులు కరుణాకర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమగ్రాభివృద్ధే లక్ష్యం.. ధర్మవరంలో నాణ్యమైన బాటలకు పునాది!

## ఉపాధి హామీ నిధులతో గ్రామ సుందరీకరణ: సర్పంచ్ కాక సుమతి

:గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా.. అభివృద్ధి బాటలో అడుగులు వేస్తూ.. పల్లె ప్రగతిలో బాగంగా....గ్రామ సుందరీకరణ కోసం సర్పంచ్ కాకా సుమతి అద్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో వాజేడు మండలం ధర్మవరం పంచాయతీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. బుధవారం నాడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ (సీసీ) రోడ్డు పనులకు స్థానిక సర్పంచ్ కాక సుమతి అధికారికంగా శంకుస్థాపన చేశారు.ఉపాధి హామీ నిధులతో మౌలిక వసతుల కల్పన:ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 5 లక్షల వ్యయంతో ఈ రహదారి నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ...గ్రామంలోని ప్రతి గల్లీని అభివృద్ధి పథంలో నిలుపుతామని, ప్రజల చిరకాల వాంఛ అయిన నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత పాటించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆమె సూచించారు.. "ప్రజా సేవయే పరమావధిగా.. గ్రామ వికాసమే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రయాణం మరెన్నో విజయాలకు నాంది కావాలి."అనిధర్మవరం గ్రామంలో జరుగుతున్న ఈ అభివృద్ధి పనుల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు."ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ గౌరారపు సర్వేశ్వరరావుతో పాటు గార సత్యనారాయణ, అల్లి రఘుబాబు, గగ్గూరి అశోక్, బొల్లే నాగేశ్వరరావు, డర్ర లక్ష్మీనారాయణ, ముక్కేర నగేష్, అల్లి నరేష్ తదితరులు పాల్గొని పనులను పర్యవేక్షించారు.

## నవోదయకు ఎస్వీ పాఠశాల విద్యార్థి దూమాల వంశీకృష్ణ ఎంపిక

-నవోదయకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ మోరే రవీందర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ గుండారపు రాజు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామంలో అనుభవజ్ఞులచే నెలకొల్పబడ్డ ఎస్వీ విద్యాలయం ఎంతోమంది నిరుపేద విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలతో పాటు నవోదయ గురుకులాలల్లో అడ్మిషన్లు పొంది వారు ఉన్నతమైన చదువులు చదివి..ప్రయోజకులుగా తీర్చిదిద్దే క్రమంలో విద్యార్థినీ, విద్యార్థులను ప్రాథమిక విద్యాభ్యాసంలోనే చదువుతో పాటు, గురుకులాల కోచింగ్ ఇస్తూ..ఎంతో మంది నిరుపేద విద్యార్థులను గురుకుల విద్య దరిచేర్చిన ఎస్వీ పాఠశాలలో చదివిన మరో విద్యార్థి నవోదయ సీటుకు ఎంపికయ్యాడు. మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన దూమాల వంశీకృష్ణ ఎస్వీ పాఠశాల పర్లపల్లి నందు 5వ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో 6వ తరగతిలో నవోదయలో అడ్మిషన్ పొందేందుకు అదే పాఠశాలలో కోచింగ్ తీసుకుని..ప్రీపేరై నవోదయ సీటు కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని, నవోదయ పరీక్ష రాశాడు. కష్టపడి చదివిన దూమాల వంశీకృష్ణ 42వ ర్యాంక్ సాధించి..మామునూర్ లో నవోదయ సీటుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నవోదయ సీటుకు ఎంపికైన దూమాల వంశీకృష్ణను పాఠశాల కరస్పాండెంట్ మోరే రవీందర్ రెడ్డి, డైరెక్టర్ గుండారపు రాజులు అభినందించారు.

# గోబల్ ఈవెంట్స్ ఆర్గనైజింగ్ తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు తెలుగు వరల్డ్ రికార్డ్స్

లయన్. కె.వి. రమణారావు వ్యవస్థాపక అధ్యక్షుడు గ్లోబల్ ఈవెంట్స్ ఈవెంట్స్ భారత వరల్డ్ రికార్డ్ ఉగాది శ్రీరామనవమి ఫెస్టివల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.




కుత్బుల్లాపూర్ మార్చి 20 ( లోకల్ గైడ్ ప్రతినిధి)లయన్ కె.వి రమణ రావు వ్యవస్థాపక అధ్యక్షుడు గ్లోబల్ ఈవెంట్స్ ఈవెంట్స్ భారత వరల్డ్ కార్డ్స్ ఉగాది శ్రీరామనవమి ఫెస్టివల్ వేడుకలు రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్ కు అవార్డుతోపాటు ప్రశంస పత్రము శాలువా సత్కారం మెమెంటో బహుకరించి ఘనంగా సన్మానించారు. లైన్ కెవి రమణ రావు మాట్లాడుతూ ఉగాది మరియు శ్రీరామ నవమి పండుగల సందర్భంగా జరిగిన ఉగాది వేడుకలు'అన్ని కళారూపాల ప్రదర్శనలు కార్యక్రమంలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చినందుకు, భారతీయ కళలు, సంస్కృతి మరియు సంప్రదాయాలను ప్రోత్సహించేందుకు ఈ జ్ఞాపికలను బహూకరిస్తున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. వివిధ రంగాలలో విశిష్ట నైపుణ్యం ప్రదర్శించిన ప్రముఖులకు ఈవెంట్స్ లో అవార్డ్స్ తో పాటు మెమెంటు ప్రశంసా పత్రాలు అందజేశామని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు డాన్స్ మాస్టర్స్, యోగ గురువు లు, సంగీత ఉపాధ్యాయులు, మరియు ప్రముఖులకు అవార్డ్స్ ను అందించడం జరిగింది ముఖ్యఅతిథిగా బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ పార్లమెంటు సభ్యులు కరీంనగర్ టిఆర్ఎస్ పార్టీకోలేటి దామోదర్ గుప్తా మాజీ చైర్మన్-పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ టి.ఎస్.,గౌరవ గ్రుయెస్ట్ హానర్ బుక్ ఆఫ్ వర్క్ రికార్డ్స్ అవార్డు గ్రహీత,గౌరవ అతిథి, పృథ్వి రాజు ఫేమస్ ఆర్టిస్ట్ ఎస్.ఎస్. రాజు గోరు, వ్యవస్థాపకుడు, చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, రాజా ఇన్ఫ్రా దెవలపర్స్ఉపాధ్యాయుని,డాన్స్ మాస్టర్, అనిత కిరణ్ ఖమ్మం నటరాజ డాన్స్ స్కూలు కాచిగూడ నృత్య అకాడమీ వారు,డాన్స్ మాస్టర్ గోపు శోభారాణి కౌస్తుభం కూచిపూడి ఆర్ట్ అకాడమీ,డాన్స్ మాస్టర్ స్వాతి రెడ్డి నృత్య ధ్వని కూచిపూడి అకాడమీ, డాన్స్ మాస్టర్ పి.సాయి లావణ్య లావణ్య నాట్యలయం, మ్యూజిక్ టీచర్ పతుల శ్రావణి, హమసధ్వాని మ్యూజికల్స్,డాన్స్ మాస్టర్ కె. రేణుక శ్రీ నృత్య నృత్యాలయ డ్యాన్స్ అకాడమీ,సంగీత ఉపాధ్యాయురాలు ఏ కవిత భారతి గానామృతం ఇన్స్టిట్యూట్,డాన్స్ మాస్టర్ డాక్టర్ కే విజయలక్ష్మి హరికుమార్ నాట్య డివోషనల్ ఆప్ ఫేమస్ యోగ గురువుశ్రీమతి దుర్గా గరిమెల్ల పల్లవి అంతర్జాతీయ పాఠశాలగాంధారి విద్యా శ్రీ దాగం నవీన్ కుమార్ గారు ఉప్పల్, హైదరాబాద్. డాన్స్ మాస్టర్ వద్ది జ్ఞానేశ్వరి నాటేశ్వరి కళాక్షేత్ర & భారతీయ అకాడమీసంగీత ఉపాధ్యాయుడు4 భారతి గారు భారతి కర్ణాటక సంగీతం,డ్యాన్స్ మాస్టర. వై. తులసి , శ్రీను ఆర్ట్స్ డాన్స్ మాస్టర్ మనుక వెంకటేష్ యాదవ్ జనని కూచిపూడి కళాక్షేత్రం,డ్యాన్స్ మాస్టర్ టి. దివ్య భారతి రాఘవ విజయ మధుసూధన డ్యాన్స్ అకాడమీ,డ్యాన్స్ మాస్టర్ఎం. మనోజ్ శ్రీ మయూఖ నృత్యాలయ,తైక్వాండో కోచ్ బర్ల సూర్యనారాయణ గారు శ్రీ సాయి సరస్వతి సృజన్ అకాడమీ,డ్యాన్స్ మాస్టర్, వేపు గౌతమి శ్రీ సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి డాన్స్,డాన్స్ మాస్టర్ మిస్ అంకిత ఠాకూర్ గారు ఆర్కే కళానిలయండ్యాన్స్ మాస్టర్ కె. శరత్ ఓ యం డాన్స్ & ఫిట్నెస్ స్టూడియోడ్యాన్స్ మాస్టర్ కె. హైందవి గారు అనన్య నాట్య అకాడమీసంగీత ఉపాధ్యాయుడు, అజంతా అద్దంకి శ్రీ రాఘవేంద్ర సంగీత విద్యాలయం ఐఎస్ఓ ధ్రువీకరణ మరియు ప్రపంచ రికార్డులు గ్రహీత గ్లోబల్ ఈవెంట్స్గ్లోబల్ ఈవెంట్స్ ఆర్గనైజింగ్తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు , మాస్టర్స్ అందరూ ప్రతిష్టాత్మకమైన బిలో వార్డులు రికార్డ్స్ లో నమోదు చేయబడ్డారు.ఆల్ ఆర్ట్ఫార్మ్స్ మాస్టర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్క్లాసికల్ మ్యూజిక్ మాస్టర్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్క్లాసికల్ డాన్స్ మాస్టర్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్సంగీతం & నృత్య మాస్టర్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్, అవార్డు గ్రహీతలకు పాల్గొన్న ప్రముఖులు వక్తలు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు కూచిపూడి సబికులను మంత్రముక్తులను చేసింది

ఈ సందర్భంగా లయన్ కెవి రమణ రావు వ్యవస్థాపక అధ్యక్షులు గ్లోబల్ ఈవెంట్స్ భారత వరల్డ్ రికార్డ్స్ వారు కార్యక్రమం పాల్గొన్న ప్రముఖులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు78422-78899

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన కాటం ప్రదీప్ కుమార్ గౌడ్

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు మండల కేంద్రంలోని బుధవారం రాత్రి ముస్లిం సోదరులకు ప్రదీప్ కుమార్ గౌడ్ తన నివాసగృహంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి, ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులతో కలిసి, ఉపవాస విరమణ చేసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రదీప్ కుమార్ గౌడ్, మాట్లాడుతూ రంజాన్ మాసం సోదరభావం, సహనం, పరస్పర గౌరవం, సేవా భావాన్ని పెంపొందించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సఖ్యతతో జీవించాలని సందేశాన్ని రంజాన్ పండుగ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య రంజాన్ కిట్లు పంపిణీ చేశారు

శంకర్ పల్లి : శంకర్ పల్లి మున్సిపాలిటీ కేంద్రం ఎస్ఎం ఫంక్షన్ హాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మైనార్టీ సోదరుల కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ కిట్ల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ విచ్చేసిన మైనార్టీ సోదర సోదరీమణులకు, పెద్దలకు హృదయపూర్వక నమస్కారాలు తెలిపి పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో అందరితో కలిసి పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. రంజాన్ మాసం సహనం, దానం, ప్రేమ, సౌహార్దానికి ప్రతీక అని, ఈ కాలంలో ఒకరినొకరు అర్థం చేసుకుని సమాజ ఐక్యత పెంచుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలో మైనార్టీలకు విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, అవసర సహాయాలు అందించేందుకు తాను ఎప్పటికీ సిద్ధంగా ఉన్నానని అన్నారు. రంజాన్ మాసం అందరి జీవితాల్లో శాంతి, సుఖాలు నింపాలని అల్లాను ప్రార్థించి, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

:గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యావరణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు, తెలంగాణ హరితహారం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో కాలుష్య నియంత్రణ బోర్డు అసిస్టెంట్ సైంటిస్ట్ కనక జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ ప్లేట్లు, బ్యాగులు, గ్లాసులు, బ్యానర్లు, థర్మాకోల్ షీట్లు, బెలూన్ స్టిక్స్ వాడకం వల్ల ఏర్పడే సమస్యలను వివరించారు. ప్రజలు రోజువారీ జీవితంలో ప్లాస్టిక్కు బదులుగా జ్యూట్ బ్యాగులు, స్టీల్, పింగాణి వస్తువులు ఉపయోగించాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, కంపోస్ట్ తయారీ, ప్లాస్టిక్ వ్యర్థాల శుద్ధి, రీసైక్లింగ్ పద్ధతులపై వివరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను వినియోగించకుండా ఉండాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు విద్యార్థులు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మనోహర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రసాద్, అధ్యాపకులు రవి, రఘుపతి, సుధా, అనిల్ కుమార్, రవీందర్, శ్యాంప్రసాద్, జ్యోతి, రమ్యశ్రీ, ఎంబీఏ, ఎం.కాం, ఎంసీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

# మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు.

కాప్రా మండల్ : జవహర్ నగర్ లోని సామాజిక సేవకునికి 2026 వ సంవత్సరానికి ఉత్తమ ఉగాది పురస్కారం లభించింది. హైదరాబాద్ మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరపు ఉగాది వేడుకలు పురస్కారాలు, హైదరాబాద్ కలలకు నిలయంగా మారిన రవీంద్రభారతిలో మంగళవారం అంగరంగ వైభవంగా మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన ప్రముఖులకు ఈ సందర్భంగా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ జిహెచ్ఎంసి కార్పొరేషన్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ కు చెందిన సామాజిక సేవకుడు, సీనియర్ జర్నలిస్ట్ అరుణ్ కుమార్ త్యాగి కి ప్రత్యేక గౌరవం దక్కడం ముదాభావం. ప్రముఖ సామాజిక సేవకుడు అరుణ్ కుమార్ త్యాగిని కళా సాంస్కృతిక రంగాలకు విశేష సేవలు అందిస్తున్న మయూరి ఆర్ట్స్ సభ్యులు అరుణ్ కుమార్ త్యాగికి ప్రత్యేకంగా సన్మానించి ఉగాది పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మయూరి ఆర్ట్స్ సభ్యులు మాట్లాడుతూ సమాజ సేవ యువతకు మార్గదర్శకత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొంటూ విశేష గుర్తింపు పొందుతున్న వారికి ఇచ్చే ఉగాది పురస్కారాల బహుమతి అరుణ్ కుమార్ త్యాగ కి ఇవ్వడం ముదా భావమన్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ త్యాగి మాట్లాడుతూ ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను పెంచిందని సమాజానికి ఇంకా సేవ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతిభను ప్రోత్సహిస్తూ సమాజానికి సేవ చేసే వ్యక్తులను గౌరవించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాభిమానులు, జర్నలిస్టులు, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా ఉత్సాహంగా కబడ్డీ పోటీలు ప్రారంభించిన

మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

:చిన్నంబావి మండల కేంద్రంలో ఉగాది పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న తాలూకా స్థాయి కబడ్డీ పోటీలను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి (బీఆర్ఎస్) బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి వచ్చిన బీరం హర్షవర్ధన్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి వెంకట్రావమ్మ చిన్నరెడ్డి, ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులు, పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కబడ్డీ మైదానానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులతో కరచాలనం చేసి, వారిని పరిచయం చేసుకున్నారు. స్వయంగా కబడ్డీ ఆడుతూ క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని రేకెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడలు నిర్వహించడం ద్వారా ప్రజల మధ్య ఐక్యత పెంపొందుతుందని, అన్యోన్యత బలపడుతుందని అన్నారు. ఆధునిక కాలంలో సంప్రదాయ క్రీడలు

## జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన ఎస్ ఐ ముప్పు సురేష్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్లో పదోవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన మొగుళ్ళపల్లి నూతన ఎస్సై ముప్పు సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణత సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి. ఉప సర్పంచ్ ఆళ్ల ముత్యం రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.;;;;;

## సమగ్రాభివృద్ధే లక్ష్యం.. ధర్మవరంలో నాణ్యమైన బాటలకు పునాది!

## ఉపాధి హామీ నిధులతో గ్రామ సుందరీకరణ: సర్పంచ్ కాక సుమతి

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా.. అభివృద్ధి బాటలో అడుగులు వేస్తూ.. పల్లె ప్రగతిలో బాగంగా....గ్రామ సుందరీకరణ కోసం సర్పంచ్ కాకా సుమతి అద్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో వాజేడు మండలం ధర్మవరం పంచాయతీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. బుధవారం నాడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ (సీసీ) రోడ్డు పనులకు స్థానిక సర్పంచ్ కాక సుమతి అధికారికంగా శంకుస్థాపన చేశారు.ఉపాధి హామీ నిధులతో మౌలిక వసతుల కల్పన:ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 5 లక్షల వ్యయంతో ఈ రహదారి నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ...గ్రామంలోని ప్రతి గల్లీని అభివృద్ధి పథంలో నిలుపుతామని, ప్రజల చిరకాల వాంఛ అయిన నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత పాటించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆమె సూచించారు.. "ప్రజా సేవయే పరమావధిగా.. గ్రామ వికాసమే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రయాణం మరెన్నో విజయాలకు నాంది కావాలి."అనిధర్మవరం గ్రామంలో జరుగుతున్న ఈ అభివృద్ధి పనుల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు."ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ గౌరారపు సర్వేశ్వరరావుతో పాటు గార సత్యనారాయణ, అల్లి రఘుబాబు, గగ్గూరి అశోక్, బొల్లే నాగేశ్వరరావు, డర్ర లక్ష్మీనారాయణ, ముక్కేర నగేష్, అల్లి నరేష్ తదితరులు పాల్గొని పనులను పర్యవేక్షించారు.

## నవోదయకు ఎస్వీ పాఠశాల విద్యార్థి దూమాల వంశీకృష్ణ ఎంపిక

-నవోదయకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ మోరే రవీందర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ గుండారపు రాజు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామంలో అనుభవజ్ఞులచే నెలకొల్పబడ్డ ఎస్వీ విద్యాలయం ఎంతోమంది నిరుపేద విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలతో పాటు నవోదయ గురుకులాలల్లో అడ్మిషన్లు పొంది వారు ఉన్నతమైన చదువులు చదివి..ప్రయోజకులుగా తీర్చిదిద్దే క్రమంలో విద్యార్థినీ, విద్యార్థులను ప్రాథమిక విద్యాభ్యాసంలోనే చదువుతో పాటు, గురుకులాల కోచింగ్ ఇస్తూ..ఎంతో మంది నిరుపేద విద్యార్థులను గురుకుల విద్య దరిచేర్చిన ఎస్వీ పాఠశాలలో చదివిన మరో విద్యార్థి నవోదయ సీటుకు ఎంపికయ్యాడు. మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన దూమాల వంశీకృష్ణ ఎస్వీ పాఠశాల పర్లపల్లి నందు 5వ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో 6వ తరగతిలో నవోదయలో అడ్మిషన్ పొందేందుకు అదే పాఠశాలలో కోచింగ్ తీసుకుని..ప్రీపేరై నవోదయ సీటు కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని, నవోదయ పరీక్ష రాశాడు. కష్టపడి చదివిన దూమాల వంశీకృష్ణ 42వ ర్యాంక్ సాధించి..మామునూర్ లో నవోదయ సీటుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నవోదయ సీటుకు ఎంపికైన దూమాల వంశీకృష్ణను పాఠశాల కరస్పాండెంట్ మోరే రవీందర్ రెడ్డి, డైరెక్టర్ గుండారపు రాజులు అభినందించారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన కాటం ప్రదీప్ కుమార్ గౌడ్

:పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు మండల కేంద్రంలోని బుధవారం రాత్రి ముస్లిం సోదరులకు ప్రదీప్ కుమార్ గౌడ్ తన నివాసగృహంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి, ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులతో కలిసి, ఉపవాస విరమణ చేసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రదీప్ కుమార్ గౌడ్, మాట్లాడుతూ రంజాన్ మాసం సోదరభావం, సహనం, పరస్పర గౌరవం, సేవా భావాన్ని పెంపొందించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సఖ్యతతో జీవించాలని సందేశాన్ని రంజాన్ పండుగ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య రంజాన్ కిట్లు పంపిణీ చేశారు

శంకర్ పల్లి : శంకర్ పల్లి మున్సిపాలిటీ కేంద్రం ఎస్ఎం ఫంక్షన్ హాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మైనార్టీ సోదరుల కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ కిట్ల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ విచ్చేసిన మైనార్టీ సోదర సోదరీమణులకు, పెద్దలకు హృదయపూర్వక నమస్కారాలు తెలిపి పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో అందరితో కలిసి పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. రంజాన్ మాసం సహనం, దానం, ప్రేమ, సౌహార్దానికి ప్రతీక అని, ఈ కాలంలో ఒకరినొకరు అర్థం చేసుకుని సమాజ ఐక్యత పెంచుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలో మైనార్టీలకు విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, అవసర సహాయాలు అందించేందుకు తాను ఎప్పటికీ సిద్ధంగా ఉన్నానని అన్నారు. రంజాన్ మాసం అందరి జీవితాల్లో శాంతి, సుఖాలు నింపాలని అల్లాను ప్రార్థించి, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో అంకెలు సంఖ్యలు తప్ప సంక్షేమ రంగాలను విస్మరించిన ప్రభుత్వం.

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 20 .(లోకల్ గైడ్) : రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెలు, సంఖ్యలలో కేటాయింపులు ఎక్కువ మొత్తంలో కనిపిస్తున్నాయి తప్పా ప్రజల జీవితాలలో ఎలాంటి మార్పు లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను వర్తింప చేయడంలో జాప్యం చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి కేటాయింపులు ఎక్కువ మొత్తంలో కనిపించిన అవి ఆచరణలో మాత్రం ఖర్చు కావడం లేదన్నారు. నల్లగొండ జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి తగినన్ని నిధులను కేటాయించలేదన్నారు. నక్కల గండి డిండి ఎత్తిపోతల పథకమునకు బడ్జెట్లో ఈ రకంగా నిధులు కేటాయిస్తే పూర్తి కావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందన్నారు. శ్రీశైలం సొరంగ మార్గం పూర్తి కావడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. సాగర్ ఎడమ కాలువ మరియు ఎమ్మార్పీ సైడ్ కాలువల మరమ్మతులు చేయడానికి నిధులు కేటాయించాలన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న చిన్న నీటి వనరుల ప్రస్తావన లేదన్నారు. గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖకు నిధులు కేటాయించినప్పటికీ అంతర్గత రోడ్ల నిర్మాణానికి తగిన నిధులను విడుదల చేయడం లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు బడ్జెట్లో కేటాయించిన నిదులను చూస్తే ఎన్ని సంవత్సరాలు పడుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్లకు నిధులను కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. ఇంత తక్కువ మొత్తంలో కేటాయిస్తే ఈ వర్గాల ప్రజలు అభివృద్ధి కావాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుందని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికులకు ఈ బడ్జెట్ లో నైనా సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తావా అన్న హామీ అమలు చేయాలన్నారు. నిరుద్యోగ భృతిని కూడా ఇవ్వాలన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటారో బడ్జెట్లో చెప్పలేదన్నారు. మహిళా సంక్షేమానికి డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదుగుదలకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టలేదన్నారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఈ రకంగా బడ్జెట్ కేటాయిస్తే ఎన్ని సంవత్సరాలు పడుతుందని ప్రశ్నించారు. విద్య, వైద్య రంగాలకు ఈ రకంగా కేటాయింపులు చేస్తే జిల్లా కేంద్ర ంలో ఉన్న వైద్య కళాశాలకు, మహాత్మా గాంధీ యూనివర్సిటీకి నిధులను తక్కువ కేటాయించారని చెప్పారు. మొత్తంగా బడ్జెట్ను పరిశీలిస్తే రాబడికి పోబడికి తేడా ఉందన్నారు. ఖర్చులకు తగ్గట్లుగా ఆదాయం ఏరకంగా సమకూర్చుకుంటారో బడ్జెట్లో చెప్పలేదన్నారు. అంకెల్లో కేటాయింపులు చేసి ఖర్చులు పెట్టలేదన్నారు. అలా జరగకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలని చెప్పారు. నిర్దిష్టంగా బడ్జెట్ను ప్రజాసంక్షేమానికి, ప్రజల అవసరాల తగ్గట్టుగా కేటాయించేందుకు ప్రజలు నిర్మాణాత్మక పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

## పుట్టినరోజున మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ యువ నాయకులు నారం రాజశేఖర్

వృద్ధాశ్రమంలో ఘనంగా వేడుకలు

అన్నదానంతో ఆదర్శంగా నిలిచిన మాజీ సర్పంచ్




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ఆడంబరాలకు స్వస్తి చెప్పి, సేవా దృక్పథంతో తన పుట్టినరోజును జరుపుకొని అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్ అందరికీ ఆదర్శంగా నిలిచారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక అమ్మ సేవా సదనం వృద్ధాశ్రమంలో ఆయన ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, కాసాని చంద్రం, కాసాని పద్మ, మందపాటి మోహన్ రెడ్డి, నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ, టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ వంటి ప్రముఖుల సమక్షంలో రాజశేఖర్ కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆయన స్వయంగా అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు సేవ చేయడం వల్ల కలిగే తృప్తి మరెక్కడా దొరకదు. కన్నవారిని గౌరవించి వారి ఆశీస్సులు పొందడమే నిజమైన వేడుక. ఆడంబరాల కోసం వృధా ఖర్చు చేయకుండా, ఇలాంటి సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని జరుపుకోవడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిన్యూస్ రిపోర్టర్ మణికంఠ, నాయకులు జీవన్ రావు, అఖిల్, శ్రీను, దుర్గా రావు, సుధాకర్, అజయ్, కృష్ణ పాల్గొన్నారు. అలాగే దమ్మపేట మండలం బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు నరసింహ, వీరాస్వామి, నాగేంద్ర బాబు, బాలకృష్ణ తదితరులు పాల్గొని రాజశేఖర్ చేసిన ఈ గొప్ప పనిని ప్రత్యేకంగా అభినందించారు.రాజశేఖర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆయనకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య



నల్లగొండ: నెలరోజులపాటు పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగా సందర్భంగా వారి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, అల్లాహ్ ఆశీర్వదించాలని కోరుకున్నారు. రంజాన్ మాసంలో మీరు చేసిన ప్రార్థనలు, ఉపవాసాలు అల్లాహ్ స్వీకరించాలని, ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఈ పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవాలని చెప్పారు. ప్రతీ ఒక్క ముస్లిం సోదరుడికి, సోదరీ మనులకు, వారి కుటుంబానికి పండుగా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదంలో కుడి చేతిని కోల్పోయిన కార్మకునికి 31 లక్షల 31వెయ్యి రూపాయల చెక్కు అందించిన కలక్టర్



ఖమ్మం:లోకల్ గైడ్ : ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే పనులలో హెచ్ జి ఇన్ఫ్రా ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ తరపున కాంట్రాక్ కార్మికుడిగా పనిచేస్తున్న పరవేశ అనే కార్మికుడు విధి నిర్వహణలో ఉండగా గత సంవత్సరం జూలై 30 తేదీన జరిగిన ప్రమాదంలో తన కుడి చేతిని కోల్పోయినారు. ఈ ఘటనపై సంబంధిత సంస్థకు నోటీసు జారీ చేయగా, యాజమాన్యం అయిన హెచ్ జి ఇన్ఫ్రా ఇంజనీరింగ్ లిమిటెడ్ వారు కార్మిక నష్టపరిహార చట్టం కింద రూ.31,31,000/- మొత్తాన్ని డిపాజిట్ చేశారు. ఈరోజు బాధిత కార్మికుడు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఫతేపూర్ నుండి ఖమ్మం చేరుకోగా, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఆ నష్టపరిహార మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేసి, అనంతరం అతని బ్యాంకు ఖాతాలోకి ఆ మొత్తాన్ని ఆన్లైన్ ద్వారా జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పని ప్రదేశాలలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా, ఇన్సూరెన్స్ లేదా ఇతర భద్రతా అంశాల పరంగా కార్మికులకు ఇబ్బందులు ఎదురైన సందర్భంలో వెంటనే కార్మిక శాఖను సంప్రదించాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియను ఉప కార్మిక కమిషనర్ ఖమ్మం, శ్రీ కే. విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వేగవంతంగా పూర్తి చేశారు.

# 2.86 కోట్ల ఇళ్లకు విద్యుత్

# ఎలక్ట్రానిక్స్ తయారీలో రూ.1.15 లక్షల కోట్ల పెట్టుబడులు

భారీగా పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు

లోక్ సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నలకు ఇద్దరు కేంద్ర మంత్రుల వివరణ



న్యూఢిల్లీ:లోకల్ గైడ్ : న్యూ ఢిల్లీ: సౌభాగ్య పథకం అనంతరం మిగిలిన గృహాల విద్యుదీకరణకు తీసుకున్న చర్యలు, అలాగే దేశంలో ఎలక్ట్రానిక్స్ దిగుమతులుఎగుమతుల పరిస్థితిపై లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన రెండు వేర్వేరు ప్రశ్నలకు కేంద్రం లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చింది. విద్యుత్ సౌకర్యాల కల్పనకు సంబంధించిన ప్రశ్నకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, ఎలక్ట్రానిక్స్ & ఐటీ రంగానికి సంబంధించిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద వివరాలు వెల్లడించారు. విద్యుద్దీకరణకు సంబంధించి దీన్ దయాళ్ పథకం ద్వారా.. దేశంలోని అన్ని నివాస గ్రామాలకు ఇప్పటికే విద్యుదీకరణ పూర్తిచేసినట్లు కేంద్రం స్పష్టం చేసింది. దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన, సౌభాగ్య పథకాల ద్వారా దేశవ్యాప్తంగా 2.86 కోట్ల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు అందించగా, ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాల గృహాలూ ఇందులో భాగమయ్యాయని తెలిపింది. 2022 మార్చి 31 నాటికే ఈ కార్యక్రమాలు ముగిసినట్లు వెల్లడించింది. గ్రిడ్ సౌకర్యం అందుబాటులో లేని అటవీ ప్రాంతాల్లో..ఆఫ్-గ్రిడ్ సోలార్ విధానాన్ని అమలు చేస్తూ మిగిలిన గృహాలకు విద్యుత్ అందిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ క్రమంలో 8,823 గిరిజన గృహాలకు పనులు మంజూరు చేయగా, పీవీటీజీ వర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల వెల్లువ దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీని బలోపేతం చేయడానికి చేపట్టిన చర్యలకు విశేష స్పందన లభిస్తోంది. 2025లో ప్రారంభించిన ఎలక్ట్రానిక్స్ కంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ స్కీమ్ కు 249 దరఖాస్తులు అందగా, రూ.59,350 కోట్ల లక్ష్యాన్ని మించి రూ.1.15 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చాయి. దీంతో ఈ పథకానికి కేటాయించిన బడ్జెట్‌ను రూ.22,919 కోట్ల నుంచి రూ.40,000 కోట్లకు పెంచినట్లు కేంద్రం వెల్లడించింది. 2030 లక్ష్యంఽ భారీ ఉపాధి అవకాశాలు నీతి ఆయోగ్ అంచనాల ప్రకారం 2030 నాటికి దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ విలువ 500 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని కేంద్రం తెలిపింది. ఈ వృద్ధి వల్ల సుమారు 60 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయని వివరించింది. నైపుణ్యాల పెంపుతో అవకాశాలు ఎలక్ట్రానిక్స్ రంగంలో నైపుణ్యాభివృద్ధికి కేంద్రం ప్రాధాన్యం ఇస్తోంది. ఇప్పటివరకు 4.93 లక్షల మంది శిక్షణ పొందగా, 3.75 లక్షల మందికి సర్టిఫికేషన్ అందింది. నీలిట్ ద్వారా ఆధునిక సాంకేతిక కోర్సులు అందిస్తూ యువతకు అవకాశాలు విస్తరిస్తున్నట్లు వివరించింది.

## విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20వ వార్డులో చీరల పంపిణీ గుర్రం సీతామాలక్ష్మి శ్రీనివాసరావు



వైరా:లోకల్ గైడ్ :రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరీమణులు పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని ఖమ్మం జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం సీతామహాలక్ష్మి శ్రీనివాస్ అన్నారు వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు నందు లయన్స్ క్లబ్ రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్థన మేరకు వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి ఉందు వరలక్ష్మి శ్యాం బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరైన గుర్రం సీతామహాలక్ష్మి మాట్లాడుతూ జీవి మాల్ వారి శతాబ్ది వేడుకల్లో భాగంగా 50 మంది ముస్లిం సోదరీమణులకు పదివేల రూపాయలు విలువ చేసే చీరలు పంపిణీ చేస్తూ ఆమె మాట్లాడినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైరా మున్సిపాలిటీ చైర్పర్సన్ శ్రీమతి డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదవారి గురించి ఆలోచించటం వారిని గుర్తించి పండుగ వేళ నూతన వస్త్రాలు ధరించి ఆనందంగా ఉండాలని ఆలోచనతో 20వ వార్డులో సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని రంజాన్ మాసము అంటేనే దానధర్మాలకు దాతృత్వాలకు మనకున్న దానిలో ఇతరులకు సహాయం చేయమని అర్థమని ఆమె మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, జాల పుల్లారావు మహాలక్ష్మి ఉయ్యూరు రామకృష్ణ వార్డు సభ్యులు తదితరులు పాల్గొని ముస్లిం సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు

## విద్యాలయ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో కొనసాగుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తు అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఈ క్రమంలో పాఠశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థుల హాజరు పట్టికలు,తరగతి గదులు,పాఠశాల పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడుతు సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం,శుద్ధమైన త్రాగునీటితో పాటు నాణ్యమైన విద్య బోధన అందించాలని,పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.గ్రామంలో 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,మురుగు కాలువల వ్యవస్థ,పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.మండల కేంద్రంలోని నర్సరీ,సెగ్రిగేషన్ షెడ్ లను సందర్శించి మొక్కలు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు.ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి,పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని,ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి సెగ్రికేషన్ షెడ్లకు తరలించాలని తెలిపారు.ఈ అంశాల సమర్థవంతమైన నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు.మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు.విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందిస్తు నాణ్యమైన విద్యాబోధన చేయాలని,విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.విద్యార్థులతో మాట్లాడుతు సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి,మధ్యాహ్న భోజనం నాణ్యత,సౌకర్యాల కల్పన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏకాగ్రతతో చదివి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని,ఉన్నత స్థాయికి ఎదిగే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు.మధ్యాహ్న భోజనం తయారీ తీరును పరిశీలించి సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని,ఆహారం తయారీలో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.అనంతరం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి మొహమ్మద్ అబ్దుల్ హై,మండల పంచాయతీ అధికారి,పంచాయితీ కార్యదర్శి,సర్పంచ్,సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## అడవి బిడ్డల ఆక్రందన! పట్టా భూముల్లో పాగా వేసిన ఫారెస్ట్ ప్రతాపం!

గెజిట్ లేదు ఆధారాల్లేవు

కానీ గిరిజనుల భూమి మాత్రం ఆక్రమణ?

ఐదు రోజులుగా కలెక్టరేట్ వద్ద నిరవధిక దీక్షలు

స్పందించని యంత్రాంగం



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : తమకు న్యాయబద్ధంగా దక్కాల్సిన పట్టా భూముల కోసం, అడవి బిడ్డలైన ఆదివాసీలు రోడెక్కారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూమిని అటవీ శాఖ అక్రమంగా ఆక్రమించుకుందని, గెజిట్ నోటిఫికేషన్ లేకపోయినా తమను వేధిస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గిరిజనులు గళమెత్తారు. గత ఐదు రోజులుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు పండుగలు, పబ్బాలు వదిలేసి నిరవధిక దీక్షలు చేస్తున్నా, ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. రామన్నగూడెం రెవిన్యూ సర్వే నంబర్లు 30, 36, 39 లలో ఉన్న భూములు అటవీ భూములు కావని సాక్షాత్తు అటవీ శాఖ అధికారులే గతంలో (26-11-2025 నాడు) అటవీ క్షేత్రాధికారికి సమాచారం ఇచ్చారు. అటవీ డివిజనల్ అధికారులు సైతం



ఇవి అటవీ భూములు కావని స్పష్టం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఫారెస్ట్ అధికారులు గిరిజనులను అడ్డుకుంటూ దౌర్జన్యానికి దిగుతున్నారు. ఒకవేళ ఈ సర్వే నంబర్ల భూములు అటవీ శాఖకు చెందినవైతే, దానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఎక్కడ? ఆధారాలు ఉంటే బహిరంగపరచండి. నోటిఫికేషన్ లేకుండా పట్టా భూములను మీ స్వాధీనంలో ఎలా ఉంచుకుంటారు? అని భూ పోరాట కమిటీ నాయకులు నిలదీస్తున్నారు.అడ్డుకున్నది ఎవరు? ఆదివాసీలా లేక అధికారులా? గతంలో జాయింట్ సర్వేను ఆదివాసీలే అడ్డుకున్నారని అధికారులు చేసిన ప్రచారాన్ని గిరిజనులు తీవ్రంగా ఖండిస్తున్నారు. సర్వేను అడ్డుకున్నది అటవీ శాఖ వారేనని సర్వే డిపార్ట్‌మెంట్ ఇచ్చిన లేఖలు తమ వద్ద ఉన్నాయని వారు ఆధారాలు చూపుతున్నారు. సర్వేకు సహకరించడానికి సిద్ధంగా ఉన్న గిరిజనులపై తప్పుడు ప్రచారం చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు ప్రచారం చేసే వారు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆదివాసి గిరిజనులు హెచ్చరిస్తున్నారు. పట్టా భూములను అప్పగించే విషయంలో ప్రభుత్వం, రాజకీయ నాయకులు తాత్సారం చేస్తుండటంతో గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఆదివాసీలు కలెక్టరేట్ మెట్లెక్కారు. గతంలో తమపై జరిగిన పోలీసు దాడులను సైతం లెక్కచేయకుండా వారు ఐదు రోజులుగా టెంట్ల కింద మగ్గుతున్నారు. బహిరంగంగా అటవీ భూములు కావని తేలినా, పట్టాదారులకు భూమి అప్పగించకపోవడం ప్రజాస్వామ్య విరుద్ధం. యుద్ధ ప్రాతిపదికన జాయింట్ సర్వే నిర్వహించి, తమ పట్టా భూములను తమకు అప్పగించి న్యాయం చేయాలని, అటవీ శాఖ అధికారులు ఇప్పటికైనా మొండివైఖరి వీడి, గెజిట్ నోటిఫికేషన్ లేని భూములను గిరిజనులకు అప్పగించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఈ పోరాటం మరింత ఉధృతమవుతుందని రామన్నగూడెం ఆదివాసీలు హెచ్చరిస్తున్నారు.

## ప్రజల ప్రయోజనాలే పరమావధిగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సాగుతున్న ప్రజా ప్రభుత్వంలో 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం దిశగా ముందడుగు

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట మాజీ జడ్పిటిసి

కాంగ్రెస్ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు



లోకల్ గైడ్ కేశంపేట :తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో, రికార్డు స్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తూ ముందుకు సాగుతు. ప్రజలు చెల్లించే ప్రతి పైసాకు కాపలాదారులుగా ఉంటూ, వారి అభ్యున్నతి కోసమే ఈ బడ్జెట్‌ను అత్యంత చిత్తశుద్ధితో రూపొందించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన ప్రగతిని సాధించింది.దేశ జీడీపీ వృద్ధి రేటు 9.8 శాతం నుండి 8 శాతానికి తగ్గి మందగమనంలో ఉన్నప్పటికీ తెలంగాణ వృద్ధి రేటు 10.6 శాతం నుండి 10.7 శాతానికి మెరుగుపడటం విశేషం.ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర జీఎస్‌డీపీ 17,82,198 కోట్ల రూపాయలకు చేరింది.దేశ సగటు వృద్ధి రేటు కంటే తెలంగాణ 2.7 శాతం అధిక వృద్ధిని నమోదు చేసింది.దేశ జీడీపీలో మన రాష్ట్రం 5 శాతం వాటాతో బలమైన గ్రోత్ ఇంజిన్‌గా నిలుస్తోంది. మన ప్రభుత్వ ఆర్థిక విధానాలు సరైన దిశలో సాగుతున్నాయనడానికి ఈ గణాంకాలే నిదర్శనం.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\